


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
గురువారం | 14 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 53
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల విదియ రా.2.51, మూల ఉ 11.33 వర్జ్యం. ఉ.9.59 నుంచి 11.33 వరకు తిరిగి రా.8.47 నుంచి 10.19 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.05 నుంచి 10.49 వరకు తిరిగి మ.2.28 నుంచి 3.12 వరకు



ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి వారం రోజులు కూడా గడవకముందే పాలనాపరంగా సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు సాగుతున్నారు. తన మంత్రివర్గ సహచరులైన సీనియర్లకు కూడా రేవంత్ రెడ్డి వ్యూహాలు అంత చిక్కడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దీనికి సంబంధించి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఈ క్రమంలోనే ముఖ్య మంత్రి ముందు పలు టార్గెట్లను సైతం ఉంచడం జరిగింది. రానున్న సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలంటే స్వతంత్రంగా వ్యవహరించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ వరుస నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో పాలనపై పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ ఎన్నో అంచనాలతో రేవంత్ కు సీఎం పగ్గాలు అప్పగించింది. తనకు వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారు. తన వ్యక్తిగత ఇమేజ్ పెంచుకొనేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సీనియర్లకు గౌరవం ఇస్తూనే తన మార్క్ ఏంటో నిరూపించుకొనేలా అడుగులు వేస్తున్నారు. దీంతో రేవంత్ తాజా నిర్ణయం ఇప్పుడు సీనియర్లలో చర్చకు కారణమైంది. రేవంత్ పాలన కోసం తన టీం ఏర్పాటు చేసుకుంటున్నారు.

# రేవంత్ దూకుడు

## పాలనపై పట్టుదిశగా కసరత్తు

- ఉన్నతాధికారుల నియామకంలో దూరదృష్టి
- హైకమాండ్ నుంచి పూర్తి స్వేచ్ఛ
- సీనియర్లకు అంతు చిక్కని రేవంత్ లెక్కలు
- వెనక్కి తగ్గేదే లేదనే సంకేతాలు
- అడుగడుగునా రేవంత్ ముద్ర
- తన ఇమేజ్ పెంచుకొనేందుకు ప్రాధాన్యత
- సీనియర్లకు గౌరవం ఇస్తూనే తన మార్క్ ఏంటో నిరూపించుకొనేలా అడుగులు
- వైఎస్ తరహాలో రేవంత్ పయనం

3లో



అసెంబ్లీ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంఐఎం, సీపీఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధితో కూడిన జాతీయ విధానం బిజెపిది



- ప్రతిపక్షాలవి గారడి మాటలు
- దేశ కీర్తి ప్రతిష్టలను దిగదాచే విధంగా వ్యవహరిస్తున్నారు
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దే అధికారం
- తెలంగాణలో బిజెపి టిఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేశారు
- మాజీ సీఎం ఓడించిన ఘనత బిజెపిది
- ఓతమిలోనూ నిర్ణయాత్మక పాత్ర
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

3లో

అభివృద్ధితో కూడిన జాతీయ వాదానికి జనం పట్టం కడతారని మూడు రాష్ట్రాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృాఎత్వంలో బీజేపీ అఖండ విజయం, ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా రుజువు చేసేయన్ని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీకే అరుణ మాట్లాడుతూ మోదీ గ్యారంటీకి, ఇతరుల గారడీ మాటలకు మధ్య ఉన్న తేడా ప్రజలకు తెలుసు కాబట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మళ్లీ అదే రోజు

# అటాక్

## పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం



- లోక్ సభలోకి చొరబడిన దుండగులు
- లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీ నుంచి దూకిన యువకుడు
- సభలో టియర్ గ్యాస్ వదిలిన వైనం
- భయంతో పరుగులు తీసిన ఎంపీలు
- నిందితులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది
- 2001 డిసెంబర్ 13న పార్లమెంట్‌పై ఉగ్ర దాడి

6లో

దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండే లోక్ సభలో బుధవారం టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం బయట పడింది. ఇద్దరు ఆగంతకులు సభలోకి ప్రవేశించడంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన వారిద్దరూ టియర్ గ్యాస్ ప్రయోగించారు. వారు వేసుకున్న బూట్ల నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. దీనితో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటన జీరో అవర్‌లో చోటు చేసుకుంది.

## అంతా ఇంతే!




మనం చేసిన అప్పులన్నీ తీర్చడమే పెద్ద ఆట

# బాధ్యత నాదే



6లో

- లోక్‌సభ ఘటనపై లోతైన దర్యాప్తు
- విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు వేయిస్తాం
- స్పీకర్ ఓమ్ బిర్లా హామీ

# రెండు రోజులకే రుణమాఫీ ఏమైంది?

రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శలు



6లో

# అంత తొందరపాటు పనికిరాదు



7లో

## కేటీఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు

- బీఆర్ఎస్ నాయకులను అధికారం పోయిందన్న బాధ వెంటాడుతోందన్న సీతక్క
- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వెల్లడి
- రైతులకు ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటామన్న సీతక్క

# అంతిమంగా ధర్మమే గెలుస్తుంది



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా అశాంతి, హింస, రాజకీయ వేధింపులు తలెత్తాయని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నన్ను ఇబ్బంది పెట్టేందుకు, తెలుగు దేశం పార్టీ నేతలను భయపెట్టేందుకు ప్రజలు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టారని, అరెస్టులు చేసి జైలుకు పంపారని చంద్రబాబు అన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా అదరక బెదరక పార్టీ నేతలు, కార్యకర్తలు నిలబడ్డారని, వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ప్రశాంతమైన కుప్పంలో వికృఎత రాజకీయాలతో ప్రజలను కూడా ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు అన్నారు. తన పర్యటనకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలపైనా కేసులు పెట్టి వేధించారని, 35 ఏళ్లుగా కుప్పం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని చంద్రబాబు అన్నారు. తన అక్రమ అరెస్టు సమయంలో మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం నియోజవకర్గం నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమాలకు దిగినవారిపైనా తప్పుడు కేసులు పెట్టారని ఈ సందర్భంగా నాయకులు చెప్పారు. అధినేత కోసం ఎన్ని కేసులు, ఇబ్బందులు అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ వంటి పార్టీ కార్యక్రమాల నిర్వహణ అంశాలను నేతలు చంద్రబాబు నాయుడుకు వివరించారు.

# సొంత కులం కాటేయనుందా?

**● కలసి రాని రెడ్ల స్థానంలో బీసీలకు చోటు ● సగానికిపైగా రెడ్లకు సీట్లు హుళక్కే ● సీట్ల పంపిణీలో సామాజిక న్యాయం, సోషల్ ఇంజనీరింగ్ తప్పనిసరి**





అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైయస్ జగన్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ఓ విధంగా రాష్ట్రంలో రెడ్డి రాజ్యం నడుస్తోందంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు వరుస ఆరోపణలు గుప్పిస్తున్నారు. అంతే కాదు ప్రభుత్వంలో కొలువు దీరిన సలహాదారుల రూపంలో అయితేనేమీ, వివిధ కార్పొరేషన్ సంస్థల అధిపతులుగా నియమించడంలో, వివిధ నామినేటేడ్ పోస్టు కట్టబెట్టడంలో, టీటీడీ చైర్మన్, ఈవో వంటి పదవుల విషయంలో, శాసన మండలి చైర్మన్, ఈవో పదివిలో అయితేనేమి మొత్తం రెడ్డి సామాజిక వర్గం వారికే మనసా వాచా జగన్ ప్రభుత్వం కట్టబెట్టింది. అయినా కూడా జగన్ సర్కార్ పట్ల రెడ్డి సమజిక వర్గంలో ఆసంతృఎప్తి తారాస్థాయికి చేరింది.

ప్రస్తుతం ఉన్న స్థాయిలో రెడ్డి సవాజిక వర్గంలో అసంతృఎప్తి గతంలో ఎన్నడూ లేదని ఆ సమాజిక వర్గానికి చెందిన వైసీపీ నాయకులే అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పలువురు ఇదే సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రులు కాసు బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి , వైఎస్ రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు ఎదురుకాలేదని చెబుతున్నారు. మరోవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రెడ్లదే రాజ్యమని, అయితే వైయస్ రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణంతో ఆ తర్వాత వచ్చి కె రోశయ్య ప్రభుత్వంలోనే కాదు. ఆ గద్దెనెక్కిన కిరణ్ కుమార్ ప్రభుత్వం వరకు ఇదే పరిస్థితి కొనసాగిందని, దీంతో రెడ్లకు దక్కాల్సిన ప్రాధాన్యత ఎక్కడా తగ్గలేదని , ఇక జగన్ ముఖ్యమంత్రి అయితే తమకు పూర్వ వైభవం వస్తోందని, తమ సామాజిక వర్గానికి జగన్ ఓ ఆశాకిరణమని ఆ సామాజిక వర్గం వారు భావించారు. వైఎస్ ప్రభుత్వంలో దక్కిన మర్యాద, ప్రాధాన్యత మళ్లీ దక్కుతోందని ఆ సామాజిక వర్గానికి చెందిన వారంతా వైసీపీలో చేరిపోయారు. దీంతో 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కొలువు తీరినా ప్రతిపక్షనేతగా వైయస్ జగన్కు అత్యంత గౌరవప్రదమైన స్థానం దక్కింది. 2019 ఎన్నికలకు ముందు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువత జగన్ పాదయాత్ర లో రోడ్లు మీదకు వచ్చి మరీ తమ శక్తి కొలది ఖర్చు చేసి తమ విలువైన సమయాన్ని సైతం పక్కన పెట్టి మరీ జగన్ గద్దెనెక్కేందుకు శక్తివంచన లేకుండా కృఎషి చేశారు. 2019 ఎన్నికల్లో జగన్ పార్టీ గెలువు నల్లేరు మీద నడకే అయిందని, ఈ నేపథ్యంలో తమకు గౌరవం, విలువ దక్కుతోందని సదరు సామాజికవర్గం భావించింది ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పోస్ట్ లన్నీ రెడ్డి సామాజిక వర్గానికే ఇచ్చారని ప్రతిపక్షం తీవ్ర విమర్శలు చేసినా ఎక్కడా వెనక్కి తగ్గలేదు సరికదా. అధికారుల్లో కూడా ఆ సామాజిక వర్గానికే పెద్దపీట వేశారని కూడా ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో సాక్ష్యాధారాలకోసం కొన్ని పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. ఇదంతా నాణేనికి ఒకవైపు, మరోవైపు అదే సామాజిక వర్గం సీఎం జగన్ కి దూరమవుతున్నట్టే కనిపిస్తోంది.. తాజా పరిణామాలను చూస్తే సొంత సామాజిక వర్గమే ఇప్పుడు జగన్ని ఎదురుతిరగినట్టు కనిపించడం విశేషం. . అసలు సొంత సామాజిక వర్గం నేతలు జగన్ కి ఎందుకు దూరమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. జగన్ హయాంలో కనీస గౌరవం కూడా దక్కడం లేదని సదరు సామాజిక వర్గం వాపోతోంది. . ఆయనపై వారికి ఎందుకంత కోపం..? అనే భావన సర్వత్రా నెలకొంది. తనకు అనుకూలంగా ఉన్న చాలా కొద్ది మందిని చేరదీసి.. వారికే పెద్ద మొత్తంలో కాంట్రాక్టులు ఇచ్చి బినామీలుగా మార్చుకునేందుకు ప్రయత్నించారు మినహా. నిజంగా సొంత సామాజికవర్గాన్నీ ఆయన బాగు చేసింది లేదని, ఆ సామాజికవర్గంలో చాలా మంది నేతల్ని ఆర్థికంగా కుంగదీశారని అంటున్నారు. నమ్మి నట్టేట మునిగుతున్నట్లుగా రెడ్డి సామాజికవర్గానికి ఓ క్లారిటీ ఇప్పుడిప్పుడే వస్తోంది. బీసీలను ఆకట్టుకోవడానికి తమను విలన్లుగా చేయడం ఏమిటన్న అసంతృఎప్తి వారిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రెడ్డి సామాజిక వర్గం చూపు తెలుగుదేశం వైపు మళ్లిందని అంటున్నారు. అందుకు ఉదాహరణ ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి.. అలాగే ప్రకాశం జిల్లా నుంచి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా నుంచి డీఎల్ రవీంద్రరెడ్డి, వీరశివారెడ్డి,వరదరాజులు రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి గంగుల ఫ్యామిలీ, బైరెడ్డి ఫ్యామిలీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు భారీ సంఖ్యలో రెడ్లు పసుపు కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, తాజాగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృఎష్ణారెడ్డి, గాజువాకనుంచి వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఇలా ఒకరి తర్వాత ఒకరు పార్టీకి దూరమవుతున్నారు. అధికార పార్టీకి వీరంతా దూరమవడం ఒక విశేషం అయితే, వీరందరూ సీఎం జగన్ సొంత సామాజిక వర్గం నేతలు కావడం మరో విశేషం



**రెండేళ్లుగా వ్యహాత్మకంగా నిర్వీర్యం :** జగన్ రెడ్డి రాజకీయానికి ఇప్పుడు రెడ్డి వర్గం బలవుతోంది. తన ప్రభుత్వంపై వ్యతిరేకతకు రెడ్డి వర్గమే కారణమని వారిని నిలువునా తొలగిస్తున్నానని సంకేతాలు పంపేందుకు జగన్ రెడ్డి రెడీ అయ్యారని విశ్లేషకులు చెవుతున్న మాట. ఆ క్రమంలో ఈ సారి రెడ్డి వర్గంపై ప్రజల్లో వ్యతిరేకతను పెంచి ఇతర వర్గాల్లో మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవర్గాల నుంచే వినిపిస్తోంది . రెడ్ల వర్గ నేతలను బలి చేయడం ద్వారా ఆ వర్గం మొత్తం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, తాను మాత్రం ఆ వర్గానికి దూరంగా ఉన్నానని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని, తన ఉన్నతికి కారణం అయినా రెడ్డి వర్గం నేతల్ని జగన్ రెడ్డి గత రెండేళ్లుగా వ్యహాత్మకంగా నిర్వీర్యం చేస్తున్నారన్నారోపణలు వినిపిస్తున్నాయి.

**సగానికి పైగా రెడ్లకు సీట్లు హుళక్కే :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి , ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, తాజాగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృఎష్ణారెడ్డి, గాజువాకనుంచి వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఇలా ఒకరి తర్వాత ఒకరు పార్టీకి దూరమవుతున్నారు. అధికార పార్టీకి వీరంతా ఒకప్పుడు వీర విధేయులు కావాటం ఇప్పుడు వారే దూరమవడం ఒక విశేషం అయితే వీరందరూ సీఎం జగన్ సొంత సామాజిక వర్గం నేతలు. ఎందుకు వీరిని పక్కన పెట్టేస్తున్నారన్న చర్చ పార్టీలో కూడా జరుగుతోంది. ఇక వదిలించుకోవడమే తరువాయి అన్న సమయంలో వారు బయటపడిపోయారు. కొంత మంది ముందుగానే విషయం తెలుసుకుని బయటపడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి సొంత సామాజికవర్గానికి భారీగా పదవులు కేటాయించి మేలు చేశారని ఆ వర్గం కూడా అనుకోవడం లేదని కేవలం

**నెల్లూరు నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రిజర్వ్డ్ నియోజకవర్గాలు కాకుండా మిగిలిన ఎనిమిది చోట్ల ఏడుగురు రెడ్డి సామాజిక వర్గ ఎమ్మెల్యేలున్నారు. ఆ ఏడుగురులో ముగ్గురు ఏకంగా పార్టీనుంచి బయటకు వచ్చారు. ఒకే జిల్లాలో తమ సామాజిక వర్గం బలం చూపించిన ఆ ముగ్గురు ఇప్పుడు టీడీపీవైపు వచ్చేశారు. ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.. వైసీపీని వీడటం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పట్లో పార్టీ దూరం పెట్టిన నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు రెడ్డి సామాజిక వర్గ నేతలే.

**ఆళ్లకు ఇబ్బంది ఏంటి..? :** మంత్రి వర్గంలో సమన్యాయం కోసం సీఎం జగన్ రెడ్డి సామాజిక వర్గానికి అన్యాయం చేశారని కొంతమంది పార్టీ నేతలంటున్నారు. మంగళగిరిలో లోకేష్ ని ఓడించిన ఆళ్ల రామకృఎష్ణారెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడానికి సామాజిక వర్గమే అడ్డంకిగా మారింది. ప్రకాశం జిల్లాలో బాలినేని శ్రీనివాసులరెడ్డికి రెండోసారి మంత్రి పదవి రాకపోవడానికి కారణం కూడా సామాజిక వర్గమే. ఇలా అదే సామాజిక వర్గం నేతలు చాలామంది సీఎం జగన్ పై ఆశలు పెట్టుకున్నారు. కానీ వారంతా తమకు న్యాయం జరగడంలేదని ఇప్పుడు బాధపడుతున్నారు. ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉన్న నేతలు ఇప్పుడు రాజీనామాలతో జగన్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే జగన్ ఇలాంటి ఒత్తిడులకు లొంగుతారని అనుకోలేం. మంగళగిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్లను కాదని గంజి చిరంజీవికి ఆయన టికెట్ ఇవ్వాలనుకున్నారు. ఆ టికెట్ బీసీ అయిన చిరంజీవికి ఇస్తే, ఆళ్ల పార్టీలో ఉండరని జగన్కి తెలుసు. అయినా అక్కడ తప్పడంలేదు. దీంతో ఆళ్ల జగన్ కి దూరమయ్యారు. గాజువాకలో తిప్పల దేవన్ రెడ్డికి కూడా ఈసారి టికెట్ ఖాయం కాకపోవచ్చు. అందుకే ఆయన వైసీపీ నుంచి బయటకొచ్చారు. మరికొందరు నేతలు కూడా ఇదే బాట పడతారనే అనుమానాలున్నాయి. ఎన్నికల నాటికి ఎంతమంది ఇలా జగన్ పై అలిగి బయటకొస్తారు, వారిలో ఎంతమందిని వైరి వర్గం ఆదరిస్తుందనేది వేచి చూడాలి.

**బాలినేని ప్రకటనతో ప్రకాశం జిల్లా వైసీపీలో అలజడి :** బాలినేని శ్రీనివాసరెడ్డి తమపై జగన్ రెడ్డి అభిమానం చూపడం లేదని ఫీలయ్యారు కానీ ఇప్పుడు తెగింపుకొచ్చేశారు. తనకు తాను టిక్కెట్లు ప్రకటించుకున్నారు. తన వుట్టిన రోజు వేడుకల్ని బలప్రదర్శనగా నిర్వహించిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి పోటీ చేస్తున్నట్లుగా ప్రకటించారు. అంతే కాదు ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. బాలినేని ప్రకటనతో ప్రకాశం జిల్లా వైసీపీలో అలజడి ప్రారంభమయిది. బాలినేని బెదిరింపుల కోసమో ఆవేదనతోనో చేస్తున్న వ్యాఖ్యలతో వై.వీ సుబ్బారెడ్డి సైలెంట్ రాజకీయం చేస్తున్నారు. బాలినేని సొంత పార్టీపై కుట్ర చేస్తున్నారని ఆయన టీడీపీలో చేరే ప్లాన్ లో ఉన్నారని జగన్ రెడ్డి వద్ద నూరిపోస్తున్నారు.

దీంతో జగన్ ఆయనను మరింత దూరం పెడుతున్నారు. మాగుంట, బాలినేని ఇద్దరూ టీడీపీలోకి వెళ్తారని ప్రచారం చేస్తున్నారు. కానీ బాలినేని ఇంత వరకూ టీడీపీతో సంప్రదింపులు చేయలేదు. చేర్చుకునే ఉద్దేశం కూడా టీడీపీకి లేదు. అందుకే ఇప్పుడు తెగించి తనకే టిక్కెట్ అని బాలినేని ప్రకటించుకున్నారు. మంత్రి పదవి ఊడినప్పటి నుండి బాలినేనికి గడ్డు పరిస్థితి ఉంది. చివరికి ఆయన జగన్, వైవీ సుబ్బారెడ్డి వ్యూహంలో నిండా మునుగుతున్నట్లుగా కనిపిస్తోంది.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు మిజోరం గవర్నర్ హరిబాబుకు ఆహ్వానం



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును నిర్వాహకులు ఆహ్వానించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహాసభలు నిర్వహించనున్నారు. అంధ్రమేవ జయతే అనే నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా 2024 జనవరి 5,6,7 తేదీల్లో శ్రీ రాజరాజనరేందల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో ఈ మహాసభలు జరగనున్నాయి. ఈ సభలకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు విశాఖలో ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. వారి ఆహ్వానం అందుకున్న ఆయన సభలకు విచ్చేసేందుకు అంగీకరించినట్లు వారు తెలిపారు. జనవరి 6న ఉదయం 10గంటలకు జరిగే కృఎతజ్ఞతాంజలి సభకు హరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మహాసభలకు సహకరించిన వదాన్యులు, కళాకారుల్ని సత్కరించి ఆత్మీయ సందేశాన్ని ఇస్తారని గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## సమ్మె మరింత ఉద్ధృతం చేస్తాం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తమపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులు ఆపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ, అంగన్వాడీ సంఘాలు నిర్ణయించాయి. సమ్మె మరింత ఉద్ధృఎతం చేస్తామని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. సమ్మె నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. మరోవైపు అంగన్వాడీలు సమ్మె విరమించకపోతే విధులకు గైర్హాజరైనట్లుగా భావించి కలెక్టర్లు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల పట్ల కొన్ని సానుకూల నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపట్టిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం వారి ప్రధాన సంఘాలతో చర్చలు జరిపి వేతనాలు పెంచేదే లేదని ప్రభుత్వం తేల్చిచెప్పినట్లు తెలిసింది.

## అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తాం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చకుండా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎలా చేస్తారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయపోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడీపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఎందుకంత కక్ష? టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని అచ్చెన్న హామీ ఇచ్చారు. మరోవైపు అంగన్వాడీల నిరవధిక సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉద్ధృఎతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వైసీపీ ఇన్చార్జ్ల మార్పుపై ప్రజలు నవ్వుకుంటున్నారు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల వస్తారేమోనని వైకాపాలోని అసంతృఎప్త నేతలంతా చూస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. టీడీపీ తోనూ చాలా మంది టచ్లో ఉన్నారని చెప్పారు. గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడారు. వైసీపీ లో ఇన్ఛార్జ్ల మార్పుపై ప్రజలంతా నవ్వుకుంటున్నారని, వారి ఆకృఎత్యాలను వేరే నియోజకవర్గం భరించాలా? అనే చర్చ ప్రజల్లో ఉందన్నారు. ఉద్యోగుల మాదిరిగా ఇష్టారీతిన నేతలను బదిలీ చేసుకుంటున్నారని విమర్శించారు. ఇన్ఛార్జ్ల మార్పుతో వైకాపా ఓటమిని జగన్ ముందే అంగీకరించారని నక్కా ఆనంద్బాబు అన్నారు. ఎన్ని మార్పులు చేసినా ప్రజాగ్రహం నుంచి జగన్ తప్పించుకోలేరని చెప్పారు. ఐప్యాక్, వాలంటీర్లతో నడిచే స్ట్రక్చర్ వైసీపీదని, కార్యకర్తల బలం, ప్రజాదరణతో నడిచే పార్టీ టీడీపీ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఎస్సీ నియోజకవర్గంలో జగన్ షాడో ఎమ్మెల్యేలదే పెత్తనమని నక్కా ఆనందబాబు ఆరోపించారు.

## బీసీలను నట్టేట ముంచిన జగన్



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : బీసీ అయిన తనను 25 ఏళ్లకే ఎమ్మెల్యే చేసింది అన్న ఎన్టీఆర్ అని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ బీసీలకి రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీ అని అన్నారు. సేవకులను ప్రజా ప్రతినిధులుగా మార్చింది తెలుగుదేశం అని చెప్పుకొచ్చారు. బీసీలకు ఆదరణ పథకం పెట్టింది చంద్రబాబు అని, బీసీలను నట్టేట ముంచింది జగన్ అని విమర్శించారు. ఆదరణ పథకం రద్దు చేసింది జగన్ అని, చెత్త మీద పన్నువేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంగలపూడి అనిత మాట్లాడుతూ బీసీలకు గుర్తింపు వచ్చింది టీడీపీ వల్లే అన్నారు. పాయకరావుపేటలో బీసీలు టీడీపీకి వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. నియోజక వర్గంలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ పాలనలో బీసీలు అణిచివేతకు గురయ్యారని అనిత వ్యాఖ్యలు చేశారు.

## బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యం

అనకాపల్లి : ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. బీసీ, ఎస్సీలకు జగన్ మాయ మాటలు చెప్పాడని, బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు 10 శాతం తగ్గించిన దుర్మార్గుడు జగన్ అని, బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించింది జగన్ ఆరోపించారు. పాయకరావుపేట నియోజకవర్గ పెనుగొల్లులో బీసీ సంఘాల నేతలతో టీడీపీ యువనేత నారా లోకేష్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట పౌరుషాలపేట. ఇక్కడ ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పుడూ మర్చిపోలేను. బీసీలకు పుట్టినిల్లు టీడీపీ. బీసీలకు న్యాయం టీడీపీతోనే సాధ్యం. బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించింది టీడీపీ. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఒక్క టీడీపీ మాత్రమే. ఆదరణ పథకం అమలు చేసింది చంద్రబాబు. కీలకమైన పదవులు బీసీలకు ఇచ్చింది టీడీపీ. నా బీసీ, నా ఎస్సీ అంటూ జగన్ మాయ మాటలు చెప్పాడు. బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేశారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా

**● రూ. 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ● 18న ప్రారంభించనున్న సీఎం జగన్ ● 19 నుండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలి ● ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి ● వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలి ● ఆరోగ్యశ్రీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితం కార్యక్రమంపై అధికారులతో సీఎం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారుఆరోగ్యశ్రీపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 18న సీఎం ప్రారంభించనున్నారు. సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఇది చరిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృఎషి చేసింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం చేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసా ఇవ్వాలి. అత్యంత మానవీయ దృఎక్పథంతో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. వైఎస్సార్ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుంది. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుందని సీఎం చెప్పారు. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు(ఫాలో అప్ కన్సల్టేషన్) రవాణా ఛార్జీల కింద రూ.300 చెల్లించాలి. వైఎస్సార్ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అన్నదానిపై రూపొందించిన వీడియోను అందరికీ పంపించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్లకు అవసరమైన చోట క్వార్టర్లను నిర్మించాలి. 19నుండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలి. మండలంలో వారానికి నాలుగు గ్రామాల చొప్పున కార్డుల పంపిణీ కార్యక్రమం. ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ జరుగుతుంది. జనవరి నెలాఖరు నాటికి పూర్తి కావాలి. దీంతో పాటు వైఎస్సార్ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఎలా వైద్యం పొందవచ్చున్నదానిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. వైఎస్సార్ఆరోగ్యశ్రీ యాప్ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలి. భావసారూప్యత ఉన్నవారు, ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు ఇందులో పాల్గొనవచ్చు. ఫేజ్2 ఆరోగ్య సురక్ష జనవరి 1 నుంచి ప్రారంభించాలి. ప్రతివారం మండలానికి ఒక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించాలి. అర్బన్ ప్రాంతాల్లో వారంలో ఒక వార్డులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉండాలి. జిల్లాల్లో సగం మండలాల్లో మంగళవారం, సగం మండలాల్లో శుక్రవారం శిబిరాలను నిర్వహించాలి. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా అందించాలి. స్క్రీనింగ్, మందులు, చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు బాసటగా నిలవాలి. డయాలసిస్ పేషెంట్లు (సీకేడీ) వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం జగన్ సూచించారు. సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృఎష్ణబాబు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డీకే బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ల సమస్యలపై దృష్టి.. న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తాం

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ● సిఎంకు విన్నవించిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: సర్పంచుల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.అధికార యంత్రాంగంతో చర్చించిన అనంతరం ఒక నిర్ణయానికి వస్తామని అన్నారు. నూతనంగా ఏర్పాటు ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు, పాలకవర్గానికి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం బుధవారం రాష్ట్ర సచివాలయంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు కలిసి విన్నవించడం జరిగింది. ప్రత్యేకించి గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక మరియు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ నిధులు త్వరగా విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది. కరోనా సమయంలో జరిగిన ఆటంకాల వలన రెండు సంవత్సరాల కాలం వృథా అయిందని యాదయ్య గౌడ్ ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. దీంతో అభివృద్ధి చేయలేకపోయామని అన్నారు. అందువల్ల ప్రస్తుత సర్పంచుల పదవీకాలం గడువును ఒక సంవత్సరం పొడిగించాలని వారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీలకు ఎస్ ఎఫ్ సి నిధులు రావడం లేదని ,దీనివల్ల గ్రామ అభివృద్ధికి ఇబ్బంది జరుగుతున్న విషయాన్ని వారు సీఎం కు గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లులో( మోటార్లు) ఏ విధంగా ఫ్రీ కరెంట్ ఇస్తున్నారో అదేవిధంగా ఇతరత్ర వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు.

# రేవంత్ దూకుడు

**● పాలనపై పట్టుదిశగా కసరత్తు ● ఉన్నతాధికారుల నియామకంలో దూరదృష్టి ● హైకమాండ్ నుంచి పూర్తి స్వేచ్ఛ ● సీనియర్లకు అంతు చిక్కని రేవంత్ లెక్కలు ● వెనక్కి తగ్గేదే లేదనే సంకేతాలు ● అడుగడుగునా రేవంత్ ముద్ర ● వైఎస్ తరహాలో రేవంత్ పయనం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి వారం రోజులు కూడా గడవకముందే పాలనాపరంగా సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు సాగుతున్నారు. తన మంత్రివర్గ సహచరులైన సీనియర్లకు కూడా రేవంత్ రెడ్డి వ్యూహాలు అంత చిక్కడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దీనికి సంబంధించి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ముందు పలు టార్గెట్లను సైతం ఉంచడం జరిగింది. రానున్న సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలంటే స్వతంత్రంగా వ్యవహరించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ వరుస నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో పాలనపై పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ ఎన్నో అంచనాలతో రేవంత్ కు సీఎం పగ్గాలు అప్పగించింది. తనకు వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారు. తన వ్యక్తిగత ఇమేజ్ పెంచుకొనేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సీనియర్లకు గౌరవం ఇస్తూనే తన మార్క్ ఏంటో నిరూపించుకొనేలా అడుగులు వేస్తున్నారు. దీంతో రేవంత్ తాజా నిర్ణయం ఇప్పుడు సీనియర్లలో చర్చకు కారణమైంది. రేవంత్ పాలన కోసం తన టీం ఏర్పాటు చేసుకుంటున్నారు. మంత్రుల శాఖల కేటాయింపు పూర్తి చేసారు. వరుసగా పాలనా పరంగా అధికారుల నియమకాలు కొనసాగిస్తున్నారు. తాజాగా ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ సీపీలుగా నియమించారు.మంత్రులకు శాఖలు కేటాయించారు. సీనియర్లకు ప్రాధాన్యత ఉన్న శాఖలనే ఇచ్చారు. ఇదే సమయంలో మరో నాలుగు ప్రధాన శాఖలను మాత్రం తన వద్దే ఉంచుకున్నారు. కేబినెట్ లో ఇంకా ఆరు స్థానాలు భర్తీ చేయాల్సి ఉండటంతో రేవంత్ నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. అయితే, రేవంత్ సీనియర్లను కాదని తన వద్దే ఈ శాఖలను ఉంచుకోవటం పైన చర్చ మొదలైంది.కీలకమైన హోం శాఖను రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. సీనియర్లు దాదావుగా కేబినెట్ లో చేరారు. ప్రస్తుతం హోం శాఖ సీఎం వద్దే ఉంది. మంత్రివర్గంలో మరో ఆరు బెర్తులు ఖాళీ ఉన్నాయి. వీటిని వెంటనే భర్తీ చేయాలని రేవంత్ భావించినా,హైకమాండ్ మరి కొంత కాలం ఆగాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు ఉన్న మంత్రులకు కేటాయించని శాఖలను త్వరలో కాబోయే మంత్రులకు ఇచ్చే ఆలోచనలో రేవంత్ ఉన్నారా, లేక వాటిని తానే స్వయంగా పర్యవేక్షించాలని భావిస్తున్నారా అనేది ఇప్పుడు చర్చగా మారింది. హోం తో పాటుగా, విద్య, మున్సిపల్, ఎస్సీ సంక్షేమం వంటి శాఖలను ఎవరికీ కేటాయించలేదు. హోం శాఖ ఉత్తమ్, సీతక్క లో ఒకరికి ఇస్తారనే ప్రచారం సాగింది. గతంలో వైఎస్సార్ 2009లో మహిళా మంత్రిగా సబితకు హోం శాఖ కేటాయించారు. 2014 వరకు సబిత అదే పదవిలో కొనసాగారు. ఇప్పుడు రేవంత్ తిరిగి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తారని భావించారు.అదే విధంగా మున్సిపల్ శాఖను ఎవరికీ కేటాయించలేదు. విద్యా శాఖఎస్సీ సంక్షేమ శాఖ



విషయంలోనూ రేవంత్ వ్యూహాత్మకంగా వ్యవహరిం చారు. సీఎంగా ఉంటూ ఈ కీలక శాఖలను పర్యవేక్షించటం సాధ్యం కాదనే అభిప్రాయం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ లో ఫలితా లను పరిగణన లోకి తీసుకొని మున్సిపల్ – హోం శాఖలను సీఎం తన వద్దే ఉంచుకున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అదే విధంగా మైనార్టీ సంక్షేమం అప్పగించేందుకు ప్రస్తుత కేబినెట్ లో ముస్లిం వర్గానికి ప్రాతినిధ్యం లేదు. దీని ద్వారా రేవంత్ ఖచ్చితంగా భవిష్యత్ మంత్రివర్గ విస్తరణ పైన పక్కా లెక్కతో ఉన్నారని స్పష్టం అవుతోంది. హైదరాబాద్ పైన పట్టు కొనసాగించేందుకే రేవంత్ హోం తన వద్ద ఉంచుకోవటంతో పాటుగా రాజకీయంగానూ కొత్త అడుగులు వేస్తున్న ట్లుగా తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. హైకమాండ్ నుంచి పూర్తి స్వేచ్ఛ లభించిన నేపథ్యంలో వెనుతిరిగి చూడాలని రేవంత్ రెడ్డి అనుకోవడం లేదు. సవాళ్లు అనేవి తనకు కొత్త కాదు అనే అభిప్రా యంతో ఆయన ఉన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి దాదావుగా స్వతంత్రంగా వ్యవహరించారు. అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి పయనిస్తున్నారు. అధిష్టాన వర్గం నిర్దేశాలకు అనుగు ణంగా పనిచేయాలంటే పరిపాలన మరియు పార్టీపై పట్టుసాధించడం అనివార్యం అనే అభిప్రాయానికి రేవంత్ రెడ్డి వచ్చారు.

# ఐదేళ్లూ ప్రజలతోడై ఉంటా

**● గెలుపు గెలుపే, ఓటమి ఓటమే ● 2002లో ప్రజా జీవితంలోకి వచ్చా ● ఈ ఐదేళ్లు ప్రజలతోనే ఉంటా ● ప్రజలను కలవండి, ప్రజలే ముఖ్యం ● స్పష్టం చేసిన ఈటల రాజేందర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కెసిఆర్ అంతటి నియంత పైన పోటీ చేయడం అంత చిన్న విషయం కాదని, దానికి చాలా సాహసం ధైర్యం కావాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తూప్రాన్ లోని స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఆయన గెలిచిన ఓడిన తాను ప్రజలతోనే నిరంతరం ఉంటానని, 2002 నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని, సాధారణ ప్రజలను విడిచి తాను ఉండలేనని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు గజ్వేల్ నియోజకవర్గం లో ఓట్లతో తన పై చూపెట్టిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయమంటే ఒక్క రోజుతో అయిపోయేది కాదని నిరంతరం ప్రజలతోనే ఉన్నప్పుడే విజయాలు సొంతమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఏదేమైనా గెలువు గెలుపేనని, ఓటమి ఓటమేనని గెలిచినవారు ప్రజలకు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం అత్యధిక అప్పులతో కూనరిల్లిపోయిందని, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సమతూకంగా గెలిచిన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని ఈటెల రాజేందర్ కోరారు. కెసిఆర్ ప్రజలకు ఉపయోగపడని పైగా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే అనేక పథకాలను అమలు చేస్తూ ఉంటే ఆర్థిక మంత్రిగా తాను వద్దని చెప్పానని, వినకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా తప్పించుకున్నాడని చెప్పారు. దళిత బంధు పథకాన్ని కనీసం గజ్వేల్ ప్రజలకు కూడా ఇవ్వలేదని వాపోయారు. తాను తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశానని ఆ అనుభవంతోనే ఈ విషయాలన్నీ చెబుతున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణం, మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 నెలలకు మించి ఉండదంటూ ప్రచారం




**● విమర్శలపై స్పందించిన విజయశాంతి ● కాంగ్రెస్ నేతలు కేసీఆర్‌ను పరామర్శించడంపై కూడా విమర్శలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్య ● మానవీయ స్పందనను రాజకీయం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపాటు ● బీఆర్ఎస్ నేతల విమర్శలను కేసీఆర్ ఖండించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేత**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. కొత్త మంత్రులు ఆయా శాఖలపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 6 నెలలకు మించి ఉండదంటూ విపక్ష నేతలు విమర్శలకు దిగుతున్నారు. ముఖ్యంగా హిప్ రిప్లేస్మెంట్ సర్జరీ చేయించుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ను సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు పరామర్శించిన నేపథ్యంలో ఈ తరహా విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ విమర్శలకు కాంగ్రెస్ నేత విజయశాంతి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఓదార్పు ఇచ్చారని, దీనిపై కూడా కొంతమంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవీయ స్పందనకు రాజకీయాన్ని కలపడం నేటి బీఆర్ఎస్కు అవసరమేమో కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి అవసరం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం కూలుతుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రకటనలను కేసీఆర్ తప్పక ఖండించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం 6 నెలల కన్నా మించి ఉండదని అంటున్నారని, వీటిని కేసీఆర్ ఖండించాలని పేర్కొన్నారు. మీరు, మీ పాలన మాత్రమే తెలంగాణ అన్న ధోరణి విడిచి, తెలంగాణలో ప్రజాస్వామ్యం పదికాలాలు మంచిగుండాలని అభిప్రాయపడే విధానం మీకు ఉన్నట్లయితే కేసీఆర్ స్పందించాలి అని ఆమె అన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
**టెండరు ప్రకటన**
**నిట్ నెం. 57/EE/R&B/ABD/2023-24/896** **తేది: 12-12-2023**
వాటర్ ప్రూఫ్ పాండల్ పైప్ పాండల్ స్టేజిల సీటింగ్ మరియు G.H.M.C స్పోర్ట్స్ గ్రౌండ్ సనత్ నగర్ హైదరాబాద్ 2023-24 నందు బారికేడింగ్ ఏర్పాట్లు. మొత్తం 1 పనికి ఖర్చు రూ. 6,07,669/- బిడ్ సమర్పణ తేదీ 12-12-2023 మధ్యాహ్నం 3.30 గంటలకు మరియు బిడ్ ముగింపు తేదీ: 18-12- 2023 మధ్యాహ్నం 12.00 గంటలకు, మరిన్ని వివరాలు https://www.tender.telangana.gov.in// ఫోన్ నెం. 94408 18113.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి)
అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.2239-DP/CL/Advt/1/2023-24, Dt : 13-12-2023

Muthoot Money
**GOLD AUCTION NOTICE** GSTN - 37AABCM5816A1ZU
**Registered Office: Muthoot Money Limited, Corporate office, #3-6-2/1/1, 3th Floor, Grandpa's Royal Mansion, Hyderabad, Telangana 500029**
కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 22.12.2023, 10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.
**2 వ వేలం తేదీ: 29.12.2023, 12:00 PM, వేలం జరుగు చిరునామా: Muthoot Money Ltd.,67/95-8, Akkayappalli, Revenue Ward No: 67, Kadappa - 516 003,Andhrapradesh**
Spurious and Low quality ornaments: ALANKHANPALLI(0057):- MSW-117,MSW-118
**2 వ వేలం తేదీ:29.12.2023, 10:00 AM,వేలం జరుగు చిరునామా: Muthoot Money Ltd,2-134, Ground Floor, Shantipuram, Opp:Government Hospital, Shantipuram Post and Mandal,Chitoor Dist - 517 423,Andhra Pradesh**
MULAKALACHERUVU(0006):-MAL-1,MAL-19,MAL-25,MAL-42,MAL-71,MAL-91,MAL-92,MAL-98,MAL-103,MAL-112,MAL-116,MAL-134, MAL-135,MAL-136,MAL-138,MAL-182,MHL-2,MHL-3,MHL-10,MHL-11,MHL-40,MSL-3,MSL-7,MSL-15,MSL-23,MSL-27,MSL-30,MSL-36, MSL-44,MSL-45,MSL-70, SHANTIPURAM(0056):- MSL-18,
Spurious and Low quality ornaments: MULAKALACHERUVU(0006):- MSW-799,MHL-111,MSL-987,MSW-170
Note: Customers can release the gold ornaments before the auction date (22.12.2023).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate. (Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS
**Place : THIRUPATHI**
**Date : 14.12.2023**
**For Muthoot Money Limited,**
**M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad – 62**

# అభివృద్ధితో కూడిన జాతీయ విధానం బిజెపిది

**● ప్రతిపక్షాలవి గారడి మాటలు ● దేశ కీర్తి ప్రతిష్టలను దిగదాచే విధంగా వ్యవహరిస్తున్నారు ● రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దే అధికారం ● తెలంగాణలో బిజెపి టిఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేశారు ● మాజీ సీఎం ఓడించిన ఘనత బిజెపిది ● ఓతమిలోనూ నిర్ణయాత్మక పాత్ర ● బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అభివృద్ధితో కూడిన జాతీయ వాదానికి జనం పట్టం కడతారని మూడు రాష్ట్రాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ అఖండ విజయం, ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా రుజువు చేసేయన్ని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీకే అరుణ మాట్లాడుతూ మోదీ గ్యారంటీకి, ఇతరుల గారడీ మాటలకు మధ్య ఉన్న తేడా ప్రజలకు తెలుసు కాబట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించారు. ప్రధాని మోదీపై, ఆయన పాలనపై చాలామంది చిల్లర మాటలు మాట్లాడారు. దేశం కీర్తిని దిగజార్చేలా మాట్లాడిన్రు. వారి మాటలకు ఈ ఎన్నికల ఫలితాలు చెంపదెబ్బ లాంటిది. తమ భవిష్యత్తును భద్రంగా చూసుకునే పార్టీ ఏదో ప్రజలు మరోసారి కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.అందుకే మూడు రాష్ట్రాలలో డబుల్ ఇంజిన్ సర్కార్ ను మంచి మెజారిటీతో గెలిపించారు.మధ్యప్రదేశ్లో ఇరవయ్యేళ్లుగా బీజేపీ పాలనలో జరుగుతున్న అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టిన్రు. రాజస్థాన్, ఛత్తీస్గఢ్లో కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. తెలంగాణలోనూ కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడారు. ప్రధాని మోదీకి, ఆయన పాలనా దక్షతకు మూడు రాష్ట్రాల్లో అధికారాన్ని కానుకగా ఇచ్చారు. తెలంగాణలో లోపాయికారి ఒప్పందంతో ఉన్న పార్టీలు బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక బిజెపి, బీఆర్ఎస్ ఒకటేనని దుష్ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిపై అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రజా వ్యతిరేకతను తీసుకొచ్చిన పార్టీ భారతీయ జనతా పార్టీ. తెలంగాణలో మార్పు రావాలనే ఒక ఆలోచన తీసుకొచ్చింది బిజెపి. తెలంగాణలోనూ సీట్లు, ఓట్ల శాతం పెంచి భవిష్యత్తు బీజేపీదే అని భరోసా ఇచ్చారు. ఇది నిస్సందేహంగా ప్రధాని మోదీ చర్మిష్మా, ఆయన సారథ్యంలోని బీజేపీ పాలన ఘనతేనని అన్నారు. 2024లోనూ జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజల తీర్పు మళ్లీ నరేంద్ర మోదీ గారి వైపే ఉంటుందని మొన్న జరిగిన ఎన్నికలే నిదర్శనం.గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తెలంగాణలో బీజేపీ రెట్టింపుగా వుంజుకున్నది. 8 సెగ్మెంట్లు కైవసం చేసుకుంది.చాలాచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు గట్టిపోటీ ఇవ్వడంతో పాటు బలమైన అభ్యర్థులను ఓడించడంలోనూ కీలక పాత్ర పోషించింది.ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు చెందిన జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ మంచి మెజారిటీ సాధించింది. మాజీ సీఎం, ప్రస్తుత సీఎంను ఓడించి



బీజేపీ అభ్యర్థి కామారెడ్డిలో మట్టి కరిపించారు.తెలంగాణ ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో అధికారమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకెళ్తాం అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలవబోతోంది. తెలంగాణ ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. అర్థిక భారాన్ని సాకుగా చూపి ఎన్నికల హామీలను కాంగ్రెస్ ఎగనామం పెట్టకూడదు.ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిందే. వరుసగా మూడోసారి నరేంద్రమోదీ దేశానికి ప్రధాని కాబోతున్నారనీ ధీమా వ్యక్తం చేశారు.



# సీఎంఓ టీంపై ఫోకస్

**● రాష్ట్ర సర్వీసులకు రానున్న అమ్రపాలి ● పకడ్బందీ టీం కోసం రేవంత్ రెడ్డి కసరత్తు ● కేంద్ర సర్వీసులకు స్మితా సబర్వాల్ ● కీలక పోస్టుల్లో కొనసాగుతున్న నియామకాలు ● సీఎంను కలిసిన అమ్రపాలి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీం కూర్పు పై కసరత్తు చేస్తున్నారు. ఆ దిశగా ఆయన పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టారు. ఇప్పటికే మంత్రివర్గం ఏర్పాటు కావటంతో , తాజాగా సీఎంఓలో అధికారుల ఎంపిక పై కసరత్తు ప్రారంభించారు. సీఎంఓ ముఖ్యకార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి శేషాద్రిని ఇప్పటికే రేవంత్ రెడ్డి నియమించారు. ఇదే సమయంలో కేసీఆర్ కార్యాలయంలో కీలక అధికారిగా పని చేసిన స్మితా సబర్వాల్ కేంద్ర సర్వీసులకు వెళ్లాలని నిర్ణయించారు. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న అమ్రపాలి సీఎంఓకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు తీరటంతో కీలక పోస్టుల్లో నియామకాలు కొనసాగుతున్నాయి. సీనియర్ మహిళా ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్ కేంద్ర సర్వీసులకు వెళ్లాలని నిర్ణయించారు. కేసీఆర్ ప్రభుత్వం లో స్మితా కీలకంగా వ్యవహరించారు. సుదీర్ఘ కాలం కలెక్టర్ గా అనేక శాఖలు పర్యవేక్షించిన స్మితా సబర్వాల్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రియాశీలకంగా ఉండేవారు. కేసీఆర్ కార్యాలయ కార్యదర్శిగా పని చేసారు. ఇరిగేషన్ శాఖను పర్యవేక్షించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ప్రధాన భూమిక పోషించారు. ఇక తెలంగాణలో ప్రభుత్వం మారిన తరువాత స్మితా ఇప్పటి వరకు కొత్త సీఎం రేవంత్ ను కలవలేదు. ఇదే సమయంలో కేంద్ర సర్వీసులకు దరఖాస్తు చేసారు. తాజాగా స్మితా చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. 23 ఏళ్లు తెలుగు రాష్ట్రాల్లో పని చేసానని,అభిమానం చూపించారని చెప్పుకొచ్చారు. కొత్త ఛాలెంజ్ కు సిద్దం అంటూ ట్వీట్ లో పేర్కొన్నారు. స్మితా తాజా ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. స్మిత భర్త అకున్ సబర్వాల్ ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. ఇక ప్రస్తుతం కేంద్ర సర్వీసులో ఉన్న మరో మహిళా ఐఏఎస్ అమ్రపాలి తాజాగా సీఎం రేవంత్ ను కలిసారు. తిరిగి తెలంగాణలో సేవలకు అమ్రపాలి సిద్దమైనట్లు తెలుస్తోంది. అమ్రపాలి సేవలను సీఎంఓలో వినియోగించుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు స్మితా కేంద్ర సర్వీసులకు,అటు కేంద్ర సర్వీసుల్లో ఉన్న అమ్రపాలి రాష్ట్ర సర్వీసుల్లోకి రావటం పైన అధికారం వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి వునాది వేసే దిశగా చేస్తున్న కసరత్తు కొలిక్కి వస్తోంది. పది రోజుల్లో ముఖ్యమంత్రి కార్యాలయంలో జరగాల్సిన నియమకాలు అన్ని పూర్తి చేయాలని అంతరంగికులకు రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫలితంగానే చకచకా నియామకాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టడం జరిగింది. వాస్తవానికి సీఎంఓ లో పాత అధికారులను కొందరిని కొనసాగించాలని తొలుత నిర్ణయించారు. చివరకు ఆ ప్రతిపాదనకు ఫుల్ స్టాప్ పడింది. అయితే ముఖ్యమంత్రి తాజాగా మనసు మార్చుకున్నారు. అందరినీ కొత్తవారిని నియమించాలని సంకల్పించారు. ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులను కూడా సమూలంగా మార్చి వేస్తున్నారు.

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
**కార్పొరేట్ ఆఫీస్: అలెగ్జాండర్ స్క్వేర్, 3వ అంతస్తు, నెం. 2 (ఓల్డ్ నెం. 34 & 35)**
**సర్దార్ పటేల్ రోడ్, గూండె, చెన్నై - 600 032, ఫోన్ నం 044-42106650, ఫాక్స్: 044-42106651**
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్థి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క **అధీకృత అధికారి** కింద సంతకం చేయబడినవారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు)లోని 9వ నిబంధనతో చదువబడిన రూల్స్, 2002 క్రింద పేర్కొన్న తేదీలలో ఒక **డిమాండ్ నోటీసును** జారీ చేసింది, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలనికోరుతూ వారిని పిలుస్తుంది.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన అధికారాల వినియోగంలో ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, హామీదారు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ప్రదానం చేయబడింది, **2023 డిసెంబరు 11వ** తేదీన పేర్కొన్న నిబంధనలలోని రూల్ 9తో చదవబడింది.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, హామీదారు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హబ్సిగూడ బ్రాంచ్‌లలో పేర్కొన్న మొత్తం ప్రతి ఖాతాకు వ్యతిరేకంగా క్రింద మరియు వడ్డీకి లోబడి ఉంటాయి.**
సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత రుణదాత ద్వారా విధించబడే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

క్రమ సంఖ్య.1:- **రుణగ్రహీత: శ్రీ K. ప్రశాంత్ రెడ్డి,** S/o. దివంగత కె. రాఘవ రెడ్డి ఇం.నెం. 9-74/26, రోడ్ నెం.1 S.V నగర్, నాగారం కీసర R.R జిల్లా, తెలంగాణ - 500083 (చక్రిపురం ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర) **ఇంకా వద్ద:** గోల్డ్‌స్టోన్, చక్రిపురం దగ్గర చెర్లపల్లి, ప్లాట్ నెం.129 ఫేజ్ హైదరాబాద్ - 500051. **సహ రుణగ్రహీత : శ్రీమతి. కె. మహేశ్వరి,** W/o. శ్రీ కె. ప్రశాంత్ రెడ్డి ఇం.నం. 9-74/26, రోడ్ నెం.1 S.V నగర్, నాగారం, కీసర R.R జిల్లా, తెలంగాణ - 500083. (చక్రిపురం ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర). **ఇంకా ఇక్కడ: శ్రీ రేణుకా లేడీస్ టైలర్,** 9-74/26, రోడ్ నెం.1 S.V నగర్, నాగారం కీసర R.R జిల్లా, తెలంగాణ - 500083 (చక్రిపురం ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర).
**డిమాండ్ నోటీసు తేదీ:** 11-07-2023. డిమాండ్ నోటీసు **(ఖాతా నం.1671816000671)** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం వరుసగా **రూ.13,28,014/- 11-07-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు దానిపై ఇతర ఖర్చులు **బకాయి మొత్తం: రూ.13,06,568/- 08-12-2023** నుండి తదుపరి మిగిలిన ఖర్చులు మరియు దానిపై ఇతర ఖర్చులు.
**ఆస్తి యొక్క వివరణ: ఆస్తి I : (ప్రధాన ఆస్తి )** : 116 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లాట్ నెం.01 భాగంలో హౌస్ నెం.9-74లో ఉన్న ఆస్తి మొత్తం ముక్క మరియు పార్సిల్. గజాలు లేదా 96.9 చ.మీటర్లు తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద ఉన్న సర్వే నెం.311లో ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: వాణిజ్య దుకాణం సరిహద్దులు: ఉత్తరం: 6'1/2" కామన్ పాసేజ్, దక్షిణం : పొరుగువారి దుకాణం, తూర్పు : 100' వైడ్ రోడ్, పశ్చిమం : ఇం.నం.9-74 భాగం, ఇంటి సరిహద్దులు: ఉత్తరం : 6'1/2" కామన్ పాసేజ్, దక్షిణం : 25' వెడల్పు రోడ్డు, తూర్పు : ఇం.నం.9-74 పార్ట్, వెస్ట్: సర్వే నెం.311లో పొరుగు భూమి.
**ఆస్తి II : (అనుషంగిక ఆస్తి)** : ప్లాట్ నెం.56 ఉత్తర భాగంలో, సర్వే నెం.198 పార్ట్, 207 పార్ట్ మరియు 208 పార్ట్‌లో, 200 చ.అ. గజాలు లేదా 167.2 చ. మీటర్లు, ద్వారకాపురి కాలనీ, కుషాయిగూడ, కాప్రా, GHMC కాప్రా సర్కిల్ కింద, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, (బ్లాక్ నెం.09 కింద కవర్ చేయబడింది), తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దు: ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం యొక్క దక్షిణ భాగం .56, తూర్పు : 25'-0" వైడ్ రోడ్, పశ్చిమం : ప్లాట్ నెం.37.

క్రమ సంఖ్య.2:- **రుణగ్రహీత: శ్రీ. మహమ్మద్ మొయిజుద్దీన్,** S/o. శ్రీ మహమ్మద్ గులాం మొయినుద్దీన్, ఫ్లాట్ నం.201 ఇం.నెం. 9-4-87/45, ఒవైసీ కాలనీ, షంషాద్ హాస్పిటల్ టోలిచౌకి దగ్గర, గోల్కొండ హైదరాబాద్ - 500008. **అలాగే ఇక్కడ:** బ్లాక్ -2, 4వ అంతస్తు 407, యునైటెడ్ హౌసింగ్ సొసైటీ జెడ్డా నుండి - 500793. **సహ రుణగ్రహీత నేను: శ్రీమతి హజీరా ఫాతిమా** W/o శ్రీ మహమ్మద్ మొయిజుద్దీన్ ఫ్లాట్ నం. 201 ఇం.నం.9-4-87/45, ఒవైసీ కాలనీ, షంషాద్ హాస్పిటల్ టోలిచౌకి దగ్గర, గోల్కొండ హైదరాబాద్ - 500008. **అలాగే ఇక్కడ:** బ్లాక్ -2, 4వ అంతస్తు 407, యునైటెడ్ హౌసింగ్ సొసైటీ జెడ్డా నుండి - 500793. **సహ రుణగ్రహీత II: శ్రీ మహమ్మద్ గులాం మొయినుద్దీన్,** S/o. శ్రీ మహమ్మద్ రోషన్ ఫ్లాట్ నెం.201 ఇం.నం. 9-4-87/45, ఒవైసీ కాలనీ, షంషాద్ హాస్పిటల్ టోలిచౌకి దగ్గర, గోల్కొండ హైదరాబాద్ - 500008. **అలాగే ఇక్కడ:** బ్లాక్ -2, 4వ అంతస్తు 407, యునైటెడ్ హౌసింగ్ సొసైటీ జెడ్డా నుండి -500793. **హామీదారు : శ్రీ షేక్ తస్లీమ్,** S/o. మెరుగు బాల గౌడ్ ఇం. నం.171, S/o. శ్రీ షేక్ బడేమియా, ఇం.నెం.4-10- 181/a/260/a/c, భూపాల్ నగర్, తలాల్ బాబా నగర్, అత్తాపూర్, రాజేంద్ర నగర్, రంగా రెడ్డి - 500048.
**డిమాండ్ నోటీసు తేదీ: 25-05-2023** డిమాండ్ నోటీసు **(ఖాతా నం.1671870000988)** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం వరుసగా **రూ.19,47,102/- 24-05-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు దానిపై ఇతర ఖర్చులు **బకాయి మొత్తం: రూ.20,82,189/- 08-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.
**ఆస్తి వివరణ:** 362 చదరపు గజాలు లేదా 304.08 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మునిసిపల్ నెం.9-4-87/45 ఉన్న ఆస్తి ఇల్లు, బక్తవార్‌గూడ, టోలిచౌకి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, ఉత్తరం, మరియు సరిహద్దులో ఉంది:- - పొరుగువారి ఇల్లు. సౌత్ - రోడ్. ఈస్ట్ - నైబర్స్. వెస్ట్ - రోడ్. ఆస్తి ఫ్లాట్ షెడ్యూల్ : "హైలైన్స్ అమన్ ఆర్కేడ్" అని పిలవబడే బిల్డింగ్ కాంప్లెక్స్‌లో రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.201, 950 Sft., (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు కార్ పార్కింగ్ 80 Sft., అవిభక్త వాటితో పాటు 24.10 చదరపు గజాల (362 చ. గజాలు లేదా 302.8 చ. మీ.లలో) భూమి యొక్క వాటా, మునిసిపల్ నెం.9-4-87/45, బక్తవార్‌గూడ, టోలిచౌకి, హైదరాబాద్‌లో, తెలంగాణ రాష్ట్రం, మరియు సరిహద్దులో ఉంది: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్, కారిడార్ మరియు ఫ్లాట్ నం.203. తూర్పు: ఫ్లాట్ నం.202., పశ్చిమం: ఓపెన్ టు స్కై.

**తేది: 11-12-2023**
అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## బయో ఫ్యూయెల్ ప్రోత్సాహం అందించాలి

జీవ ఇంధన వాడకం మానవునికి కొత్తేమి కాదు. మానవుడు మొదట నిప్పును సృష్టించిన తరువాత ఎండిన కర్రవుల్ల లు, చెట్లకాండాలు, ఆకులను నిప్పు పుట్టించే ఇంధనంగా వాడటం ప్రారంభించాడు. తరువాత జంతు, మొక్కల నుండి తీసిన నూనెలను కూడా ఇంధనంగా వాడేవాడు. ఆ తరువాత ఇళ్ళలో వంటలకు, ఇత రత్ర పనులకు కర్రలను, కర్రలను కాల్చగా ఏర్పడు బొగ్గులను ఇంధనంగా వాడటం అలవాటు చేసుకున్నాడు. ప్రస్తుతం విచ్చలవిడిగా అవసరానికి మించి వాడుతున్న నేలబొగ్గు (భూమిగర్భం నుండి త్రవ్వితీసిన బొగ్గు), ముడి పెట్రోలియం నుండి ఉత్పత్తి గావించే ఖనిజ నూనెలు, వాయువులు, పెట్రోలియం బావుల నుండి ప్రారంభంలో వెలువడు సహజ వాయువు వంటివి అన్నియు శిలాజ ఇంధనాలు. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమిమీద ఏర్పడిన విపత్కర పరిస్థితుల్లో భారీ ప్రమాణంలో భూమి మీది జీవరాశి అంతమయి, క్రమేణా భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృతి చెందిన జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. ఇప్పటికే 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగి పోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళి మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రవు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. ఉత్పత్తి ఐన వస్తువులు వేగంగా వినియోగ ప్రాంతాలకు చేరనిచో అభివృద్ధి కుంటు పడుతుంది. జన జీవనం అస్తవస్తం అవుతుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహోలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్లో కలిపి డిజిల్ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించ వచ్చు. డీజిల్తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం కార్బ్యురేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్ను వాడవచ్చును. అలాగే డీజల్తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ఓవద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడును. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడును. ఈ వాయువులను కండెన్సరు/ ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడును.

భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టియందు ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. తత్ఫలితంగా బెంగుళూరు పరిసర ప్రాంతాలతో ముందుగా ట్రాక్టర్లను బయో డీజిల్ తో నడపడం జరిగింది. యూరోపియన్ దేశాలలో ఉత్పత్తి అయిన డీజిల్ లో 2శాతం బయో డీజిల్ ను మిశ్రమిస్తున్నారు. గత భారత ప్రభుత్వం కూడా మొత్తం రవాణా ఇంధనాలుగా జీవ ఇంధనాలను 20శాతానికి పెంచాలనే లక్ష్య నిర్దేశం చేసింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కంలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కావు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. ఈ క్రమంలోనే 2006- 08 మధ్య కాలంలో రాష్ట్రంలో జీల ఇంధన మొక్కల పెంపకాన్ని చేపట్టారు. లక్ష ఎకరాలలో జీవ ఇంధన మొక్కల పెంపకం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం రైతులు, స్వచ్ఛంద సంఘాలను, పంచాయతీలను ప్రోత్సహించింది. ఒక్కొక్క రైతుకు 5 ఎకరాల వరకు సాయం చేయాలని నిర్ణయించారు. భారత ప్రభుత్వం కానుగ 6రూపాయల మద్దతు ధరలు నిర్ణయించింది. బయోడీజిల్ కొనుగోలు రేటును 25రూపాయలు నిర్ణయించింది. పంట వేసుకోవడానికి 40% బ్యాంకు ద్వారా, 60% సబ్సిడీ అందించే చర్యలు చేపట్టింది. జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిర ప్రభ వాటర్ షెడ్ పథకం ద్వారా చేపట్టు ఎస్సీ, ఎస్టీ అసైన్ భూములు 100% రాయితీ కల్పిస్తామని ప్రకటించింది. స్వశక్తి మహిళా సంఘాలచే ప్రభుత్వ బీడు భూములలో చేపట్టుటకు 100% రాయితీ అందిస్తామంది. ప్రతి వంద రైతులకు అనుసంధాన కార్యకర్తలకు నెలకు 1500 చొప్పున ఏర్పాటు చేసే నిర్ణయం గైకొంది. ప్రతి మండలానికి ప్లాంటేషన్ మేనేజర్, బయోడీజిల్ కొరకు 4వేల రూపాయలు కేటాయించారు. ప్రభుత్వ భూములలో కానుగ మొక్కలను పెంచడం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ సంఘాలకు, పంచాయితీ లకు, అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బ్లాక్ అండ్ అవెన్యూ ప్లాంటేషన్ పై రాష్ట్రంలో కోట్లు ఖర్చు చేశారు. 2007-08 లో కొనసాగించారు. ఇందిర ప్రభ అటకెక్కగా, సబ్సిడీలు మటు మాయమయ్యాయి. ప్రభుత్వం ప్రకటించినట్లు పంటకు మద్దతు ధర చెల్లించడం కానీ కొనుగోలు చేసిన దాఖలాలు లేనేలేవు. కోట్లాది రూపాయల అంచనాలతో ప్రణాళికాబద్ధంగా మొక్కల పెంపుదలకు కార్యాచరణ రూపొందించి అట్టహాసంగా పెంపకములను చేపట్టినా, అది ఆచరణ శూన్యమే అయింది.

# చరిత్రాత్మక తీర్పు... పూర్వాపరాలు, భవిష్యత్తు ప్రణాళికలు

**● ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనన్న దేశ అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ● అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం తక్షణ అవశ్యం ● ఆర్టికల్ రద్దుతో పలువురికి ఉద్యోగాలు , రిజర్వేషన్ సౌకర్యాలు పొందే అవకాశం ● ఇప్పటికైనా మూస, పిడివాద ధోరణులు పార్టీలు వీడాలి**

కూనంపూడి శ్రీనివాస్,
జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,
9000165971

జమ్మూకశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ డా. డి వై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగ పరిధిలో ఉన్నవేనని తేల్చిచెప్పింది. జమ్మూకశ్మీర్ ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడమూ చెల్లుబాటు అవుతుందని పేర్కొంది. అదే సమయంలో సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని, వచ్చే ఏడాది 2024 సెప్టెంబర్ 30 కల్లా అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. ఏ రాష్ట్రం నుంచైనా సరే కొంత భూభాగాన్ని విడదీసి కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటుచేసే అధికారం ఆర్టికల్ 3(ఎ) ప్రకారం కేంద్రానికి ఉందని... అందువల్ల లద్ధాఖ్ ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం కూడా చెల్లుబాటు అవుతుందని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు దేశ చరిత్రలో కీలక మైలురాయి అని చెప్పక తప్పదు. ఈ సమయంలో ఆర్టికల్ 370ని రద్దుచేస్తే దేశ భద్రతకు, కశ్మీరీల హక్కులకు ఏమేరకు మేలు చేకూరుతుంది అనే విషయాలు తెలుసుకునేముందు ఈ చట్టం యొక్క పూర్వాపరాలు కూడా ఒక్కసారి పునఃపరిశీలిద్దాం.

భారత స్వాతంత్ర్య చట్టం 1947 ప్రకారం ఆగస్టు 15 నుంచి భారత్, పాకిస్తాన్ లు రెండు స్వాతంత్ర్య దేశాలుగా అవతరించాయి. కానీ అప్పటికే బ్రిటిష్ వారి పాలనలో పరిమిత అధికారాలతో స్వతంత్ర్య రాజ్యాలుగా వున్న కశ్మీర్, హైదరాబాద్ లాంటి పెద్ద సంస్థానాలతో బాటు, అనేక చిన్న సంస్థానాలు తమ ఇష్టం వచ్చిన దేశంలో కలవవచ్చు అని ఆ చట్టం పేర్కొంది. ఈ సంస్థానాలలో కొన్ని ఈ చట్టానికి లొంగి దేశంలో విలీనమైతే, విలీనానికి అంగీకరించని మిగతా సంస్థానాలని అనేక మార్గాలతో పరిష్కరించి దేశంలో అంతర్భాగం చేసారు. కానీ వ్యూహాత్మక ప్రాంతంలో ఒక ప్రత్యేక రాజ్యంగా ఉన్న జమ్మూకశ్మీర్ రాజు హరిసింఘ్ కాశ్మీర్ ను స్వతంత్ర్య రాజ్యంగా కొనసాగిస్తానని, భారత్-పాకిస్తాన్ లలో దేనిలోనూ కలపనని ప్రకటించాడు. కాశ్మీర్ లోయలో ముస్లిం ల జనాభా ఎక్కువ కాగా, జమ్మూ ప్రాంతంలో హిందువుల జనాభా ఎక్కువ. అంతకుముందే కశ్మీర్ రాజు పాలనకు వ్యతిరేకంగా 1939 లో షేక్ అబ్దుల్లా నాయకత్వంలో జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఏర్పడింది. 1947 అక్టోబర్ 2న షేక్ అబ్దుల్లా నాయకత్వాన సమావేశమైన నేషనల్ కాన్ఫరెన్స్ కశ్మీర్ భారత్ లో విలీనం కావాలని కోరుకొంటున్నట్లు తీర్మానం చేసింది. అక్టోబర్ 22 న కశ్మీర్, పాకిస్తాన్ సరిహద్దుల్లోని పష్తూన్ గిరిజన తెగలు కాశ్మీర్ లోకి చొరబడడం ప్రారంభించాయి. ఆ దశలో గత్యంతరం లేక తాము భారత్ లో కలుస్తామని అక్టోబర్ 26న కశ్మీర్ రాజు ఒప్పందం చేసుకోగానే భారత్ దళాలు ఇప్పుడు మనదేశంలో భాగంగా వున్న కశ్మీర్ ను స్వాధీనం చేసుకొన్నాయి. దాంతో పాకిస్తాన్ తాను ఆక్రమించుకొన్న కశ్మీర్ ప్రాంతాన్ని తనలో విలీనం చేసుకోవడం లేదని, అది స్వాతంత్ర్య ప్రాంతంగా ప్రకటించడమే కాక దానికి ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించింది. ఆ స్థితిలో మొత్తం కశ్మీరీల విశ్వాసం పొంది భారత్ లో అంతర్భాగంగా కొనసాగేందుకు ఆ ప్రాంతానికి ప్రత్యేక రక్షణలు, ప్రతిపత్తి కల్పించాలని నిర్ణయించి మన రాజ్యాంగంలో ఆర్టికల్ 370ని రూపొందించారు.

1947లో జరిగినటువంటి విలీనానికి ముందు షరతులు రెండు. మొదటిది భారతదేశంలో ఉన్నంత కాలం ఆ రాష్ట్రానికి స్వయంప్రతిపత్తి ఉంటుంది. రెండవిది, భారతదేశంలో ఉండదలుచుకున్నదీ, లేనిదీ నిర్ణయించుకోవడానికి అక్కడి ప్రజానీకానికి ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా అవకాశం ఇవ్వడం జరుగుతుంది. తత్ఫలితంగా వచ్చిందే ఆర్టికల్ 370. షేక్ అబ్దుల్లా 1948 మార్చిలో ప్రధాని అయ్యాడు. 1952 జులైలో ఢిల్లీ లో నెహ్రూకు, అబ్దుల్లాకు మధ్య చర్చలు జరిగాయి. ఫలితంగా ఢిల్లీ వొప్పందంలో ' విలీన వొప్పందంలో ప్రస్తావించిన అంశాలు మినహా మిగిలిన అన్ని అంశాలలోనూ రాష్ట్రానికే సార్వభౌమాధికారం ఉంటుంది' అనే అంగీకారం కుదిరింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి జమ్మూ-కశ్మీర్ కు వచ్చేవారిని పూర్తి స్థాయి పౌరులుగా గుర్తిస్తామని, భారతదేశం లోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి కాశ్మీర్ లో స్థిరాస్తులు సంపాదించే వీలులేదని ఈ వొప్పందం నిర్దేశించింది. ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్ ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు చెల్లవని, కాశ్మీర్ ను భారతదేశంలో పూర్తిగా భాగం చేయాలని ఉద్యమం చేపట్టింది. ఈ నేపథ్యంలో 1953 ఆగస్టు 9న షేక్ అబ్దుల్లాని నెహ్రూ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. బక్షీ గులాం మహమద్ ప్రధానిగా కొత్త ప్రభుత్వం ఏర్పాటయింది. గులాం మహమద్ ప్రభుత్వం శాసనసభలో విలీన వోప్పందాన్ని ఏకగ్రీవంగా అంగీకరించింది. ఈ లోగా 1957 నవంబర్ 17న కశ్మీర్ శాసన సభ తన స్వంత రాజ్యాంగాన్ని ఆమోదించుకొంది. బారత రాజ్యాంగంలోని 370 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి కశ్మీర్ శాసన సభ సిఫారసు పైన మాత్రమే నిర్ణయాలు తీసుకోవలసింది కనుక 1957 తరువాత ఈ ఆర్టికల్ ఒక చిక్కుముడి అయిపొయింది.

1956 మార్చి 29న నెహ్రూ లోక్ సభలో ప్రసంగిస్తూ తాను కశ్మీర్ లో ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకమని అంటూనే 'జమ్మూ-కశ్మీర్ రాష్ట్రం భారత యూనియన్ లో అంతర్భాగమే' అంటూ ప్రకటించాడు. దీంతో కశ్మీర్ లో అనేక ప్రజాందోళనలు చెలరేగాయి. షేక్ అబ్దుల్లాను మొదట ప్రివెంటివ్ డిటెక్షన్ క్రింద అరెస్టు చేసి 12 సంల పాటు జైలు శిక్ష విధించారు. 1964 లో కొద్ది కాలం పాటు విడుదల అయ్యాక ఆయన మళ్ళీ 1965 లో భారత రక్షణ నిబంధనల కింద అరెస్ట్ అయ్యారు. 1971లో రాష్ట్ర భహిష్కరణ చేసారు. చివరికి 1975 ఫిబ్రవరి 24న షేక్ అబ్దుల్లాకు, ఇందిరాగాంధీకి మధ్య జరిగిన చర్చల్లో షేక్ అబ్దుల్లా ప్రజాభిప్రాయ సేకరణ డిమాండ్ ను ఉపసంహరించుకొంటానని ప్రకటించాడు. అయితే, జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కొనసాగించడానికి ఉభయులూ అంగీకరించారు. షేక్ అబ్దుల్లా అరెస్ట్ అయిన తరువాత ప్రధాని అయిన బక్షీ గులాం మహమద్ కూడా 1963 లో బర్తరఫ్ అయి అరెస్ట్ అయ్యాడు. తరువాత ఖ్వాజా సంసుద్దిన్ (12 అక్టోబర్ 1963 – 29 ఫిబ్రవరి 1964) ప్రధాని అయ్యాడు. తరువాత గులాం మొహమద్ సాదిక్ (29 ఫిబ్రవరి 1964 – 30 మార్చి 1965) ప్రధాని పదవిలో ఉన్నాడు. ఈయనే 30 మార్చి 1965 నుంచి 12 డిసెంబర్ 1971 వరకూ జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ఆ తరువాత సయ్యద్ మీర్ ఖాసిం 12 డిసెంబర్ 1971 నుంచి 25 ఫిబ్రవరి 1975 వరకూ ముఖ్యమంత్రి చేసాడు. తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చిన షేక్ అబ్దుల్లా మధ్యలో 105 రోజులు మినహా 8 సెప్టెంబర్ 1982 వంకూ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నాడు. ఆతరువాత ఆయన కొడుకు ఫరూక్ అబ్దుల్లా అధికారం (8 సెప్టెంబర్ 1982 2 జూలై 1984) లోకి వచ్చాడు. 1984లో ఫరూక్ అబ్దుల్లాను కూడా బర్తరఫ్ చేసి గులాం మహమద్ షా (2 జూలై 1984 6 మార్చ్ 1986) కి అధికారం అప్పగించారు. షాకూడా అధికారం పోగొట్టుకొన్న తరువాత రాజీవ్ గాంధీకి, ఫరూక్ అబ్దుల్లాకు మధ్య జరిగిన ఒప్పందం జరిగి కాంగ్రెస్(ఐ), నేషనల్ కాన్ఫరెన్స్ కూ పొత్తు కుదిరింది. దీంతో కాశ్మీర్ ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్ కు వ్యతిరేకంతో కశ్మీర్ లో ఎన్నికలను పెద్ద ఎత్తున బహిష్కరిస్తూ వస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 370 జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కల్పించే 'తాత్కాలిక నిబంధన' అయినందువలన రాజ్యాంగం ద్వారా ఇతర రాష్ట్రాలన్నింటికీ వర్తించే ఆర్టికల్స్ అన్నీ జమ్మూకశ్మీర్ కు వర్తించవని చెవుతుంది. రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, సమాచార అంశాలు మినహా, భారత్ పార్లమెంట్ చేసే ఏ చట్టాలనైనా జమ్మూ కాశ్మీర్ కు వర్తింప చేయాలంటే అందుకు పార్లమెంట్ ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆమోదాన్ని తీసుకోవాలి. అందుకే మిగతా భారతదేశంతో పోలిస్తే ఈ రాష్ట్రంలో పౌరులకు పౌరసత్వం, ఆస్తిపై యాజమాన్యం, ప్రాథమిక హక్కులు లాంటి ప్రత్యేక చట్టాలు ఉంటాయి. ఏ రాష్ట్రానికి లేని విధంగా ఇక్కడ సొంత రాజ్యాంగం, సొంత జెండా, సొంత శిక్షాస్మృతి ఉన్నాయి. ఇదీ ఆర్టికల్ 370 కథాకమామీషు.

అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్టికల్ ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరిలో లోక్ సభ ఎంపీ, నేషనల్ కాన్ఫరెన్స్ నేత మహమ్మద్ అక్బర్ లోన్ ప్రధాన పిటిషనర్. ఇతను 2018లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ లో 'పాకిస్తాన్ జిందాబాద్' అని నినదించిన వ్యక్తి. దాంతో అక్బర్ లోన్ భారత దేశ సార్వభౌమాధికారాన్ని అంగీకరించడంతో పాటు రాజ్యాంగం పట్ల విధేయతను చాటుతూ జమ్మూకాశ్మీర్ భారదేశంలో అంతర్భాగమేనని ఒప్పుకుంటూ బేషరతుగా ప్రమాణ పత్రం (అఫిడవిట్) దాఖలు చేయాల్సిందేనని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ ఆదేశించారు. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థిస్తూ ఇచ్చిన తుది తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం ఈ ఆర్టికల్ రద్దు ఎంతవరకు సమంజసమో స్పష్టం చేస్తూ కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఆరోజుల్లో ఉన్న కొన్ని ప్రత్యేక పరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకు రావాల్సి వచ్చింది. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. 1957లోనే జమ్మూకశ్మీర్ రాజ్యాంగ పరిషత్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో... ఆర్టికల్ 370లో ఇచ్చిన వివరణ ప్రకారం రాజ్యాంగ పరిషత్ మనుగడలో లేదు కాబట్టి ఈ అధికారణాన్ని ఎవరూ రద్దు చేయలేరంటూ పిటీషనర్లు చేసిన వాదనతో ఏకీభవిస్తే... ఆర్టికల్ 370(3) వృథా అవుతుంది. అది దాని తాత్కాలిక ధర్మాన్ని కోల్పోతుంది అంటూ తీర్పులో పేర్కొంది. మొత్తానికి సుదీర్ఘ విచారణ తరువాత ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఇప్పుడు ఈ ఆర్టికల్ 370 రద్దు వలన జమ్ము కశ్మీర్ ప్రాంత ప్రజల జీవితాలు ఎంతవరకు మెరుగుపడతాయో చర్చిద్దాం.



దేశంలోని మిగతా దేశ ప్రజల్లా జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజలు హక్కులూ, అభివృద్ధికి ఎప్పుడూ నోచుకోలేదనేది, దీనికి ఆర్టికల్ 370 అనేది వారికి గుదిబండలా మారిందనేది సుస్పష్టం. ఇప్పుడు ఈ ఆర్టికల్ రద్దు కావడం వలన ఆ ప్రాంతంలో పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయి. 1947 నుండి 2018 వరకు జమ్మూకశ్మీర్లో కేవలం రూ.14 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కానీ ఎప్పుడైతే 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్టికల్ ను తొలగించారో కేవలం మూడేళ్ళలో అంటే 2022 నాటికి రూ.81,590 కోట్ల పెట్టుబడులు రావడమే దీనికి నిదర్శనం. దాంతో పాటు శాంతిభద్రతలు మెరుగు కావడంతో టూరిస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. స్థానికుల ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి. అదేవిధంగా ఆర్టికల్ 370 కారణంగా ఆ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఉండవు. ఇప్పుడు ఆ వర్గాలు కూడా మిగతా దేశ ప్రజలలానే రిజర్వేషన్ సౌకర్యాలు పొందగలుగుతారు. ఈ ఆర్టికల్ కారణంగా జమ్మూకశ్మీర్ కు చెందిన మహిళ ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆమె ఆస్తి హక్కు కోల్పోతుంది.అదేవిధంగా ఇతర ప్రాంత వాసులు ఎవరూ జమ్మూకశ్మీర్ లో స్థలాలు కొనుగోలు చేయడానికి వీలులేదు. ఇప్పుడు ఆ సమస్యలు ఉత్పన్నం కావు. మహిళల పట్ల ఉన్న అసమానతలు కూడా తొలగుతాయి. 1947లో జమ్మూకశ్మీర్ ప్రాంతానికి శరణార్థులుగా వచ్చిన వారికి లోక్ సభకు ఓటు వేసే హక్కు కల్పించారు గానీ, అసెంబ్లీకి ఓటు వేసే అవకాశం వారికి లేదు. ఇవన్నీఇప్పుడు ఈ ఆర్టికల్ రద్దుతో పోతాయి. ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జమ్మూకశ్మీర్ లో పారిశుద్ధ్య పనులకు పంజాబ్ ప్రాంతం నుండి వచ్చిన వారికి పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్ లలో పారిశుధ్య కార్మికులుగా నమోదు చేశారు. అంటే ఎంత ఉన్నత చదువులు చదివినా వారు కేవలం జమ్మూ క్శ్మీర్లో పారిశుధ్య పనులు మాత్రమే చేయాలి. ఇప్పుడు ఆర్టికల్ 370 రద్దు వలన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం, రిజర్వేషన్ సౌకర్యాలు అనుభవించడం లాంటి వాటికి అవకాశం దొరుకుతుంది. ఇదే సందర్భంలో ఇప్పుడు ప్రభుత్వాలపై కూడా మరిన్ని బాధ్యతలు పెరిగాయి. ఇప్పటివరకూ ఈ చట్టాలూ, ఆర్టికల్స్ వలన నష్టపోయిన స్థానిక ప్రజల ఉన్నతిపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా వారిని అభివృద్ధిలో భాగస్వాములు చేయాలి. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ ఇచ్చిన తీర్పులో జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ గారు చెప్పినట్టు... ఒక తరం పూర్తిగా పరాధీనానికి లోనయ్యింది. యువత అటువంటి భావనలోకి వెళ్లకుండా ఉండడానికి వారిని తిరిగి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యులుగా చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ఏర్పడితేనే అది సాధ్యం. జమ్ము కశ్మీర్ లో కనీసం 1980 నుంచి జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రత్యేక కమిటీని నియమించాలని ఈ విషయంలో పరిస్థితిని చక్కదిద్దడానికి తగు చర్యలు తీసుకోవాలని, ఇది నిర్ణీత వ్యవధిలో జరగాలని జస్టిస్ కౌల్ చేసిన సిఫారసు అభినందనీయం. కశ్మీరీల సమస్యల పరిష్కారానికి, వారి స్థానిక స్వయంపాలన ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు పాలకులు చొరవ చూపాలి. స్వల్పకాల ఎన్నికల ప్రయోజనాలు, మూస, పిడివాద ధోరణులతో ఆధిపత్య, కేంద్రీకృత రాజకీయాలను దూరం పెట్టాలి. అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, మతచాందసాన్ని కట్టడి చేయడంతోనే కాశ్మీర్ లో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారమవుతాయని పాలకులు గ్రహించాలి. చరిత్రకు సరైన పక్షాన నిలవాలంటే... ఇటువంటి సంస్కరణల కోసం కేంద్ర ప్రభుత్వంతో సహా రాజకీయ వ్యవస్థ, పౌర సమాజం, మీడియా 'చేతల్లో' స్పందించాలి.

## జ్యోతిషంలో నిజమెంతో తెలిసింది గదా!

వీళ్ళంతా మోసగాళ్లు.వీళ్లకి ఎవుడు బుద్ధి వస్తుందో ??వీళ్ళకంటే సోదెమ్మలు నయం ఏమో !వృత్తులుమార్చుకొని సమాజ ఉత్పత్తిలో భాగమైతే మంచిది.తెలంగాణ ఎన్నికల తేదీలు మొదలుపెట్టిన తరువాత ఎంతోమంది జాతకాలరాయుళ్లు వారివారి జాతకవిద్యను , ఎక్కడవెనకపడి పోతామోననుకొని పోటీపడి ప్రదర్శించటం మొదలుపెట్టారు.అందరు కెసిఆర్ ముఖ్యమంత్రి ఖాయం అనిచెప్పినవారే.ఒకడైతె ఆరునూరైనా , నూరు అయినా కెసిఆర్ ముఖ్యమంత్రేనని ధంకాకొట్టి చెప్పాడు.వీరంతా భారీ సంభావనలువుచ్చు కొని ఉంటారు.ఇందంతా అందుకోసమేకదా !వేణుస్వామి అనే మాయగాడు కెసిఆర్ ముఖ్యమంత్రి కాకపొతే జాతకాలు చెప్పటం మానేస్తాననిచెప్పాడు. చీమంత నిజాయతీ ఉన్నా ఆపనిచేస్తే జనాన్ని ఈపిచ్చినుండి కాపాడినవాడౌతాడు . ఇక కెసిఆర్ తనుమూడోసారి ముఖ్యమంత్రి కావాలని స్వరూపానందచేత రాజసూయయాగం ,రాజశ్యామలయగం ,చండీయాగం ,ఆయాగం ఈయాగం అంటు కోట్లాది రూపాయల ప్రజాదనం తగలేశాడు. కొట్లాదిరూపాయల విలువచెసే భూమిని ఈ స్వరూపానందకు ఎకరా రుపాయకు ఇచ్చాడు . క్రొత్రపభుత్వం ఆజీవోను రద్దుపరచి ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకోవాలి . ఇక చినజియ్యరు చేత యాదాద్రి నిర్మించి వెలకోట్ల రూపాయాలను తగలేశాడు. యాగఫలాలు ఎమైనాయి ? ప్రజాబలం ముందు నావరూపాలు లేకుండాపోయాయి. ప్రజలు అలోచించండి. ఇలాంటిదొంగలచేత మోసపోకండి.

నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కాంగ్రెస్ హామీలు పూర్తి స్థాయిలో అమలయ్యేనా?

**● ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ అందుబాటులో వస్తుందా ? ● ఉన్నత స్థాయి ప్రమాణాల స్థాయిలో విద్యార్థులకు విద్య ● ఇప్పటికే రాష్ట్రంలో మూతపడ్డ 6000 స్కూళ్లు ● అనేక విప్లవాత్మక నిర్ణయాలతో మార్పులకు అవకాశం ● కేజీ టు పీజీ విద్య పై నిర్లక్ష్యమే బిఆర్ఎస్ కొంపముంచింది**

అశోక్ ధనావత్
984900028

(నిన్నటి సంచిక తరువాయి)

మండలాలలో ఈ స్కూల్స్ కట్టడాల గురించి ఓసారి ఆలోచిస్తే మనకి ఏం అర్థం అవుతుంది అంటే, తెలంగాణ రాష్ట్ర సమితి (భారత రాష్ట్ర సమితి) వారి 2014 ఎన్నికల హామీలలో భాగంగా కేజీ టు పీజీ ఉచిత విద్య ప్రతి మండల పరిధిలో అందిస్తామని చెప్పారు అయితే దానిని ఆచరణలో పెట్టక తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వైఫల్యం చెందిన విషయం మనకు తెలిసిందే. అయితే ఆ మాదిరిగానే ఈ మండల స్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ని ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కనిపిస్తుంది ఏది ఏమైనా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలనుకునే ఆలోచన మంచిది, అయితే దానిని ఆచరణలో సాధ్యం చేయడానికి ఎటువంటి మార్గదర్శకాలు ఇప్పటికైతే అందుబాటులో లేవు. అయితే నిజంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ పనిని చేయాలనుకుంటే దీని గురించి ఇప్పటి నుంచే ఆలోచన చేయడం మొదలుపెట్టాలి కేవలం ఆలోచన పెడితే కూడా సరిపోదు ఆచరణలో తీసుకురావాలి అంటే ఇప్పటి నుంచే పైలెట్ ప్రాజెక్టు కనీసం మొదలుపెట్టాలి అంటే మొదటిగా ప్రతి జిల్లాలో ఎక్కడెక్కడ ఈ స్కూల్స్ ని ప్రయోగాత్మకంగా తీసుకొనిరావాలనుకుంటున్నారో ఆ మండలాలను యుద్ధ ప్రాతిపాదికన మొదలు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, నిజానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హామీని అమలు చేయాలంటే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మొదలు పెట్టాల్సి వస్తుంది అనగా జూన్ లేదా జూలై నెలలో విద్యా సంవత్సరం మొదలు అవుతుంది అందుకుగాను కనీసం ఇప్పటినుంచి మొదలు పెడితే ఏ ఏ ప్రాంతాలలో ప్రయోగత్మకంగా ఈ పాఠశాలలను మొదలు పెట్టవచ్చు అనేది ప్రభుత్వం వద్ద ఓ ప్రణాళిక ఉంటుంది. వచ్చే 2024-25 విద్యా సంవత్సరం అంటే జూన్ లేదా జూలై అనుకున్న ప్రభుత్వానికి కనీస ఆరు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈ సమయంలో ఏ ఏ మండలాలలో ఈ పాఠశాలను మొదటి విడతగా నిర్మించాలో అనేది గుర్తించాలి అంతేకాకుండా పాఠశాల కట్టడానికి ప్రదేశాన్ని కూడా నిర్ణయించాలి, దీనితోపాటు టెండర్లను పిడవడం దాని గురించి పూర్తి



మార్గదేశాలు జారీ చేయడం, అనేది జరగాలి. ఇంకా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను నిర్మిస్తాం అంటున్నారు కాబట్టి ఇక్కడ ఎటువంటి సౌకర్యాలు ఉంటాయి, అనేవి ఈ ప్రభుత్వ మార్గదేశాలలో విద్యశాఖ పూర్తిగా పొందుపరచాలి, ఇంకా మండల పరిధిలో కేవలం ఒకటే పాఠశాల కాబట్టి ఈ పాఠశాలలో ప్రవేశం పొందాలంటే ఎటువంటి అర్హతలు ఉండాలి, అనేది కూడా ఆ మండలాల్లో ఉన్న విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులను తెలియజేయాలి ఇంతే కాకుండా, వీటితో పాటు ప్రధానంగా ఉపాధ్యాయులు వారిని ఏ ఏ ప్రాతిపాదికన వృత్తిలో చేర్చుకుంటారు అంతర్జాతీయ ప్రమాణాలు అంటున్నాము కాబట్టి మంచి అర్హత ఉన్న మరియు ట్రైన్ చేయబడిన టీచర్స్, ఇంకా ఇతర సిబ్బందిని కూడా భర్తీ చేయవలసి ఉంటుంది. దీనితోపాటు అనేక పాలనాపరమైన సమస్యలను కూడా అధికమించవలసి ఉంటుంది, అయితే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉండి చెయ్యాలి అనుకుంటే ఆ పనిని చేయడం అంత కష్టమేమీ కాదు. అయితే ఇది ఇప్పటి నుంచి మొదలు పెట్టకపోతే సమస్య ఎక్కడ వస్తుందంటే 2024- 25 విద్యా సంవత్సరానికి ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకొని రాలేము అయితే దానిని మరింత నిర్లక్ష్యం చేయడం ఈ ప్రతిష్టాత్మకమైన కాంగ్రెస్ పార్టీ హామీ కేవలం కనీసం 2024- 25 లో ప్రాథమిక పాలనాపరమైన పనులు మొదలు పెడితే అది 2025-26 విద్యాసంవత్సరానికి అక్కడక్కడైనా కొన్ని మండలాలలో విద్యార్థులకు అందుబాటులో వచ్చే అవకాశం ఉంటుంది. దీని వాళ్ళ అప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తవుతుంది. అయితే ఇది ఎలా ముందుకు సాగుతుంది అనేది కాలమే చెబుతుంది అయితే ఇప్పుడున్న ప్రస్తుత సమస్యలతో పోల్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఈ సమస్య పెద్ద సమస్యగా అనిపించకపోవచ్చు, కానీ ప్రస్తుతానికి తెలంగాణలో ఉన్న నిరుద్యోగ సమస్య ప్రత్యేకంగా డీఎస్సీ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలతో పాటు, కొత్తగా ఈ పాఠశాలల్లో కూడా కొంతమేరకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించవచ్చు అంతేకాకుండా కేజీ టు పీజీ విద్య అని చెప్పి అమలు చేయలేకపోయినా టిఆర్ఎస్ పార్టీ, మరియు ఇప్పుడు అదే మాదిరిగా తీసుకువచ్చిన మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని తీసుకువచ్చిన కాంగ్రెస్ కూడా దీనిని టిఆర్ఎస్ కేజీ టు పీజీ విద్యను అమలు చేయనట్టు చేస్తే? కాస్తో కూస్తో కొంత మెరుకైన విద్యారంగం బాగుపడుతుంది అని ఆశించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మరియు తెలంగాణ సమాజానికి దీని నిర్లక్ష్యం చేయడం వల్ల వారిని మోసం చేసినట్టే అవుతుంది. అందుకే యుద్ధ ప్రాతిపాదికన ఇప్పటి నుంచే మొదలు పెడితే ఎంతో కొంత విద్యను పటిష్టం చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు లేకుండా ఎంతో నిరోత్సాహంగా ఉన్న అర్హులైన ఉపాధ్యాయ నిరుద్యోగ యువతకు కొన్ని ఉద్యోగాలు కల్పించినట్టు కూడా అవుతుంది. చివరిగా మొన్ననే ఏర్పడిన ప్రభుత్వానికి ఇప్పుడు అయితే విద్యా శాఖకు మంత్రి కేటాయించడం జరగలేదు, ఇంకో కొన్ని రోజుల్లో అది ఎలాగో జరిగిపోతుంది. ఇప్పటికీ ఏ విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తారో చెప్పలేము కానీ, అతి త్వరలో అమలు మరియు ఆచరణ దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.

# భారీ నష్టాల నుంచి కోలుకున్న మార్కెట్లు

● లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ క్లోజ్ ● 34 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ ● నిఫ్టీ 20 పాయింట్లు వృద్ధి ● నిఫ్టీ మిడ్ క్యాప్ లాభం 392 పాయింట్లు




ముంబయి : బుధవారం ఉదయం నష్టాలతో ప్రారంభమై భారీ క్షీణతను నమోదు చేసిన సూచీలు ఇంట్రాడేలో తిరిగి కోలుకున్నాయి. ఈ క్రమంలో చివరికి స్వల్ప లాభాలతో ముగిసి ఇన్వెస్టర్లకు ఊరట కలిగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 34 పాయింట్ల లాభంతో ఉండగా, మరొక కీలక సూచీ నిఫ్టీ 20 పాయింట్ల మేర లాభంతో తన ప్రయాణం ముగించింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ స్వల్పంగా 5 పాయింట్ల నష్టంతో ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ మాత్రం అత్యధికంగా 392 పాయింట్ల మేర లాభంతో తన ప్రయాణం ముగించింది. ఈ క్రమంలో ఆటో, పవర్, ఫార్మా రియల్టీ రంగాలు లాభాల ర్యాలీని కొనసాగించాయి. ఎన్ఎస్ఇలో ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, హీరో మోటార్స్, పవర్ గ్రిడ్, ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టి, హిందాల్కో, సిప్లా, సన్ ఫార్మా, బజాజ్ ఆటో, ఎస్బీఐ, అదానీ ఎంటర్ప్రైజెస్, టాటా స్టీల్, టైటాన్, డాక్టర్ రెడ్డీస్, టాటా కన్జూమర్, టాటా మోటార్స్, మారుతీ, ఐటీసీతమ ప్రయాణం ముగించాయి.

# ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్



ముంబై : ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ (కంపెనీ), డిసెంబర్ 18, 2023 సోమవారం నాడు ఈక్విటీ షేర్ల ముఖ విలువ 10 యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్ను ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శుక్రవారం, డిసెంబర్ 15, 2023. ఆఫర్ సబ్స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 18, 2023 సోమవారం తెరవబడుతుంది మరియు డిసెంబర్ 20, 2023 బుధవారం ముగుస్తుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్కి ఛ 277 నుండి ఛ 291 వరకు నిర్ణయించబడింది. కనిష్టంగా 51 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 51 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. కంపెనీ మొత్తం ఆఫర్ పరిమాణం ఛ 9,600 మిలియన్లకు (960 కోట్లు) ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని యోచిస్తోంది. మొత్తం ఆఫర్ పరిమాణంలో ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ ఛ 7,600 మిలియన్లు (760 కోట్లు) మరియు ఈక్విటీ షేర్లను విక్రయించే షేర్హోల్డర్లు ఛ 2,000 మిలియన్ (ఛ 200 కోట్లు) వరకు అందించబడతాయి. భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి కంపెనీ తన మూలధన స్థావరాన్ని పెంచుకోవడానికి తాజా ఇష్యూ నుండి వచ్చే నికర ఆదాయాన్ని ఉపయోగించుకోవాలని ప్రతిపాదిస్తోంది. అమ్మకానికి ఆఫర్లో థామస్ జాన్ ముత్తూట్ మొత్తం ఛ 163.63 మిలియన్లు ( 16.36 కోట్లు), థామస్ ముత్తూట్ ద్వారా ఛ 163.84 మిలియన్లు (ఛ 16.38 కోట్లు), థామస్ జార్జ్ ముత్తూట్ మొత్తం ఛ 163. 61 మిలియన్లు ( 163. 61 మిలియన్లు) ఈక్విటీ షేర్లు ఉన్నాయి.

16.36 కోట్లు), ప్రీతీ జాన్ ముత్తూట్ ద్వారా ఛ 337.39 మిలి యన్లకు (ఛ 33.74 కోట్లు), రెమ్మీ థామస్ ద్వారా ఛ 333. 87 మిలియన్లకు (ఛ 33.39 కోట్లు), నీనా జార్జ్ ద్వారా ఛ 337.66 మిలియన్లకు (ఛ 33 ప్రోమో కోటీ) గ్రేట ర్ పసిఫిక్ క్యాపిటల్ డబ్ల్యూఐవి లి. ద్వారా మొత్తం ఛ 500 మిలియన్లకు (ఛ 50 కోట్లు) (ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్హోల్డర్స్) ద్వారా అమ్మకం షేర్హోల్డర్లు. ఈక్విటీ షేర్లు డిసెంబరు 11, 2023 నాటి రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడుతున్నాయి, మహారాష్ట్రలోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ముంబైలో దాఖలు చేయబడ్డాయి.రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లు బిఎస్ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి స్టాక్ ఎక్స్ఛేంజ్లలో జాబితా చేయబడాలని ప్రతిపాదించబడ్డాయి. ఆఫర్ ప్రయోజనాల కోసం, బిఎస్ఈ నియోగిత స్టాక్ ఎక్స్ఛేంజ్.

నికర ఆఫర్లో 15% కంటే తక్కువ కాకుండా నాన్-ఇన్స్టిట్యూషనల్ బిడ్డర్లకు కేటాయించడం కోసం అందుబాటులో ఉంటుంది, అందులో (ఎ) అటువంటి భాగంలో మూడింట ఒక వంతు అప్లికేషన్ పరిమాణం ఛ200,000 కంటే ఎక్కువ మరియు ఛ గరిష్టంగా ఉన్న దరఖాస్తుదారుల కోసం రిజర్వ్ చేయబడుతుంది. 1,000,000; మరియు (బి) అటువంటి భాగంలో మూడింట రెండు వంతుల దరఖాస్తు పరిమాణం ఛ1,000,000 కంటే ఎక్కువ ఉన్న దరఖాస్తుదారుల కోసం రిజర్వ్ చేయబడుతుంది, అటువంటి ఉప-కేటగిరీలలో ఏదైనా సబ్స్క్రయిబ్ చేయని భాగం కాని ఇతర ఉప-కేటగిరీలోని దరఖాస్తుదారులకు కేటాయించబడవచ్చు. సంస్థాగత బిడ్డర్లు మరియు నికర ఆఫర్లో 35% కంటే తక్కువ కాకుండా కేటాయింపు కోసం అందుబాటులో ఉంటుంది




## నుసుక్ కట్టింగ్-ఎడ్జ్ సేవలు

మొదటి భారతీయ రోడ్షో స్ట్రీమ్లైన్డ్ ఉమ్రా అనుభవం కోసం కట్టింగ్-ఎడ్జ్ సేవలను నుసుక్ ఆవిష్కరించింది, భారతీయ సందర్శకులకు ఉమ్రా అనుభవాన్ని మెరుగుపరచడానికి ప్రైవేట్ రంగాన్ని శక్తివంతం చేయడం, దీని లక్ష్యం. రోడ్షో వివిధ సవాళ్లను పరిష్కరించడానికి అధికారులతో నిమగ్నమై ఉండటంపై దృష్టి సారించింది మరియు భారతదేశం మరియు సౌదీలోని ప్రముఖ ట్రావెల్ మరియు ఉమ్రా కంపెనీలతో సహకార స్థాయిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అదనంగా, రోడ్షో ఆకర్షణీయమైన వాణిజ్య అవకాశాలను అన్వేషించింది మరియు సౌదీ విజన్ 2030 యొక్క లక్ష్యాలకు అనుగుణంగా యాత్రికులకు అతుకులు లేని ఉమ్రా అనుభవాన్ని అందించడానికి ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహకాలను అందించింది.

## గేమ్స్247 ఆన్లైన్ గేమింగ్ సెక్టార్లో ఆవిష్కరణ

భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ స్కిల్ గేమింగ్ కంపెనీ గేమ్స్247, ఈరోజు తన కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించింది, ఇది కంపెనీ 17 సంవత్సరాల ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కొత్త విజువల్ ఐడెంటిటీ అనేది సైన్స్ మరియు ఎంటర్టైన్మెంట్ యొక్క అతుకులు లేని ఏకీకరణకు సంస్థ యొక్క నిబద్ధతకు నిదర్శనం. 'సైన్స్ ఆఫ్ గేమింగ్' యొక్క ఆపరేటింగ్ ఎథోస్ ద్వారా మార్గనిర్దేశం చేయబడి, ఈ పరివర్తనాత్మక ఆవిష్కరణ శాస్త్రీయ సూత్రాలలో పాతుకుపోయిన అద్భుతమైన గేమ్ ప్లే అనుభవాలను అందించడంలోగేమ్స్247, తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించిన సందర్భంగా గేమ్స్247, సహ వ్యవస్థాపకుడు మరియు సహ-సిఈఓ భవిన్ పాండ్యా మాట్లాడుతూ, గేమ్స్247, శాస్త్రీయ మనస్తత్వం, వినియోగదారు-కేంద్రీకృతతపై మా దృష్టి మరియు మా దృష్టికి అచంచలమైన అంకితభావంతో మా మార్గం రూపొందించబడింది. ఈ శాస్త్రీయ విధానాన్ని హృదయపూర్వకంగా స్వీకరించే అద్భుతమైన బృందాలు. మా తాజా బ్రాండ్ గుర్తింపు కేవలం దృశ్యమాన మార్పుకు మించినది; ఇది ఈ ప్రధాన సూత్రాల పట్ల మా ప్రగాఢమైన ఉత్సాహం మరియు ఆన్లైన్ గేమింగ్ సెక్టార్లో నిరంతర పురోగతికి ప్రతిబింబంగా నిలుస్తుంది. అని వివరించారు.

# స్మార్ట్ ఫోన్ విడుదల చేసిన ఐక్యూ




సూపర్ కంప్యూటర్ చిప్ క్యూ1 - ఐక్యూ 12 తో స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 స్మార్ట్ ఫోన్ ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఐక్యూ 12 బిఎమ్ డబ్ల్యూ ఎమ్ మోటార్ స్పోర్ట్ నుండి స్ఫూర్తి పొంది సాటిలేని మరియు అద్భుతమైన ఫ్లాగ్ షిప్ అనుభవాన్ని అందిస్తుంది. ఐక్యూ 12 టాప్-టైర్ మెటీరియల్స్ ఉపయోగించి అధునాతన డిజైన్ తో అత్యాధునిక పనితీరును కలిగి ఉంది. హైడెఫినిషన్ 144 హెర్ట్జ అమోఎల్ఈడీ డిస్ప్లే, 50 ఎంపీ + 50 ఎంపీ + 64 ఎంపీ ట్రిపుల్ రియర్ కెమెరా సిస్టమ్, స్మార్ట్ ఫోన్ భారతదేశపు మొట్టమొదటి 3000 అంగుళాల పీక్ బ్రైట్నెస్ డిస్ప్లే, ఇమ్మర్సివ్ గేమింగ్ ఫీచర్లు, మొబైల్ గేమింగ్ అనుభవం యొక్క ప్రమాణాలను పెంచుతాయి.. 12జిబి+256 జిబికి రూ.52,999 (ధర: రూ. 49,999) మరియు 16జిబి+256ఇబి వేరియంట్ కోసం రూ.57,999 (ధర: రూ. 54,999) ధర. ప్రాధాన్యతా పాస్ వినియోగదారులు తమ ఐక్యూ 12 కొనుగోలును డిసెంబర్ 13 నుండి ప్రత్యేకంగా పూర్తి చేయవచ్చు, అంటే సేల్ లైవ్కి 24 గంటల ముందు. ఐక్యూ 12 డిసెంబర్ 14, 2023 నుండి ఐక్యూ ఓఓ ఈ - స్టోర్స్ మరియు అమెజాన్.ఇన్లో మధ్యాహ్నం 12 గం. నుండి లెజెండ్ మరియు ఆల్ఫా అనే రెండు రంగు ఎంపికలలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది.

# గృహోపకరణాలలో ఆధునిక శ్రేణిని ఆవిష్కరించిన సూర్య రోష్ని




లైటింగ్, ఫ్యాన్స్, ఎలక్ట్రిక్ వాటర్ హీటర్స్, గృహోపకరణాలు, స్టీల్ పైప్స్ మరియు పీవీసీ పైప్స్ కోసం భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన మరియు నమ్మకమైన బ్రాండ్స్ లో ఒకటైన సూర్య రోష్ని తమ కార్యకలాపాల 50వ సంవత్సరంలో ఉంది. భారతదేశంలో లైటింగ్ ఉత్పత్తులలో అతి పెద్ద బ్రాండెడ్ తయారీదారుగా, పరిశ్రమ ప్రామాణాన్ని నెలకొల్పడానికి పురోగతి సాధిస్తోంది. దీర్ఘకాల జీవితం గల వినియోగదారు ఉత్పత్తుల మార్కెట్ ను పునర్నిర్వచిస్తూ, సూర్య వేరొక శ్రేణి ఉపకరణాలు మరియు బీఈఈ రేట్ గల సీలింగ్ ఫ్యాన్స్ ను తమ రాబోయే మార్కెట్ ప్రమేయాల సీరీస్ లో దేశంలో ఆవిష్కరించనుంది. సామర్థ్యం మరియు సొగసుదనాన్ని నిర్వచించే ఫ్యాన్స్: నేటి వినియోగదారు యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న అభిలాషలకు సేవలు అందించడానికి, సూర్య బీఈఈ స్టార్ లేబుల్ గల సీలింగ్ ఫ్యాన్స్ ను ఆవిష్కరించింది. ఇవి ఇంటి అలంకరణను మెరుగుపరచడమే కాకుండా, ప్రతి సంవత్సరం, ప్రతి ఫ్యాన్★ కు రూ.1000-రూ.1800/- ఆదా చేస్తుంది. 5 స్టార్ పెటల్ సీ ఫ్యాన్: వినూత్నమైన ఇండక్షన్ మోటార్ తో, 34 వాట్స్ శక్తి వినియోగంతో మొదటి సారి 5-స్టార్ బీఈఈ రేట్ గల ఫ్యాన్, తప్పనిసరిగా ఆ స్థలంలో విజేతగా నిలుస్తుంది. సొగసైన డిజైన్, విశాలమైన బ్లేడ్స్ మరియు ప్రీమియం మెటాలిక్ పెయింట్ ఇంటి అంతర్భాగానికి అందం చేకూరుస్తాయి. జ్యువెల్ బీఎల్డీసీ ఫ్యాన్: డెకొరేటివ్ ఫ్యాన్స్ శ్రేణిలో మరొక 5స్టార్ బీఎల్డీసీ, కేవలం 30 ని మాత్రమే వినియోగిస్తుంది మరియు తన విశాలమైన బ్లేడ్స్ తో విలక్షణంగా ఉండి, ఒక మూల నుండి మరొక మూలకు గాలిని పంపిణీ చేస్తుంది. క్యుబిక్స్ వాటర్ హీటర్: ఆధునిక దీర్ఘచతురస్రాకార డిజైన్, ష్వర్ల్ ఫ్లో టెక్నాలజీ, శక్తి సమర్థవంతమైన భాగాల ఫీచర్స్ తో ఇది 5 స్టార్ బీఈఈ రేటింగ్ ను కలిగి ఉంది. ఈ సందర్భంగా, జితేంద్ర అగర్వాల్, సీఈఓ - లైటింగ్ మరియు కంజ్యూమర్ డ్యూరబుల్స్, సూర్య రోష్ని మాట్లాడుతూ - నేను సూర్య యొక్క సాటిలేని టీమ్ ను ప్రశంశించాను. వారి నిరంతర ప్రయత్నాలు, అంకిత భావం మరియు ఆవిష్కరణలు ఉపకరణాల శ్రేణికి జీవితాన్ని తెచ్చాయి మరియు నేటి వినియోగదారు అభిలాషలను పరిష్కరిస్తున్నాయి. మా వినియోగదారు యొక్క ఎప్పటికీ పెరుగుతున్న అవసరాలు మరియు ప్రాధాన్యతలను తీర్చడానికి, తమ కీలకమైన నాణ్యత, నమ్మకం మరియు సాంకేతికత యొక్క స్తంభాలు పై కొత్త ఉత్పత్తుల పరిచయాన్ని సూర్య కొనసాగిస్తుంది. అన్నారు.

## కాంట్రాక్ట్ వ్యవసాయం వ్యాపారంలోకి

# ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

Franklin Industries Limited

కంపెనీ బోర్డులు రూ. ముఖ విలువ కలిగిన 1 ఈక్విటీ షేరును సబ్-డివిజన్ చేయాలని సిఫార్సు చేశాయి. ఒక్కొక్కటి 10 రూపాయలు వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో నిమగ్నమై ఉన్న గుజరాత్ ఆధారిత ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ( - 540190) తన వ్యాపార కార్యకలాపాలను కాంట్రాక్ట్ వ్యవసాయం వ్యాపారం యొక్క డొమైన్లో విస్తరించడానికి తన వ్యూహాత్మక చొరవను ప్రకటించింది. కంపెనీ పనితీరును పెంపొందించడానికి మరియు స్థిరమైన వృద్ధిని నడపడానికి దాని నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోబడింది. కంపెనీ అంచనా ప్రకారం, వ్యూహాత్మక విస్తరణ మా మార్కెట్ స్థితిని బలోపేతం చేయడమే కాకుండా వృద్ధి మరియు లాభదాయకత కోసం కొత్త మార్గాలను సృష్టించడం ద్వారా మా వాటాదారులకు విలువను జోడిస్తుంది. నవంబర్ 27న జరిగిన బోర్డు మీటింగ్లో కంపెనీ రూ. ముఖ విలువ కలిగిన 1 (ఒకటి) ఈక్విటీ షేర్ని సబ్-డివిజన్ని సిఫార్సు చేసింది. 10 ఒక్కొక్కటి రూ. 1 ఈక్విటీ షేర్లలో పూర్తిగా చెల్లించబడుతుంది. 1 ప్రతి ఒక్కటి పూర్తిగా చెల్లించబడింది, ఫలితంగా రూ. 10 ఈక్విటీ షేర్లు రూ. 1 ప్రతి ఒక్కటి పూర్తిగా చెల్లించబడింది, తద్వారా తదుపరి అదనపు సాధారణ సాధారణ సమావేశంలో సభ్యుల ఆమోదానికి లోబడి చెల్లించిన మూలధనాన్ని అలాగే ఉంచుతుంది. 2023 డిసెంబర్ 28 నాటికి కంపెనీ అదనపు సాధారణ సాధారణ సమావేశాన్ని నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది.

# అన్రిట్సుతో వి భాగస్వామ్యం

భారతదేశంలోని ప్రముఖ టెలికాం ఆపరేటర్, వి , భారతదేశంలోని వాయిస్ ఓవర్ లో వినియోగదారులకు సమగ్రమైన రీతిలో మెరుగైన కాలింగ్ అనుభవాన్ని అందించడానికి అన్రిట్సుతో భాగ స్వామ్యం చేసుకుంది. అద్భుతమైన కస్టమర్ అనుభవాన్ని నిర్ధారించడానికి అధిక-నాణ్యత వాయిస్ సేవను నిర్వహించడం చాలా ముఖ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని, అన్రిట్సు వాయిస్ ఓవ పర్యవేక్షణ పరిష్కారాన్ని వి అమలు చేసింది. వి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జగ్బీర్ సింగ్ మాట్లాడుతూ, మా వాయిస్ ఓవసేవల్లోని రియల్-టైమ్ అనోమాలి డిటెక్షన్ కస్టమర్-ప్రభావిత సమస్యలను ముందుగానే గుర్తించడానికి, వేరు చేయడానికి మరియు నిర్ధారించడానికి మాకు అనుమతిస్తుంది. ఈ పరిష్కారాన్ని మా కార్యకలాపాల బృందం విస్తృతంగా స్వీకరించింది మరియు మా కస్టమర్ల వాయిస్ ఓవ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరిచింది. అన్రిట్సు తో భాగస్వామ్యం మా సబ్స్క్రైబర్లకు అసాధారణమైన ప్రయోజనాలను అందించింది మరియు అంతర్జాతీయ రోమింగ్ వంటి ఇతర సేవలను మెరుగుపరచడానికి మేము విజయవంతమైన విధానాన్ని విస్తరిస్తాము అని అన్నారు. . మా మార్కెట్-లీడింగ్ ఎంఎల్-ఆధారిత సొల్యూషన్ క్లోజ్డ్-లూప్ ఆటోమేషన్ను ప్రభావితం చేస్తుంది మరియు విఐఎల్ వ్యాపార లక్ష్యాలకు అనుగుణంగా సమగ్రమైన వాయిస్ ఓవ విజువలైజేషన్ను అందిస్తుంది, అని అన్రిట్సు సర్వీస్ అష్యూరెన్స్ సీఈఓ రాల్ఫ్ ఐడింగ్ అన్నారు.

# ఎక్స్కాన్ 2023లో కమిన్స్ గ్రూప్ ప్రదర్శన



బెంగుళూరు : దేశంలోని ప్రముఖ పవర్ సొల్యూషన్స్ టెక్నాలజీ ప్రొవైడర్లలో ఒకటైన కమిన్స్ గ్రూప్ ఇన్ ఇండియా (కమిన్స్), దాని మేక్ ఇన్ ఇండియా, తదుపరి తరం ఇంధనం-అజ్ఞేయ, స్థిరమైన మరియు బలమైన ఇంజిన్ సొల్యూషన్లను సిఐఐ ఎక్స్కాన్ 2023 వద్ద, బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ వద్ద.-హైవే నిర్మాణ కార్యకలాపాలు, ప్రదర్శించనుంది. దేశంలో నిర్మాణ పరిశ్రమ యొక్క పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి, కమిన్స్ రెండు కొత్త, ఇంధన-సమర్థవంతమైన మరియు తక్కువ-ఉద్గార ఇంజిన్లను అందిస్తోంది - లెజెండ్ ఎల్10 మరియు ఎం15 ఇంధన-అజ్ఞేయ వాస్తుశిల్పంపై అభివృద్ధి చేయబడింది. కంపెనీ తన ఇంధన-అజ్ఞేయ ప్లాట్ఫారమ్లో భాగంగా హైడ్రోజన్ ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ ని కూడా ప్రదర్శిస్తుంది. సిఐఐ ఎక్స్కాన్ 2023లో కమిన్స్ భాగస్వామ్యంపై మాట్లాడుతూ, భారతదేశంలోని కమ్మిన్స్ గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంజలి పాండే మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ దాని పథంలో దూసుకుపోతున్నందున, ఈ అద్భుతమైన వృద్ధి ప్రయాణంలో బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ఒక లంచ్పిన్గా నిలుస్తుంది. కమిన్స్ వద్ద సమగ్ర తయారీ మరియు సాంకేతిక సామర్థ్యాలు దేశం యొక్క అభివృద్ధి చెందుతున్న విద్యుత్ పరిష్కార అవసరాలను తీర్చడానికి మరియు దాని వృద్ధిని పెంపొందించడానికి మమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

-2023లో ప్రదర్శించబడే ఉత్పత్తులు స్వదేశీ పరిష్కారాలను అందించడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్'ను శక్తివంతం చేయడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

దేశీయ మరియు గ్లోబల్ మార్కెట్లు. అత్యంత సవాళ్లతో కూడిన వాతావరణంలో సజావుగా పనిచేయడానికి రూపొందించబడిన స్థిరమైన మరియు స్థితిస్థాపక ఉత్పత్తుల డెలివరీ ద్వారా, ఆవిష్కరణ మరియు విశ్వసనీయత యొక్క మా బ్రాండ్ వాగ్దానాన్ని నిలబెట్టడానికి మేము అంకితభావంతో ఉన్నామని అన్నారు.

## ఎక్స్కాన్ 2023లో మహీంద్రా బ్లాజో

# ఎక్స్ ఎం ద్వారా టిప్పర్ విడుదల



బెంగళూరు : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా యొక్క ట్రక్ అండ్ బస్ డివిజన్ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ డివిజన్ ఆవిష్కరణ మరియు విశ్వసనీయత పట్ల తమ నిబద్ధతను ప్రదర్శిస్తూ ఎక్స్కాన్ 2023 లో సరికొత్త ఆఫరింగ్ ను విడుదల చేశాయి. నయా ఇండియా కా నయా టిప్పర్ మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్యూరా టిప్పర్ మరియు నూతన సిఈవిఎస్ శ్రేణి నిర్మాణ పరికరాలు వాటి సంబంధిత వర్గాలలో ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేయబడ్డాయి, ఇవి అధునాతన ఫీచర్లు కలిగి ఉండటం తో పాటుగా తాజా పరిశ్రమ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్డ లో మహేంద్రా స్టాల్ ఓడి 67 వద్ద, రోడ్మాస్టర్ మరియు ఎర్త్మాస్టర్ వంటి మహీంద్రా యొక్క మొత్తం శ్రేణి బిఎస్వి నిర్మాణ పరికరాలు, అలాగే మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్యూరా 35 టిప్పర్ మహీంద్రా బ్లాజో ఎక్స్ 28 ట్రాన్సిట్ మిక్సర్, 6 కెఎల్తో కూడిన పురి 10 ఫ్యూయల్ బౌసర్ మయో లోడ్కింగ్ ఆప్టిమో టిప్పర్ వంటి విస్తృతమైన ట్రక్ శ్రేణి ప్రదర్శనలో ఉన్నాయి. మహీంద్రా తమ కొత్త కాన్సెప్ట్ - లిఫ్ట్మాస్టర్ కాంపాక్ట్ క్రేన్ ను కూడా ప్రదర్శించింది. లోడింగ్ మరియు హాలింగ్ సామర్థ్యంతో కూడిన ఈ క్రేన్ నిర్మాణ అవసరాలకు బహుముఖ పరిష్కారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ శ్రీ జలజ్ గుప్తా మాట్లాడుతూ, అత్యాధునిక ఉత్పత్తులు మరియు సాంకేతికతలను పరిచయం చేయడానికి మా స్థిరమైన ప్రయత్నాలు, స్థానిక తయారీకి దాని ప్రాధాన్యతతో పాటు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి కంపెనీ యొక్క బలమైన మద్దతును ఉదాహరించాయి. మహీంద్రా బ్లాజో ఎక్స్ ఎం ద్యూరా టిప్పర్మరియు కొత్త సిఈవిఎస్ శ్రేణి నిర్మాణ పరికరాల పరిచయం, వాణిజ్య వాహనం మరియు నిర్మాణ పరికరాల విభాగం పట్ల మహీంద్రా యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది అనివివరించారు.

# సింజీన్ ఇంటర్నేషనల్ సైన్స్ క్విజ్ 2వ ఎడిషన్ విజేతలు



హైదరాబాద్ : ప్రముఖ సమీకృత పరిశోధన, అభివృద్ధి మరియు తయారీ సేవల సంస్థ, సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, శామీర్పేటలోని జిల్లా పంచాయతీ ఉన్నత పాఠశాలకు చెందిన టి సునీత, వెంకటేష్ మరియు సాయిచరణ్ లను హైదరాబాద్ నుండి తమ వార్షిక సైన్స్ క్విజ్ 'సింక్విజిటివ్ రెండవ ఎడిషన్ విజేతలుగా ప్రకటించింది. ఈ సంవత్సరం, కార్యక్రమం సంస్థ యొక్క 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ కార్యక్రమాన్ని ఆలోచించండి, నేర్చుకోండి, గెలవండి! ప్రారంభించండి, విస్తరించండి, శక్తివంతం చేయండి! నేపథ్యం తో కర్నాటక లోని బెంగుళూరు మరియు దక్షిణ కన్నడ మరియు హైదరాబాద్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సమాన అవకాశాలు, ప్రేరణ మరియు ప్రతిభను గుర్తించడం ఈ క్విజ్ పోటీ లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్లో జరిగిన ఈ వేడుకలో సెంటర్ ఫర్ ఎనర్జీ టెక్నాలజీ చీఫ్ అడ్వైజర్ ప్రొఫెసర్ జి సురేందర్ రెడ్డి, సైట్ లీడ్-హైదరాబాద్, సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, శ్రీమతి రాఖీ అద్వానీ గౌతమ్, మేనేజర్-పార్ట్నర్ రిలేషన్స్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మరియు శ్రీ నితిన్ దేశాయ్, సీఈఓ నవమ్ ఫౌండేషన్ పాల్గొన్నారు. బయోకాన్ ఫౌండేషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ అనుపమ శెట్టి మాట్లాడుతూ , సైన్స్ క్విజ్ వంటి కార్యక్రమాల ద్వారా, ప్రతి విద్యార్థికి నేపథ్యంతో సంబంధం లేకుండా, ప్రతి విద్యార్థికి, ఉత్సుకత మరియు జ్ఞానం యొక్క జ్యోతిని వెలిగించడం , సైన్స్ యొక్క అద్భుతాలు మరియు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడం ను మేము విశ్వసిస్తున్నాము. క్విజ్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, సైన్స్ నేర్చుకోవడం పిల్లలకు సులభం చేయటం మరియు సుసంపన్నమైన అనుభవంగా మార్చడం, వారి చుట్టూ ఉన్న ప్రపంచం గురించి వారికి మంచి అవగాహన కల్పించడం... అని అన్నారు.

# కొండెక్కిన వెల్లుల్లి ధర

● కిలో రూ. 400 పైకి
● ఇటీవలి వర్షాలకు దెబ్బ తిన్న వెల్లుల్లి పంట
● కొత్త పంట రావడానికి మరింత సమయం
● దీంతో రేట్లు పెరుగుతున్నాయని వ్యాపారుల వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో ఇటీవలి వర్షాలకు వేల ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్న విషయం విదితమే. దీనితో ఉల్లి ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరగా ఇప్పుడు వెల్లుల్లి ధరలు కూడా కొండెక్కాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో వెల్లుల్లి ధర రూ. 400 పైనే ఉంది. వంటల్లో నిత్యం వాడే ఉల్లి, వెల్లుల్లి ధరలు పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందేమోననే ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాలకు వెల్లుల్లి పంట నీట మునగడం, మార్కెట్లో నిల్వలు తగ్గుతుండడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట మార్కెట్కు చేరడానికి బాగా ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఉల్లి, వెల్లుల్లి ఎక్కువగా పండించే మహారాష్ట్రలోని నాసిక్, పుణె ప్రాంతాలలో ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. దీనితో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉల్లి, వెల్లుల్లి దిగుబడి భారీగా పడిపోయింది. దీనితో వ్యాపారులు ప్రస్తుతం గుజరాత్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ నుంచి వెల్లుల్లి దిగుమతి చేసుకుంటున్నారు. మరి మూడు నెలల వరకు ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

## ఈ ఏడాది గూగుల్లో

# భారతీయులు ఎక్కువగా వెతికినవి ఇవే

● 2023 గూగుల్ సెర్చ్ ట్రెండ్స్పై నివేదిక విడుదల ● భారత్లో చంద్రయాన్-3 గురించి నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారన్న గూగుల్ ● ఆ తరువాతి స్థానాల్లో కర్నాటక ఎన్నికలు, ఇజ్రాయెల్ వార్తలు




న్యూఢిల్లీ : ఈ ఏడాది ముగింపునకు వచ్చేసింది. కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలో ఏడాది కాలంగా జరిగిన అనేక విషయాలపై సమీక్షలు కూడా మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో గూగుల్ తాజాగా ఈ సంవత్సరం గూగుల్ సెర్చ్ ట్రెండ్స్పై నివేదిక విడుదల చేసింది. ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా జనాలు గూగుల్లో ఏ అంశాలను వెతికారో వెల్లడించింది. గూగుల్ వివరాల ప్రకారం గూగుల్ ఇండియా సెర్చ్ ఫలితాల్లో చంద్రయాన్-3 తొలి స్థానంలో నిలిచింది. ఇక ప్రశ్నల పరంగా చూస్తే... జీ20 అంటే ఏమిటి? యూసీసీ అంటే ఏమిటి? చాట్జపీటీ అంటే ఏమిటి? అనేవి అత్యధికులు అడిగిన ప్రశ్నలుగా నిలిచాయి.

భారత్లో జనం గూగుల్లో అత్యధికంగా వెతికిన అంశాలు : చంద్రయాన్-3, కర్నాటక ఎన్నికల ఫలితాలు, ఇజ్రాయెల్ వార్తలు, సతీశ్ కౌశిక్, బడ్జెట్ 2023, తుర్కియే భూకంపం, ఆతిక్ అహ్మద్, మాథ్యూ పెర్రీ (అమెరికన్ టీవీ నటుడు), మణిపూర్ న్యూస్, ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్.

## హమాస్ సొరంగాల్లోకి నీళ్లు పంపి ఉగ్రవాదులను జల సమాధి చేస్తున్న ఇజ్రాయెల్

గాజా : ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య కొనసాగుతున్న యుద్ధం మరింత భీకర రూపం దాల్చింది. హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యమన్న ఇజ్రాయెల్ గాజాలోని సొరంగాల్లో నక్కిన హమాస్ ఫైటర్లను జల సమాధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గుర్తించిన సొరంగాల్లోకి సముద్రపు నీటిని విడుదల చేస్తోంది. ప్రస్తుతం ఇది తొలి దశలో ఉందని, సొరంగాల్లోకి పూర్తిగా నీటిని నింపేందుకు కొన్ని వారాల సమయం పడుతుందని అమెరికా వర్గాలు తెలిపాయి. సొరంగాల్లోకి నీటిని నింపడం పూర్తయితే ఉగ్రవాదులు దాక్కున్న చాంబర్లు, బందీలను దాచిన ప్రదేశాలు, ఆయుధగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికారులు భావిస్తున్నారు. అయితే, సముద్రపు నీటిని సొరంగాల్లోకి విడిచిపెట్టడం వల్ల మంచి నీటి వనరులు దెబ్బ తింటాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిజానికి సొరంగాలను ఎలా ధ్వంసం చేయవచ్చన్నదానిపై ఇజ్రాయెల్ దళాలు పలు అవకాశాలను పరిశీలించాయి. చివరికి వాటిని నీటితో నింపడమే సరైనదన్న నిర్ణయానికి వచ్చాయి. కాగా, 2015లో ఈజిప్ట్ కూడా ఇటువంటి వ్యూహాన్నే అమలు చేసి విజయం సాధించింది. గాజాపట్టీ, సినాయ్ ద్వీపకల్పం మధ్య సొరంగాలను సముద్రపు నీటితో నింపి ధ్వంసం చేసింది. గాజా సరిహద్దులోని దాదాపు 14 కిలో మీటర్ల పొడవున భారీ పైపులతో నీటిని వదిలారు.



# పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం



● లోక్ సభలోకి చొరబడిన దుండగులు ● లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీ నుంచి దూకిన యువకుడు
● సభలో టియర్ గ్యాస్ వదిలిన వైనం ● భయంతో పరుగులు తీసిన ఎంపీలు
● నిందితులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది ● 2001 డిసెంబర్ 13న పార్లమెంట్‌పై ఉగ్ర దాడి

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండే లోక్ సభలో బుధవారం టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం బయట పడింది. ఇద్దరు ఆగంతకులు సభలోకి ప్రవేశించడంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన వారిద్దరూ టియర్ గ్యాస్ ప్రయోగించారు. వారు వేసుకున్న బూట్ల నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. దీనితో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటన జీరో అవర్‌లో చోటు చేసుకుంది. ఈ ఘటన నేపథ్యంలో లోక్ సభలో ఉన్న ఎంపీలు బయటికి పరుగులు తీశారు. అనూహ్య పరిణామం చోటు చేసుకోవడంతో స్పీకర్ ఓమ్ బిర్లా సభను వాయిదా వేశారు. ఈ ఘటనతో రంగంలోకి దిగిన భద్రత సిబ్బంది ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరిని నీలం, అమోల్ షిండేగా గుర్తించారు.

**బెదరింపులకు పాల్పడ్డారు**

ఇటీవల ఖలిస్థాన్ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ అధినేత గురు పత్వంత్ సింగ్ పన్నూన్ దేశంలో జరిగే ఎటువంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 13 లోగా పార్లమెంట్‌పై దాడి చేస్తామని 6న హెచ్చరించారు. ఈ మేరకు ఒక వీడియో సందేశాన్ని కూడా ఆయన సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. 'ఢిల్లీ బనేగా ఖలిస్థాన్' అనే శీర్షికతో ఆ వీడియోను విడుదల చేశారు. ఈ నెల 13 లేదా అంత కంటే ముందే భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదరించారు. 2001 పార్లమెంట్ దాడి దోషి అఫ్జల్ గురు పోస్టర్‌ను కూడా ఆ వీడియోలో ప్రదర్శించారు. అంతే కాదు. తనను చంపేందుకు భారత ఏజెన్సీలు రూపొందించిన కుట్ర కూడా విఫలమైందని పేర్కొన్నారు. కాగా, డిసెంబర్ 13కు పార్లమెంట్ భవనంపై ఉగ్రవాదులు దాడి జరిపి 22 ఏళ్లు పూర్తవుతున్నాయి. 2001 డిసెంబర్ 13న పార్లమెంట్ భవనంపై ఉగ్ర దాడి జరిగింది.

పన్నూన్ హెచ్చరికలతో

పన్నూన్ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. ఇది ఉగ్ర కుట్రలో భాగమని అధికారులు చెబుతున్నారు. ఈ అనుహ్య పరిణామంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పార్లమెంట్‌లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆగంతకులు ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనని సీసీ కెమెరాలు ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై ఎంపి రఘురామకృష్ణరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరానామం దేశ అంతర్గత భద్రతకు మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. లోక్ సభ ఘటనపై సమాజ్‌వాది పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ స్పందించారు. ఇది పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘన జరిగింది అనడానికి నిదర్శనం అని ఆమె అన్నారు. లోక్ సభలోకి వచ్చే సందర్శకులు లేదా రిపోర్టర్లు ఐడి కార్డులు కలిగి ఉండరని డింపుల్ చెబుతూ, అటువంటి వారిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఇది పూర్తిగా భద్రత లోపం అని ఆమె పేర్కొన్నారు. లోక్ సభ లోపల ఏదైనా జరిగి ఉండవచ్చు అని అర్థం వచ్చేలా ఆమె ట్వీట్ చేశారు.

**నిరసన కోసమా... దాడి చేయడానికా?**

పార్లమెంట్ లోపల ఇద్దరు చొరబడగా బయట మరికొంత మందిని గుర్తించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు మహారాష్ట్రకు చెందినవారిగా పోలీసులు అనుఆనిస్తున్నారు. పార్లమెంట్ బయట ఒక మహిళ మరాఠీలో నినాదాలు చేయడం కనిపించింది. అయితే, ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తున్నారు. వారు దాడి చేయడానికి వచ్చారా ? లేక నిరసన తెలుపడానికి వచ్చారా ? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం మరోసారి కొట్టవచ్చినట్లు కనపడింది.

దాడికి సరిగ్గా 22 ఏళ్లు

2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఈ ఘటనకు బుధవారం (13) నాటికి 22 ఏళ్లు. కాగా, 2001లో ఇదే రోజు పార్లమెంట్‌పై దాడి జరిగింది. సరిగ్గా ఇదే రోజు ఆగంతుకులు లోక్ సభలో చొరబడడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై పలువురు ఎంపీలు స్పందించారు. 'పబ్లిక్ గ్యాలరీ నుంచి ఒక వ్యక్తి లోక్‌సభ చాంబర్‌లోకి



దూసుకువచ్చాడు. మరొక వ్యక్తి లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ నుంచి టియర్ గ్యాస్ ప్రయోగించాడు. ఈ గ్యాస్ కారణంగా మాకు కళ్ల మంటలు వచ్చాయి' అని కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి చెప్పారు. మరొక కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం కూడా ఈ ఘటనపై స్పందించారు. గుర్తు తెలియని ఇద్దరు యువకులు ఉన్నట్లుండి సభలోకి దూసుకువచ్చారని ఆయన చెప్పారు. '20 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లుండి సభలోకి దూసుకువచ్చారు. విజిటర్స్ గ్యాలరీలో నుంచి వచ్చారు. వారి చేతుల్లో ఏవో ఉన్నాయి. వాటి నుంచి పసుపు రంగు పొగ వచ్చింది. ఆ ఇద్దరిలో ఒకరు స్పీకర్ కుర్చీ వైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. ఏదో నినాదాలు చేశాడు. బహుశా ఆ పొగ విషపూరితం కావచ్చు. ఈ భద్రత వైఫల్యాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలి' అని కార్తీ చిదంబరం వ్యాఖ్యానించారు.

ఇలా జరిగింది

ఈ ఘటన జరిగినప్పుడు బీజేపీ ఎంపీ ఖర్గేన్ ముర్ము మాట్లాడుతున్నారు. మొదట ఒక వ్యక్తి బ్యారియర్‌పై నుంచి దూకాడు. ఆ తరవాత సభలోకి దూసుకువచ్చాడు. ఆ వ్యక్తి వెనుకే మరొక వ్యక్తి దూసుకువచ్చాడు. వెంటనే ఇద్దరూ తమ షూలో నుంచి ఏదో బయటకు తీశారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు. అప్రమత్తమైన ఎంపీలు పరుగులు పెట్టారు. పార్లమెంట్ భద్రత సిబ్బంది ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పార్లమెంట్ ఆవరణలో ఇద్దరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఒక ఎంపీ కార్యాలయం నుంచి ఇష్యూ అయిన విజిటర్ పాస్‌లతో ఇద్దరూ విజిటింగ్ గ్యాలరీకి వచ్చినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

# బాధ్యత నాదే

● లోక్‌సభ ఘటనపై లోతైన దర్యాప్తు
● విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు వేయిస్తాం
● స్పీకర్ ఓమ్ బిర్లా హామీ



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ సంచలన ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు ఆగంతకులు ఏకంగా లోక్‌సభలోకి చొరబడఛం దేశవ్యాప్తంగా పెను దుమారానికి కారణం అయింది. కలర్ గ్యాస్ బాంబులను లోక్‌సభలో వదలడం తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా స్పందించారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం ఘటనపై దర్యాప్తు జరిపిస్తామని, దాని పూర్తి బాధ్యత తనదేనని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు వేయిస్తామని ఓమ్ బిర్లా హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో జీరో అవర్ జరుగుతుండగానే ఇద్దరు దుండగులు దూసుకువచ్చి ఎంపీలు కూర్చునే సోఫాలపై నుంచి దూకడం తీవ్ర కలకలం రేపింది. అనంతరం సభ వాయిదా పడగా, ఆ తరువాత మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభం అయింది. దీనితో సభలో ఉన్న ఎంపీలు అందరూ పార్లమెంట్‌లో భద్రత గురించిన అంశాన్ని లేవనెత్తారు. తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై చర్చించాలని పట్టుబట్టారు. ఎంపీల డిమాండ్‌కు స్పందించిన లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా ఈ ఘటనలో మొత్తం నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభ లోపలికి ప్రవేశించిన ఇద్దరు దుండగులతో పాటు బయట మరి ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నిందితుల దగ్గర ఉన్న వస్తువులు, ఇతర సామాగ్రిని ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు స్పీకర్ చెప్పారు. లోక్‌సభలోకి ఆగంతకులు చొరబడిన ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడతామని ఎంపీలకు ఓమ్ బిర్లా తెలిపారు. ఆ దర్యాప్తునకు సంబంధించిన పూర్తి బాధ్యత తనదేనని ఆయన స్పష్టం చేశారు. నలుగురు నిందితుల్లో ఒకరు మహిళ కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు. బీజేపీకి చెందిన మైసూర్ ఎంపీ ప్రతాప్ పేరిట ఉన్న పాస్‌లతోనే నిందితులు పార్లమెంట్‌లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అయితే, సభ లోపలికి ప్రవేశించిన నిందితులు వదిలింది సాధారణ పొగ మాత్ర మేనని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిందని స్పీకర్ చెప్పారు. ఆ పొగ గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎంపీలకు ఆయన తెలిపారు. అయితే, నిందితులు వదిలింది ఏ గ్యాస్ అనే దానిపై సమగ్ర విచారణ జరుపుతామని, ఈ ఘటనపై సమావేశం నిర్వహిస్తామని ఆయన చెప్పారు. భద్రతపై ఎంపీలు చేస్తున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని స్పీకర్ వెల్లడించారు. ఎటువంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే లోక్‌సభను సజావుగా నిర్వహించడం మన అందరి బాధ్యత అని స్పీకర్ ఓమ్ బిర్లా హితవు పలికారు.

## మల్లారెడ్డిపై భూ కబ్జా కేసు నమోదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై భూకబ్జా కేసు నమోదయింది. తమ భూమిని ఆక్రమించారంటూ గిరిజనులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని కేశవపురంలో 47 ఎకరాల గిరిజనుల భూమిని మల్లారెడ్డి కబ్జా చేశారని ఆరోపిస్తూ శామీర్పేట పోలీస్ స్టేషన్లో భిక్షపతి అనే వ్యక్తితో కలిసి పలువురు ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో రాత్రికి రాత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన శామీర్పేట పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాఫ్తు జరుపుతున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిపై పోలీసులు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు

# కాంగ్రెస్-ఎంఐఎం దోస్తానా?

● వ్యూహాత్మకంగా అడుగులు ● మ్యాజిక్ ఫిగర్‌కు నాలుగు సీట్లు అధికం ● దీంతో కాంగ్రెస్ పాలక పక్షం అప్రమత్తం ● కాంగ్రెస్-ఎంఐఎంల బలపడుతున్న బంధం ● బిఆర్ఎస్‌తో మజ్లిస్ కటీఫ్!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు సీట్లు సాధించిన మజ్లిస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంతో జతకట్టేందుకు సిద్ధమైనట్టు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది ఎన్నికల్లో కాంగ్రెస్ కు కేవలం 64 స్థానాలు మాత్రమే లభించాయి . మ్యాజిక్ ఫిగర్ కు నాలుగు సీట్లు ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమమైంది. ప్రతిపక్షాలకు ఎలాంటి అవకాశం ఇవ్వరాదని నిర్ణయించుకుంది. ఫలితంగానే ఏడు సీట్లు ఉన్న మజ్లిస్ పార్టీతో లోపాయికార ఒప్పందం కుదుర్చుకుందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గత సంప్రదాయానికి భిన్నంగా హైదరాబాద్ లో మజ్లిస్ అభ్యర్థులకు గట్టిపోటీ ఇచ్చింది. గతంలో అధికార పార్టీలు మజ్లిస్ కు బలమున్న సీట్లలో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టి చేతులు దులువుకునేవి. అధికారంలోకి వచ్చాక మజ్లిస్ వారికి మద్దతిచ్చేది. అలాగే అధికార పార్టీలు మజ్లిస్ కు అండగా నిలిచేవి. మధ్యలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉండగా ఈ సంప్రదాయానికి బ్రేక్ వేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ సీఎం కేసీఆర్ కూడా మజ్లిస్ తో అదే బంధం నెరిపారు. కానీ తాజాగా కాంగ్రెస్ ఆ సంప్రదాయానికి మరోసారి బ్రేక్ వేస్తుందని అంతా భావించినా అలా జరగడం లేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో తాము బీజేపీ-బీఆర్ఎస్ లతో కుమ్మక్కైందంటూ విమర్శించిన ఎంఐఎంతోనే స్నేహం మొదలుపెట్టింది. అసెంబ్లీలో ఎంతోమంది సీనియర్లు ఉన్నా, కాదని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్ గా ఎంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రాధాన్యతలేమిటో చెప్పకనే చెప్పినట్టు అయింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రేటర్ హైదరాబాద్ పై తొలి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి మజ్లిస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు.గ్రేటర్ హైదరాబాద్ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేలను పిలవడంలో తప్పేమీ లేదు. కానీ అక్కడ అంతకు మించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఏ రేవంత్ రెడ్డిని అయితే ఆరెస్సెస్ నేపథ్యముందని విమర్శించారో ఆయన పక్కనే కూర్చుని అక్బరుద్దీన్ ఓవైసీ ఈ సమీక్షలో పాల్గొన్నారు. అలాగే ఎంఐఎం ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాల్ని పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి హామీలు కూడా ఇచ్చారు. ఈ సమీక్షను నిశితంగా గమనించిన వారికి రేపు ఏం జరగబోతోందో ఇట్టే అర్థమవుతోంది.అధికారంలో ఉన్న పార్టీలతో అంటకాగడం, అధికారం కోల్పోయాక వారి స్థానంలో వచ్చే మరో పార్టీతో సంబంధాలు పెంచుకోవడం, హైదరాబాద్ పరిధిలో తమకు ఇబ్బందుల్లేకుండా చూసుకోవడం ఎంఐఎం రాజకీయం. ఇప్పుడు కూడా ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. నిన్న మొన్నటివరకూ అండగా నిలిచిన బీఆర్ఎస్ ఓడిపోగానే,ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం అంటకాగడం మొదలుపెట్టేసింది. తెరవెనుక ఏ సంకేతాలు వెళ్లాయో తెలియదు కానీ , అక్బరుద్దీన్ ఓవైసీ ప్రొటెం స్పీకర్ కావడం, కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవని గ్రేటర్ పై రేవంత్ తొలి సమీక్ష పెట్టి ఎంఐఎం ఎమ్మెల్యేలను పిలవడం చూస్తుంటే వీరిద్దరి బంధం క్రమంగా బలపడుతున్నట్లు తెలుస్తోంది. 10 సంవత్సరాల పాటు భారత రాష్ట్ర సమితి పార్టీతో అంట కాగిన మజ్లిస్ పార్టీ తాజా పరిణామాలతో కేసీఆర్ కు దూరమైనట్టేనని పరిశీలకులు భావిస్తున్నారు.




## ఫిబ్రవరి 18న చలో హస్తిన

● చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయం
● సక్సెస్‌ఫుల్‌గా బీసీల మేధోమథన సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: ఏడున్నర దశాబ్దాలుగా 60 శాతం ఉన్న బీసీ లకు ఉద్యోగ రాజకీయ రంగాల్లో తీరని అన్యాయం జరుగుతున్నదనీ బీసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలంతా రాజ్యాధికారం సాధన లక్ష్యంగా పనిచేయాలని బుధవారం నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన మేధో మదనం లో తీర్మానించారు.బీసీ అంశాలపై లోతుగా రాష్ట్రంలోని వివిధ తరలించి వచ్చినలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. నవ సంఘర్షణ సమితి జాతీయ అద్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యం వహించారు.తెలంగాణ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 60 శాతం బీసీ లు ఉంటే 70 మంది ఎమ్మెల్యే లు గెలవాల్సిన చోట, కేవలం 19 మంది మాత్రమే బీసీ ఎమ్మెల్యే లు గా గెలవడం జరిగిందనీ ఈ సందర్భంగా పేరు కొనడం జరిగింది.మిగతా బీసీ ల వాటా అగ్రవర్ణాలు కొట్టేస్తున్నారన్నారు.4 శాతం ఉన్న రెడ్లు 43 మంది ,0.4 శాతం ఉన్న వెలమల్లో 13 మంది ఎమ్మెల్యేలుగా గెలిచారు.ఇట్లనే మరికొన్ని రోజులు నడిస్తే బీసీలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 44 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని డిమాండ్ సమావేశ లో బీసీ నేతలు డిమాండ్ చేశారు.సామాజిక న్యాయ సాదనే లక్ష్యంగా బీసీ లకు రాజ్యాధికారం,60 శాతం రిజర్వేషన్ సాధన కోసం దేశంలో ఉన్న బీసీ సంఘాలను ,అన్ని వర్గాలను కలుపుకొని పోరాడటానికి బీసీ నవ సంఘర్షణ సమితి పోరాడుతుంది అని తీర్మానించారు. ఫిబ్రవరి లో పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్స్ బిల్లు పెట్టాలని చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బీసీ సంఘర్షణ సమితి సమ్మేళనానికి ఆధ్వర్యం వహించిన పంజాల జైహింద్ గౌడ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ భవిష్యత్ కార్యాచరణ పై దిశనిర్దేశం చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న పాలకండ్ల గుండెల్లో దడ పుట్టాలని అన్నారు.చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల విషయమై దేశవ్యాప్త దృాఎష్టిని ఆకర్షించేందుకు ఢిల్లీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని , క్రమక్రమంగా చట్టసభల్లో రిజర్వేషన్ల ఉద్యమాన్ని విస్తరించాలని మరియు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తిరుగులేని విధంగా అవతరించాల్సిన చారిత్రాత్మకమైన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఇంకా ఈ కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్ సాయి నరేందర్ తెలంగాణ బీసీ స్టడీ ఫోరం అధ్యక్షులు, సీసా వెంకటేష్ గౌడ్ కార్పొరేటర్ ,బత్తుల సిద్దేశ్వర్ హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు , పండ్యాల మధుసూదన్ నవ సంఘర్షణ సమితి కో ఆర్గనైజర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షుడు పరీదుల శ్రీనివాస్ గౌడ్ గారు,మహేష్ గౌడ్ గారు, మమతా గౌడ్ కాసాని శ్రీనివాస్ ,పరిటాల రవి గౌడ్ గారు, వంగ రామన్న తీగల రామన్న పటేల్ వెంకటేష్ గౌడ్ ముద్దగోని రామ్మోహన్ రామోజీ గుండ్ల ఆంజనేయులు గౌడ్ మహేష్ సాంబశివుడు కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ ఏడుకొండలు గౌడ్ గజ్జల సత్యరాజ్ గౌడ్ మరియు బీసీ ఉద్యమకారులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెండు రోజులకే రుణమాఫీ ఏమైంది?

### రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలను ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు ప్రారంభించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేయడానికి తాము ఎంత కష్టపడ్డామో తమకు మాత్రమే తెలుసని చెప్పారు. అలాంటిది కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ గురించి అడ్డగోలు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఈ హామీ ఎలా అమలు చేస్తారో తాము కూడా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. పది రోజుల్లోనే రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పారన్నారు. అసెంబ్లీ ఆవరణలో బుధవారం కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న మంత్రుల వ్యాఖ్యలను ఎద్దేవా చేశారు. గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా ఆడిట్ రిపోర్టులు మీడియాకు రిలీజ్ చేసిందని గుర్తుచేశారు. ఆయా శాఖలకు సంబంధించిన కాగ్, ఇతరత్రా ఆడిట్ రిపోర్టులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచామని చెప్పారు. ఆడిట్ రిపోర్టులు శ్వేతపత్రం కాకుంటే మరేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశం ఒకటేనని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని చెప్పడానికే ఈ హంగామా అంతా అని కేటీఆర్ విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన కాగ్ రిపోర్టులను, ఆడిట్ నివేదికలను పరిశీలించి దానికి అనుగుణంగా హామీలు ఇవ్వాలని ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇప్పుడు లెక్కలు వేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు అప్పగించారని కాంగ్రెస్ నేతలు చెబుతారు. కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంది అసలు ఆట అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# అభయహస్తంకు అభయం

● మళ్లీ ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సంకేతాలు ● ప్రాధాన్యత ప్రాతిపదికన పునః ప్రారంభించాలని తెలంగాణ సెర్ప్ ఐకెపి మిత్రల ఉద్యోగుల సంక్షేమ సంఘం విన్నపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ :గత కొంతకాలంగా టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన అభయ హస్తం పథకాన్ని తిరిగి యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని తెలంగాణ సెర్ప్ ఐకెపి( ఇందిరా క్రాంతి పథకం) భీమా మిత్రల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కమిటీ తరవున అధ్యక్షురాలు యానాల అనిలా రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఎన్ .నరసమ్మలతో కూడిన ప్రతినిధి బృాఎందం ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ను సీఎంకు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న భీమా మిత్రల తరవున అభయహస్తం పథకాన్ని పున:ప్రారంభం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఆ పథకం వల్ల స్వయం సహాయక సంఘాల మహిళలకు ,వాళ్ల కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఫలితంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు అభయ హస్తం పథకం ద్వారా నిరుపేదలైన మహిళలకు ఇన్సూరెన్స్ ఇతర అనేక సదుపాయాలు మరియు స్కాలర్షిప్ లు సైతం అందుబాటులో ఉండేవని ముఖ్యమంత్రి దృాఎష్టికి తెచ్చారు. అభయ హస్తం పథకం లబ్ధిదారులు ఎవరైనా చనిపోతే దహన సంస్కారం ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద 5 వేల రూపాయలు కాల్ సెంటర్ నుంచి సమాచారం అందిన వెంటనే ఆ కుటుంబాన్ని వెరిఫై చేసి భీమా మిత్రల ద్వారా సేవలందించే వెసులుబాటు ఉందని ముఖ్యమంత్రి దృాఎష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పదివేల రూపాయలకు ఈ మొత్తాన్ని తక్షణ సాయం కింద పెంచాలనే డిమాండ్ కూడా పెండింగ్ లో ఉందని అన్నారు. ఇన్సూరెన్స్ కూడా గతంలో సహజ మరణానికి 30 వేల రూపాయలు ఉండేదని, ప్రమాదంలో (యాక్సిడెంట్) మరణిస్తే 75000 ఉండేదని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని వరుసగా 2 లక్షలు మరియు 5 లక్షలకు పెంచాలని వారు కోరారు. ఆ విధంగా చేయడం వల్ల ప్రతి పేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించినట్టు ఉంటుందని కూడా గుర్తు చేశారు. రాష్ట్రంలో మొత్తం నాలుగు లక్షల డ్వాక్రా సంఘాలు, 45 లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు .పేద నిరుపేద మహిళలకు అభయహస్తం ను నిలిపియడం వల్ల అన్యాయం జరుగుతున్నదని గుర్తు చేశారు.అందువల్ల స్వయం సహకార సంఘంలో ఉన్న ప్రతి మహిళకు, వారి భర్తలకు బీమా ఇన్సూరెన్స్ పథకం కల్పించి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సెర్ఫ్ మండల స్థాయిలో మండలానికి ఒకరు చొప్పున రాష్ట్రంలో మొత్తం 475 మంది గత 11 సంవత్సరాల నుండి భీమా మిత్రలుగా పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి అనిలా రెడ్డి ,నర్సమ్మ లు తెచ్చారు .అందువల్ల తమ సేవలను గుర్తించి తమ బీమా మిత్రలకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. భీమా మిత్రలుగా అంతా పేద నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు.

# అవినీతి జరిగినట్లు రుజువు చేస్తే స్పీకర్ పదవికి రాజీనామా చేస్తా

పాతపట్నం కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సాగిస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతున్నారని వెల్లడించారు. సంపద, అధికారం, విద్య, వైద్యం,వ్యవసాయం అందరికీ సమానంగా అందాలన్నది రాజ్యాంగలక్ష్యం కాగా, పెత్తందార్లు పేదలకు వాటిని అందివ్వకుండా తొక్కిపెట్టి అరాచక పాలన సాగించేవారని, కానీ గత నాలుగున్నరేళ్ల కాలంలో జగన్ అట్టడుగు వర్గాల సాధికారతకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేసారు. సమాజంలో మార్పు రావాలని, అన్ని వర్గాల్లోనూ, అన్ని స్థాయిల్లోనూ మార్పు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని జగన్ ప్రమాణ స్వీకారం నాడే ఉద్ఘాటించారన్నారు. పేదలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన జీవితం అందించేందుకు ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి జగన్ ముందడుగు వేస్తున్నారని, గతంలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలదే రాజ్యంగా ఉండేదని గుర్తు చేసారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను జగన్ అందిస్తున్నారని వివరించారు. జగన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల దమ్ముతో పని చేస్తోందని, లోపాలుంటే టీడీపీ నేతలు చూపాలని సవాల్ చేసారు. సంక్షేమ పథకాల అమల్లో పైసా లంచం తీసుకున్నట్లు రుజువు చేస్తే నా పదవికి ఈ వేదిక మీదే రాజీనామా చేస్తానని సీతారామ్ టీడీపీ నేతలకు సవాల్ విసిరారు. పేదలకు సంపదలో భాగస్వామ్యం కల్పించి జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చారని కొనియాడారు. చరిత్ర ఉన్నంత కాలంలో జగన్ ను మరిచి పోరాదని, తప్పు చేస్తే దేవుడు కూడా క్షమించడని హితవు పలికారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ఎన్నిక కావాల్సిన చారిత్రక కర్తవ్యం గా ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు.







# మూడు దశాబ్దాల సమస్యకు చెక్

● సీఎం వైఎస్ జగన్ శ్రీకాకుళం జిల్లా పలాస పర్యటన ● డాక్టర్ వైఎస్సార్ సుజలధార ఉద్దానం మంచినీటి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం, పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం, అనంతరం బహిరంగ సభ ● కంచిలి మండలం మకరాంపురం వద్ద సీఎం వైఎస్ జగన్ ప్రారంభించనున్న డాక్టర్ వైఎస్ఆర్ సుజలధార ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : చీకటి బతుకులకు సీఎం వైఎస్ జగన్ చరమగీతం పాడుతున్నారు. నాడు ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చిన హామీ మేరకు.. మూడు దశాబ్దాల సమస్యకు చెక్ చెబుతూ శాశ్వత పరిష్కారం చూపారు. రూ.742 కోట్లతో వైఎస్సార్ సుజలధార మంచినీటి ప్రాజెక్టు, రూ.85 కోట్లతో 200 పడకల డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రిని ఏర్పాటుచేశారు. ఈ రెండింటినీ ప్రారంభించే మహోన్నత ఘట్టాన్ని గురువారం సీఎం జగన్ ఆవిష్కరించనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కంచిలి మండలం మకరాంపురం చేరుకుంటారు. అక్కడ డాక్టర్ వైఎస్సార్ సుజలధార ఉద్దానం మంచినీటి ప్రాజెక్టును ప్రారంభిస్తారు, ఆ తర్వాత పలాస చేరుకుని కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తారు, అనంతరం రైల్వే క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు. ఉద్దానం ప్రాంతంలో కళ్లెదుటే కిడ్నీ సమస్య కనిపిస్తున్నా గతంలో ఎవ్వరూ ఎప్పుడూ పరిష్కారం కోసం కనీసం ఆలోచించే సాహసం కూడా చేయని పరిస్థితిలో, ఏకంగా రూ.785 కోట్లు ఖర్చు చేసి మరీ ఉద్దానం వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన జగనన్న ప్రభుత్వం. ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తూ పలాసలో డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.. వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేయనున్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతాన్ని వేధిస్తున్న కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తూ, అన్నిరకాల కిడ్నీ చికిత్సలతో పాటు కిడ్నీ వ్యాధిపై పరిశోధనలు చేసేందుకు వీలుగా రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నేడు (14.12.2023) లాంఛనంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు.

**డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విశేషాలు :** ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు మరియు కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు చేసేందుకు రూ. 85 కోట్ల వ్యయంతో పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు.. మూడు బ్లాకులుగా 4 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మాణం. క్యాజువాలిటీ, రేడియో డయాగ్నోసిస్, పాథాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్స్, సెంట్రల్ ల్యాబ్స్, నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ, డయాలసిస్, పోస్ట్ ఆపరేటివ్/ఐసీయూ, రీసెర్చ్ ల్యాబ్ తో ప్రత్యేక వార్డులు. సీటీ స్కాన్, 2డీ ఎకో, హై ఎండ్ కలర్ డాప్లర్, మొబైల్ ఎక్స్ రే (డిజిటల్), ధూలియం లేజర్ యూరో డైనమిక్ మిషన్ మొదలగు పరికరాలతో పాటు ఐసీయూ సౌకర్యాలు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ విభా గాల్లో ఇప్పటికే 42 స్పెషాలిటీ డాక్టర్ పోస్టులు, 60 స్టాఫ్ నర్సు పోస్టులు, 60 ఇతర సహాయ సిబ్బంది పోస్టుల భర్తీ కార్యక్రమం పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం.

**వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్ విశేషాలు :** సిక్కోలు వాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు (క్రానిక్ కిడ్నీ డిసీజెస్) ప్రబలంగా ఉన్న ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలకు వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన రక్షిత తాగునీటి సరఫరా. హీర మండలం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకుని శుద్ధి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 7 మండలాల్లోని 807 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా.

**ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన చర్యలు :** గత ప్రభుత్వంలో డయాలసిస్ పేషెంట్లకు కేవలం రూ.2,500 చొప్పున పెన్షన్ ఇస్తే మన జగనన్న ప్రభుత్వం ఏకంగా రూ.10వేలకు పెంచి. ప్రతి నెలా 1వ తేదీన ఠంఛన్‌గా లబ్దిదారుల గుమ్మం వద్దనే వాలంటీర్లచే అందజేత.. ఇప్పటికే టెక్కలి, పలాస, సోంపేట, కవిటి, హరివురం ఆస్పత్రుల్లో 74 మెషీన్లతో డయాలసిస్ సేవలు. ఇలా వరుసగా 2019-20లో 37,454 సెషన్లు, 2020- 21లో 46,162 సెషన్లు, 2021-22లో 54,520 సెషన్లు, 2022-23లో 55,520 సెషన్లు, 2023-24 లో (అక్టోబర్ నాటికి) 38,513 సెషన్ల చొప్పున కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందించిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పుడు దీనికి అదనంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య పరీక్షల కోసం ఉద్దానం ప్రాంతంలోని 18 పీహెచ్ సీలు, 5 యూపీహెచ్ సీలు, 6 సీహెచ్ సీలలో సెమీ ఆటో ఎనలైజర్స్. ఎలక్ట్రోలైట్ ఎనలైజర్స్, యూరిన్ ఎనలైజర్స్ ఏర్పాటు. గత ప్రభుత్వంలో డయాలసిస్ రోగులకు 20 రకాల మందులు మాత్రమే అరకొరగా అందజేస్తే.. ప్రస్తుతం ఇక్కడ ప్రతి ఆస్పత్రిలో 37 రకాల మందులు అందుబాటులో ఉంచిన జగనన్న ప్రభుత్వం. కొత్త కేసుల గుర్తింపునకు నిరంతరాయంగా కొనసాగుతున్న స్క్రీనింగ్.. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ వో) లకు ప్రత్యేక యాప్. స్క్రీనింగ్ అనంతరం అనుమానిత లక్షణాలున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి సీరమ్ క్రియాటినిన్ పరీక్షల కోసం సమీపంలోని పీహెచ్ సీలకు తరలింపు. ఉద్దానం సమస్యలకు సంబంధించి ఏ రకమైన ఇబ్బందులు ఉన్నా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్.

**రూ.742కోట్లతో భారీ రక్షిత మంచినీటి పథకం :** ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం తాగునీరుగా భావిస్తున్న నేపథ్యంలో నిపుణుల సూచనల మేరకు వంశధార నదీ జలాలను భూ ఉపరితల తాగునీరుగా అందింపచేందుకు రూ.742 కోట్లతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును సీఎం జగన్ మంజూరు చేశారు. దీనికింద ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఏడు మండలాల్లోని 807 గ్రామాలకు ఇంటింటికీ కుళాయిల ద్వారా నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నారు. ఈ మంచినీటి పథకానికి 2019 సెప్టెంబరు 6న సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. 2050 నాటికి ఆ ప్రాంతంలో పెరిగే జనాభా అంచనాతో ఒక్కొక్కరికి రోజుకు వందలీటర్ల చొప్పున అందేలా ఈ పథకాన్ని రూపొందించారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా నియ మితులైన బి.అయోధ్య రెడ్డి నేడు ముఖ్యమంత్రి గారిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సి.ఎం.కార్యాలయంలో సీపీఆర్వో గా నియమించినందుకు అయోధ్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంఐఎం, సీపీఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ధరణి పై ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు సమీక్ష నిర్వహించారు.

# అంత తొందరపాటు పనికి రాదు

## కేటీఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు

● బీఆర్ఎస్ నాయకులను అధికారం పోయిందన్న బాధ వెంటాడుతోందన్న సీతక్క ● ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వెల్లడి ● రైతులకు ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటామన్న సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ను అధికారం పోయిందన్న బాధ వెంటాడుతోందని మంత్రి సీతక్క బుధవారం ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడు అసలు ఆట ఉందని, అలవిగాని హామీలు ఇచ్చారంటూ అంతకు ముందు కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నాయకులకు అంత తొందరపాటు పనికి రాదన్నారు. అధికారం పోయిందన్న బాధ వారిలో కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో తాము ఇచ్చిన హామీలకు బీఆర్ఎస్ మరిన్ని జోడించి చెప్పిందని గుర్తు చేశారు. అలాంటప్పుడు వారు ఎలా ప్రశ్నిస్తున్నారని, ఇచ్చిన ప్రతి హామీని తాము నెరవేరుస్తామని వ్యాఖ్యానించారు. ఒక్కో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటామన్నారు. కాంగ్రెస్ గెలిచిందని ప్రజలంతా సంతోషపడుతున్నారని చెప్పారు.

# కిషన్‌రెడ్డికి రేవంత్ ఫోన్

● తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అంశాలపై సహకారం ఇవ్వాలని విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఫోన్ చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అంశాలపై పరస్పర సహకారం ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా బుధవారం ధరణిపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష నిర్వహించారు. ధరణి లోటుపాట్లపై వారం, పదిరోజులలో నివేదిక అందించాలని సీసీఎల్ కమిషనర్ నవీన్ మిట్టల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. ధరణి యాప్ భద్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి లావాదేవీలపై వస్తున్న విమర్శలకు డేటా రూపంలో వివరణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# ఏపీలో తుపాను నష్టం రూ.3,711 కోట్లు

## కేంద్ర బృందంతో ఏపీ అధికారుల వెల్లడి



అమరావతి: మిచౌంగ్ తుఫాను ప్రభావిత జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాలని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృంఎందం బుధవారం (డిసెంబర్ 13) విపత్తుల సంస్థ కార్యాలయంలో విపత్తుల శాఖ స్పెషల్ సీఎస్ జి. సాయిప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్, అగ్రికల్చరల్ కమిషనర్ సిహెచ్ హరికిరణ్, హార్టికల్చరల్ కమిషనర్ డా.శ్రీధర్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. మిచౌంగ్ తుఫాను ఏపీ కోస్తా తీరానికి సమాంతరంగా పయనించడం వలన ఇంతకు ముందెన్నడూలేని విధంగా 19 జిల్లాల్లో ప్రభావం చూపిందని.. సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని విపత్తుల శాఖ స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ కేంద్ర బృఎందాన్ని కోరారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్రరత్నూ నేతృఎత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృఎందం బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుందని తెలిపారు. కేంద్ర బృఎందం టీమ్ లీడర్ రాజేంద్ర రత్నూ మాట్లాడుతూ.. తుపానుతో తీవ్రంగా ప్రభావితమైన 4 జిల్లాల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తామన్నారు. త్వరగా కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించి వీలైనంత మేర ఆదుకోవడానకి తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో తుఫాను వల్ల కలిగిన నష్టాల్ని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కేంద్ర బృఎందానికి వివరించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టానికి సంబంధించి మధ్యంతర నివేదిక అందించామని తెలిపారు. శాఖాపరంగా ఆర్ బీలో రూ.2,641 కోట్లు, వ్యవసాయశాఖలో రూ.703 కోట్లు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లో రూ.100 కోట్లు, హార్టికల్చర్ లో రూ. 86.97 కోట్లు ఎక్కువగా నష్టం వాటిల్లిందని చెప్పారు. మొత్తంగా మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వాటి పునరుద్ధరణకు రూ.3,711 కోట్లు సాయం అందించాలని మధ్యంతర నివేదికలో కోరినట్లు తెలిపారు. విపత్తు సమయంలో ముఖ్యంగా వాలంటీర్ వ్యవస్థ సేవలు బాధితులకు అండగా ఉందని వివరించారు. కలెక్టర్లకు వెంటనే నిధులని ఇచ్చామని దీనివలన పునరుద్ధరణ పనులు వేగంగా జరిగినట్లు తెలిపారు. స్టేట్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడూ తుఫానుపై జిల్లా కలెక్టర్లకు సూచనలు ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ, ఇరిగేషన్, ఆర్‌బి, ఆర్ డబ్ల్యూఎస్, ఫిషరీస్, విపత్తుల సంస్థ ఈడీ సి.నాగారాజు, ఇతర శాఖల డిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం జగన్

● గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా చూడండి ● వైస్సార్సీపీ ప్రభుత్వం పాలనలో సంస్కరణలు ● శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రి ధర్మాన ప్రసాద రావు



శ్రీకాకుళం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అభివృఎద్ధి పథంలో నిలిపిన వైనాన్ని వివరిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగుఏతోంది. బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో సామాజిక సాధికార బస్సు యాత్ర సాగింది. పాతపట్నంలో నిర్వహించిన బహిరంగ సభలో వైస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృఏష్ణ దాస్, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, వి.కళావతి, గొర్లె కిరణ్, కంబాల జోగులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ చంద్రబాబుకు అధికారం ఇస్తే దుర్వినియోగం చేశారని, దోచుకున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక ప్రజల ఆకాంక్షలు తీర్చారు. వంశధార నిర్వాసితులకు 216 కోట్లు అదనపు పరిహారం ఇచ్చారు. హిర మండలం వద్ద 176 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నాం. పాడు పడిన పాఠశాలలు బాగు చేసి మంచి బడులు గా తీర్చి దిద్దారు. కొత్తూరు లో 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాం. గత ప్రభుత్వం కిడ్నీ రోగులకు నెఫ్రాలజిస్టులను కనీసం నియమించ లేకపోయింది. జగనన్న ఏకంగా కిడ్నీ రీసెర్చ్ స్టేషన్ నిర్మించారని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా చూడండి : జన్మభూమి కమిటీల ద్వారా గత ప్రభుత్వం ప్రజల సొమ్ము దోపిడీ చేసిందని మంత్రి ధర్మాన ప్రసాద రావు అన్నారు. అవినీతి లేకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2లక్షల 45 వేల కోట్ల రూపాయిలు ప్రజల ఖాతా ల్లో జమ చేసింది. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూడండి.

సంక్షేమ పథకాలు గౌరవంగా ఇస్తున్న విషయం గమనించండి. చంద్రబాబు అభివృఏద్ధి లేదంటున్నాడు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆరోగ్య కేంద్రం నిర్మించడం అభివృఏద్ధి కాదా?. ప్రజల అవసరాలు వైద్యం, విద్య, ఉపాధి కల్పించకుండా రోడ్డులు వేస్తే అభివృఏద్ధి జరిగినట్లా?. సంక్షేమ పథకాలు ఇవ్వకూడదు అని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు ఎన్నికల ముందు అవే ఇస్తానంటున్నాడు. మూడు సార్లు చంద్రబాబుకి అధికారం ఇచ్చారు. ఏమి చేశారు?. వైస్సార్సీపీ ప్రభుత్వం పాలనలో సంస్కరణలు తెచ్చింది. సచివాలయాలు ఏర్పాటు చేసింది. అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తే పేదలు కోటీశ్వర్లు అయ్యారు. పేదల జీవన ప్రమాణాలు పెంచే పనులు ఈ ప్రభుత్వం చేసిందని మంత్రి ధర్మాన ప్రసాద రావు పేర్కొన్నారు.

## జగన్ పేదల ఆకలి తీరుస్తూ పాలిస్తున్నారు

### మంత్రి ధర్మాన ప్రసాదరావు

రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దుర్మార్గులను పెట్టి ప్రజలను బెదిరించి, భయపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగించేవాడని, వైయస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా, పేదరికం మాత్రమే చూసి సంక్షేమం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో జగన్ ఒక్కరేనని వెల్లడించారు. రూ. 2 లక్షల 40 వేల కోట్లు మేరకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ అందజేసారని, దీని కోసం ఏ ఒక్కరైనా ఎవరికైనా ఒక్క పైసా లంచం ఇచ్చారా అని ధర్మాన ప్రజలను ప్రశ్నించారు. ఆకలి చూసి, కన్నీరు తుడవడమే సీఎం జగన్ కు తెలుసునని, చంద్రబాబులా రాజకీయాలు చేసి లబ్ధిదారుల ఎంపిక ఏనాడూ చేయలేదని, ఆత్మగౌరవంతో పథకాలు తీసుకునేలా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. పేదలకు గూడు, నీడ కల్పించాలన్న లక్ష్యంతో రూ. 12,800 కోట్లతో భూమి కొనుగోలు చేసి 32 లక్షల ఇళ్లు నిర్మాణం చేయడానికి ముఖ్యమంత్రిగా జగన్ సంకల్పించారన్నారు. చంద్రబాబు గతంలో హామీలు ఇచ్చి అమలు చేయకుండా, ఇప్పుడు రాజమండ్రి వచ్చి వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే జగన్ కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తానని చెబుతున్నాడని ఎద్దేవా చేసారు. అధికారం ఇచ్చినవుడు నమ్మిన వారిని బాబు వంచించాడని, ఇప్పుడు అధికారం ఇమ్మని అడగడానికి బాబుకు ఏ అర్హత ఉందని ధర్మాన ధ్వజమెత్తారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాలనాపరమైన శాశ్వత సంస్కరణలను వైయస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టి పారదర్శకతను తీసుకువచ్చారన్నారు. నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ వంటి పథకాలతో జగన్ తీసుకువస్తున్న మార్పులు కేవలం ఓట్ల కోసం మాత్రం కాదని, ప్రజల జీవన స్థితుగతులు మార్చడానికేనని ధర్మాన ఉద్ఘాటించారు. చంద్రబాబు హయాంలో ఎరువుల బ్లాక్ మార్కెట్, విత్తనాల కోసం రైతుల క్యూల్లో కొట్లాట వంటి ఘటనలు జరిగేవని, జగన్ పాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామగ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేరి చేసి ఆదుకుంటున్నారని వివరించారు.

# వైసీపీ క్లియరెన్స్ సేల్

● పరిశ్రమల కోసమంటూ భూ కేటాయింపుల్లో అవకతవకలు ● కృష్ణపట్నం అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్ కోసం ఇచ్చిన 2,680 ఎకరాలు విషయంలో తేడాలు ● చీఫ్ సెక్రటరీ అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోకుండా ముఖ్యమంత్రి నిర్ణయాలు ● వైసీపీ దుకాణం బంద్ చేసేందుకు సిద్ధమైంది... అందుకే క్లియరెన్స్ కేటాయింపులు ● మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడులు ప్రోత్సహించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చామని పదే పదే గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం క్విడ్ ప్రోకో డీల్స్ తో కొన్ని కంపెనీలకు మాత్రమే అనుచిత లబ్ధి చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో చేసుకున్న రూ. 13 లక్షల కోట్లు ఎంఓయూలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దుకాణం బంద్ చేసే ముందు క్లియరెన్స్ సేల్ పెట్టి మార్కెటింగ్ చేసినట్లు, తమకు అనుకూలంగా ఉన్నవారికి నిబంధనలతో పని లేకుండా భూములు కట్టబెట్టిందన్నారు. పెట్టుబడుల ఆకర్షణకు స్థిరమైన పాలసీ లేకపోవడంతో నాలుగున్నరేళ్లలో లక్షల కోట్ల పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని, కనీసం రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించిన నాదెండ్ల మనోహర్ పరిశ్రమలు, పెట్టుబడుల శాఖలో చోటు చేసుకున్నా అవకతవకలపై మాట్లాడారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడానికి భారతదేశంలో అమలవుతున్న ఎస్ఈజెడ్ విధానాన్ని తీసుకొచ్చారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం పరిశ్రమలు స్థాపించే పారిశ్రామికవేత్తలకు భూములు ఇచ్చారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పారిశ్రామికవేత్తలను బెదిరించడం, వేధించడం మొదలుపెట్టారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేశారు. వీళ్ల బెదిరింపులు తట్టుకోలేక చాలా మంది పారిశ్రామికవేత్తలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన పరిస్థితి నెలకొంది. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వానికి ఒక స్థిరమైన పాలసీ లేకపోవడంతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి క్షీణించిందన్నారు. కృష్ణపట్నం అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్ కోసం 2,680 ఎకరాలు కేటాయిస్తూ అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సకాలంలో నిర్మించనందు వల్ల మీ సంస్థకు కేటాయించిన భూములు వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో ప్రాజెక్టు నిర్మించలేమని తాము బ్యాంకు గ్యారెంటీగా పెట్టిన రూ. 300 కోట్లు తిరిగి ఇచ్చేయాలని 2016 జనవరిలో ప్రభుత్వానికి ఉత్తరం రాసింది.

అయితే భూములు వెనక్కి తీసుకోకుండా అదే సంస్థలో భాగస్వామి అయిన రిలయన్స్ కు కట్టబెట్టింది. ఇలాంటి నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నేతృఎత్వంలోని స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమీక్షిస్తుంది. మొదట అల్ట్రా మెగా ప్రాజెక్టు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొనబోయిన శ్రీనివాస్, గాదె వెంకటేశ్వరరావు, పోతిన మహేష్, చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల రామ్మోహన్ రావు, మల్లినీడి బాబీ, డాక్టర్ పి.గౌతమ్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, నేరెళ్ళ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.500కే గ్యాస్ సిలిండర్ కోసం

# గ్యాస్ ఏజెన్సీల వద్దకు పోటెత్తిన జనం

● తమకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదంటున్న ఏజెన్సీలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటొక్కటీ అమలు చేస్తోంది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. మిగిలిన గ్యారంటీలను 100 రోజుల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆ పార్టీ నాయకులు ఇప్పటికే ప్రకటించారు. అలాగే, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం అమలు కావడానికి కేవైసీ తప్పనిసరి అనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో సూర్యాపేట జిల్లాలోని వినియోగదారులు పలు ఏజెన్సీల వద్దకు కేవైసీ కోసం వరుస కట్టారు. అయితే ఏజెన్సీల నిర్వాహకులు మాత్రం తమకు ఎలాంటి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, అలాగే కేవైసీ కోసం చివరి తేదీ అంటూ ఏమీ లేదని తెలిపారు. అయితే వినియోగదారులు మాత్రం తమ పనులు ఆవుకొని ఏజెన్సీల వద్ద వరుస కట్టారు.



# హిందుత్వ పునాదులతో సీఎం పీఠం కైవసం

## తెలివితేటలతో రాజకీయాల్లో రాణిస్తున్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

## సీనియర్లకు డిప్యూటీ ముఖ్యమంత్రులుగా చోటు

**తెలివి ఎంత ఉందో..హిందూత్వ పునాదులుకూడా అంతే గట్టిగా ఉన్నాయి. కత్తులతో, డిగ్రీలతో మధ్యప్రదేశ్ భవితవ్యాన్ని మార్చేయడానికి వచ్చారు అక్కడి కొత్త ముఖ్యమంత్రి మోహన్ యాదవ్. అనూహ్యంగా సీఎం అయిన మోహన్ యాదవ్ గురించి, కొత్త ఉప ముఖ్యమంత్రులుగా రాజేంద్ర శుక్లా మరియు జగదీష్ దేవదాల గురించి తెలుసుకోవాల్సిన విషయాలెన్నో ఉన్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**

మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 163 సీట్లు గెలుచుకుంది ముఖ్యమంత్రి )గా మోహన్ యాదవ్ ( ను ఎంపిక చేసినట్లు భారతీయ జనతా పార్టీ ప్రకటన మోహన్ యాదవ్‌తో పాటు ఇతర బీజేపీ పెద్దలను ఆశ్చర్యానికి గురి చేసింది.. అప్పటి నుంచి సీఎం ఎవరనే ఉత్కంఠ ఏర్పడింది. ముఖ్యమంత్రి రేసులో చాలా మంది పేర్లు వినబడ్డాయి. ఇందులో ప్రహ్లాద్ పటేల్, నరేంద్ర సింగ్ తోమర్, వీడీ శర్మ, జ్యోతిరాదిత్య సింధియా, కైలాష్ విజయవర్గీయ వంటి వారి పేర్లు ఉన్నాయి. ఇందులో కేంద్ర మంత్రులుగా ఉన్న వారు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాష్ట్రంలో డిసెంబరు 11న జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో . అందరినీ ఆశ్చర్యపరుస్తూ మోహన్ యాదవ్‌ను ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రకటించింది. . ఈ మేరకు ఆయన్ను పార్టీ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పటి వరకు ఈయన సీఎం రేసులో కూడా లేరు. ఈ సమావేశంలో తన పక్కన కూర్చున్న కొంతమంది ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో అవకాశం ఉందా అని మోహన్ యాదవ్ అడిగారు. కొద్ది క్షణాల తరువాత, అతను రాష్ట్ర మంత్రివర్గానికి నాయకత్వం వహిస్తాడని అతనికి తెలియదు. కొద్ది నిమిషాల్లో అదృష్టం తనను వరిస్తుందని ఆయనకు కూడా తెలియదు. . తాజా ఎన్నికల్లో దక్షిణ ఉజ్జయిని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పని చేశారు మోహన్ యాదవ్.

### క్రీడలపైనా అమితాశక్తి

మోహన్ యాదవ్ లో మరో టాలెంట్ కూడా ఉంది. ఈయన కత్తి, కర్ర సాములో కూడా నేర్పరి. ఈయన మధ్యప్రదేశ్ ఒలింపిక్స్ అసోసియేషన్ కు వైస్ ప్రెసిడెంట్ గా, రెజ్లింగ్ అసోసియేషన్ కు ప్రెసిడెంట్గా కూడా పని చేశారు. మోహన్ యాదవ్ అంటే ఆయన స్నేహితులకు చాలా ఇష్టమట. మోహన్ ను చూసి తాము చాలా నేర్చుకున్నామని వారు చెబుతారు. మోహన్ తన జీవితంలో ఎంతో ఉన్నత స్థానానికి ఎదిగారు. కానీ ఆయన చెవులు మాత్రం ఎప్పుడూ నేలను తాకుతూనే ఉంటాయి అని అంటున్నారు. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగఇ ఉండే గుణం మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ది అని పొగుడుతున్నారు. 58 ఏళ్ల మోహన్ యాదవ్ సరిగ్గా పదేళ్ల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2013లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో గెలిచి మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2020లో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వం ఆయనను కేబినెట్ మంత్రిగా నియమించింది. ఉన్నత విద్యాశాఖ బాధ్యతలు అప్పగించింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన.. వరుసగా మూడోసారి విజయం సాధించారు. మోహన్ యాదవ్‌కు ఆర్ఎస్ఎస్‌తో మంచి అనుబంధం ఉంది.

## బీజేపీతో సుదీర్ఘ అనుబంధం

యాదవ్ రాజకీయ నాయకుడు కాకముందు 1982లో ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఏబీవీపీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ఏబీవీపీలో చేరి.. మాధవ్ విజ్ఞాన్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ కో-సెక్రటరీగా ఎన్నికయ్యారు. దీని తరువాత, ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఆ తర్వాత బీజేపీలో చేరి 2004లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఏబీవీపీ నేషనల్ సెక్రటరీగా కూడా పని చేశారు. ఆ తరువాత ఆర్ఎస్ఎస్ లో యాక్టివ్ మెంబర్ అయ్యారు. ఆ టైమ్ లో మధ్యప్రదేశ్ డెవలప్ మెంట్ కు సంబంధించిన విషయాల్లో మోహన్ చురుగ్గా పాల్గొనేవారు. అదే ఆయనకు బీజేపీ పార్టీ టికెట్ వచ్చేలా చేసింది.



## డిప్యూటీ సిఎం రాజేంద్ర శుక్లా



2023 మధ్యప్రదేశ్ ఎన్నికలలో రాజేంద్ర శుక్లా 21,339 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్ర శర్మను ఓడించి వరుసగా ఐదవసారి రేవా అసెంబ్లీ నియోజకవర్గాన్ని గెలుచుకున్నారు. 1998 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన, కాంగ్రెస్ అభ్యర్థి పుష్పరాజ్ సింగ్ చేతిలో 1,394 ఓట్ల తేడాతో ఓడిపోయారు. తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో 2003లో రేవా నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి లేఖన్ సింగ్ పటేల్‌పై 56,208 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2008లో బహుజన్ సమాజ్ పార్టీ (%దీ్రా%) అభ్యర్థి డాక్టర్ అబ్దుల్ ముజీబ్ ఖాన్ అడ్వకేట్‌ను 26,110 ఓట్ల తేడాతో ఓడించడం ద్వారా శుక్లా మళ్లీ తన రేవా స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో రేవా నుంచి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి కృష్ణ కుమార్ గుప్తా (కేకే)పై 37,546 ఓట్ల తేడాతో శుక్లా విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో, శుక్లా మళ్లీ రేవా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అభయ్ మిశ్రాను 18,089 ఓట్ల తేడాతో ఓడించారు. వింద్ ప్రాంతంలోని రేవా నుండి బ్రాహ్మణ నాయకుడు మరియు ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన శుక్లా, అసెంబ్లీ ఎన్నికలకు నెలల ముందు శివరాజ్ సింగ్ చౌహాన్‌లో చేరారు. రాజేంద్ర శుక్లాకు పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ ) మరియు పబ్లిక్ రిలేషన్స్ విభాగాలు నిర్వహించారు. .రాజేంద్ర శుక్లా 2013 నుండి 2018 వరకు మధ్యప్రదేశ్‌లోని మూడవ శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రిత్వ శాఖలో మినరల్ రిసోర్సెస్, వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఉపాధి, మంత్రిగా కూడా పనిచేసారు.

### మంచి చదువరి

మోహన్ యాదవ్.. 25 మార్చి 1965లో ఉజ్జయినిలో జన్మించారు. మోహన్ యాదవ్ బాగా చదువుకున్నవారు. రాష్ట్రంలోనే అత్యంత విద్యావంతులైన నాయకులలో ఒకరు. అతను బిఎస్సీ, ఎల్ఎల్‌బి, ఎంఏ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఏ, పిహెచ్‌డి డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆయనకు భార్య సీమా యాదవ్, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజకీయాల్లోకి రాకముందు లాయర్ వృత్తిలో ఉన్న మోహన్ యాదవ్‌కు ఆర్ఎస్ఎస్‌తో సుదీర్ఘ అనుబంధం ఉంది. . రాజకీయ వేత్తగా కూడా ఈయనకు మంచి అనుభవం ఉంది. మోహన్ యాదవ్ కు హిందూత్వం మీద నమ్మకం ఎక్కువ. ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్గా ఉన్నప్పుడు రామ్ చరిత్ మానస్ ను అండర్ గ్రాడ్యుయేట్ లో ఒక పాఠం కింద పెట్టారు. అలాగే రామ్ సేతు నిర్మాణంలో ఉన్న గొప్పదనాన్ని కూడా పిల్లలకు పాఠాలుగా చెప్పాలని ఆదేశించారు. ప్రతీ కాలేజ్ లోనూ రామ్ చరిత్ మానస్ ను, యోగాలను తప్పనిసరి చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇవి స్టూడెంట్ డెవలప్ మెంట్ లో చాలా ఉపయోగపడతాయని మోహన్ యాదవ్ భావించారు.



## డిప్యూటీ సిఎం జగదీష్ దేవదా



జగదీష్ దేవదా 1990, 1993 మరియు 2003లో మధ్యప్రదేశ్ అసెంబ్లీకి సువాసరా నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. 1990 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సువాసరాలో కాంగ్రెస్ అభ్యర్థి పార్వతి ఆర్యపై దేవదా 15,428 ఓట్లతో విజయం సాధించారు. 1993 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సువాసరాలో కాంగ్రెస్ అభ్యర్థి గిరీష్‌పై దేవదా 5,443 ఓట్లతో విజయం సాధించారు. 1998 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, సువాసరాలో కాంగ్రెస్ అభ్యర్థి పుష్పా భారతీయ చేతిలో 4,098 ఓట్ల తేడాతో దేవదా ఓటమి పాలయ్యారు. 2003 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సువాసరాలో కాంగ్రెస్ అభ్యర్థి పుష్పా భారతీయపై 35,636 ఓట్ల తేడాతో దేవదా విజయం సాధించారు. 2008 నుండి మల్హార్‌ఘర్ నియోజకవర్గం నుండి 3,688 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్యామ్‌లాల్ జోక్‌చంద్‌ను ఓడించి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 2013 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో శ్యామ్‌లాల్ జోక్‌చన్ద్‌తో 6,571ట్ల ఆధిక్యం.తో మళ్లీ ఓడించి మల్హార్‌గఢ్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఓ 2018 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పరశురామ్ సిసోడియాపై దేవదా 11,872 ఓట్ల తేడాతో విజయం సాధించారు. . 2023 మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జగదీష్ దేవదా మల్హార్‌ఘర్ నియోజకవర్గంలో 59,024 ఓట్లతో స్వతంత్ర అభ్యర్థి శ్యామ్‌లాల్ జోక్‌చంద్‌పై ఆయన విజయం సాధించారు. 2023 ఎన్నికలకు ముందు, జగదీష్ దేవదా 2008, 2013 మరియు 2018లో మల్హార్‌ఘర్ నియోజకవర్గం నుండి వరుసగా మూడు ఎన్నికల్లో విజయం సాధించారు. .

## దుమ్ము రేపిన రింకూ

దుబాయి : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు దుమ్ము రేపారు. టీమిండియా తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అగ్ర స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోగా, నయా హిట్టర్ రింకూ సింగ్ ర్యాంకింగ్స్‌లోకి దూసుకొచ్చాడు. సౌతాఫ్రికాతో మంగళవారం జరిగిన రెండవ టీ20 మ్యాచ్‌లో సూర్య, రింకూ సింగ్ హాఫ్ సెంచరీలతో సత్తా చాటిన విషయం విదితమే. ఆ ఇన్నింగ్స్‌లతో ఆ ఇద్దరూ తమ ర్యాంకింగ్స్ మెరుగుపరచుకున్నారు. ఇప్పటికే అగ్ర స్థానంలో ఉన్న సూర్య రేటింగ్ పాయింట్స్ పెంచుకొని సమీప ప్రత్యర్థులకు అందనంత ఎత్తుకు వెళ్లిపోయాడు. ప్రస్తుతం సూర్య ఖాతాలో 865 రేటింగ్ పాయింట్స్ ఉండగా, రెండవ స్థానంలో ఉన్న మహమ్మద్ రిజ్వాన్ ఖాతాలో 787 పాయింట్స్ ఉన్నాయి. ఆ ఇద్దరి మధ్య వ్యత్యాసం 78 పాయింట్స్‌గా ఉంది. ఎయిడెన్ మార్క్‌రమ్ (785), బాబర్ ఆజామ్ ఆ ఇద్దరి తరువాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. టీమిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తన ఏడవ ర్యాంక్ నిలబెట్టుకున్నాడు. అనారోగ్యం కారణంగా అతను సౌతాఫ్రికాతో రెండవ టీ20 మ్యాచ్ ఆడలేదు. మరొక వైపు మెరుపు హాఫ్ సెంచరీతో సత్తా చాటిన రింకూ సింగ్ 46 స్థానాలు ఎగబాకి 59వ ర్యాంక్ అందుకున్నాడు. తెలుగు తేజం తిలక్ వర్మ 10 స్థానాలు మెరుగుపరచుకొని 55వ స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన అగ్ర స్థానం నిలబెట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో రెండవ టీ20 మ్యాచ్‌లో ఆడే అవకాశం దక్కకపోయినా అతని ర్యాంక్‌లో మార్పు రాలేదు. ప్రస్తుతం అతని టాప్ ర్యాంక్ కాపాడుకున్నప్పటికీ అఫ్గాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ రూపంలో అతనికి ప్రమాదం పొంచి ఉంది.



### ప్రపంచ కప్ ఫైనల్ ఓటమిపై

# తొలిసారిగా స్పందించిన రోహిత్




● భావోద్వేగ వీడియో ● తొలిసారిగా మాట్లాడిన రోహిత్ శర్మ
● కోలుకోలేకపోయానంటూ భావోద్వేగం

ముంబయి : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో ఓటమిపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలిసారిగా స్పందించాడు. కోట్లాది మంది భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ మనసులను గాయపరిచిన నాటి మ్యాచ్ మీద సుమారు 20 రోజుల తరువాత రోహిత్ శర్మ తన మనసులోని మాట బయట పెట్టాడు. ఆ ఓటమి నుంచి కోలుకుని ముందుకు వెళ్లడం చాలా కష్టమైందని అంటూ ఫైనల్ మ్యాచ్ తరువాత తాను ఎదుర్కొన్న సంఘర్షణను హిట్ మ్యాన్ వివరించాచు. ఇదే సమయంలో ప్రపంచ కప్ టోర్నీ మొత్తం భారత జట్టుకు మద్దతుగా నిలిచిన అభిమానులకు రోహిత్ శర్మ కృతజ్ఞతలు తెలియజేశాడు. 'కొన్ని రోజులు దాని నుంచి (ప్రపంచ కప్ ఫైనల్ ఓటమి) ఎలా బయట పడాలనేది నాకు అర్థం కాలేదు. నా కుటుంబం, స్నేహితులు, నా చుట్టుపక్కల ఉన్నవాళ్లు అందరూ దానిని మరచిపోయేలా చేసేందుకు చాలా సాయపడ్డారు. ఆ విషయాన్ని అంత త్వరగా జీర్ణించుకోలేం. కానీ మరచిపోయి ముందుకు వెళ్లడమే జీవితం. కానీ, అది చాలా కష్టమైన పని. చిన్నప్పటి నుంచి ప్రపంచ కప్ మ్యాచ్‌లు చూస్తూ నేను పెరిగా. ఫైనల్ మ్యాచ్ గెలవడమే అన్నింటి కంటే గొప్ప బహుమతి. మేము దాని కోసం కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్నాం. అయితే, అన్ని రోజులు దేని కోసమైతే కష్టపడ్డామో అది దొరకనప్పుడు, దేని కోసమైతే కలలు కన్నామో అది నెరవేరనప్పుడు నిరాశ కలుగుతుంది. అసహనం కూడా వస్తుంది' అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ప్రపంచ కప్ గెలిచేందుకు టీమ్ మొత్తం శాయశక్తులా కృషి చేసిందన్న రోహిత్ శర్మ జట్టులోని ప్లేయర్ల ప్రదర్శన పట్ల తాను గర్వపడుతున్నానని చెప్పాడు. 'ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఏ తప్పు జరిగిందని ఎవరైనా అడిగితే మా వైపు నుంచి మేము చేయవలసినదంతా చేశామని చెప్పగలను. ఎందుకంటే మేము పది మ్యాచ్‌లలో గెలిచాం. ఆ పది మ్యాచ్‌లలో కూడా తప్పులు చేశాం. తప్పులు చేయకుండా మ్యాచ్‌లు ఆడలేం. ఏ మ్యాచ్ కూడా పూర్తి పర్ఫెక్ట్‌గా ఆడలేం. వీలైనంత మేరకు పర్ఫెక్ట్‌గా ఆడేందుకు ప్రయత్నించాలి. అంతే. అదే మన చేతుల్లో ఉంది. జట్టు ప్రదర్శన పట్ల నేను గర్వపడుతున్నా. ఎందుకంటే ప్రతి ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో అటువంటి ప్రదర్శన చేయలేరు. ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్ వరకు మేము ఆడిన ఆట ప్రజలకు సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తుందని అనుకుంటున్నా' అని రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. 'ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్ తరువాత అన్నీ మరచిపోయి ముందుక వెళ్లడం చాలా కష్టమైంది. దీనితో ఎక్కడికైనా వెళ్లి అదంతా మరచిపోవాలని నిర్ణయించుకున్నా. కానీ, ఎక్కడికి వెళ్లినా జనం నా వద్దకు వచ్చి అభినందించేవారు. జట్టులోని ప్లేయర్ల ప్రదర్శనను ప్రశంసించేవారు. వారందరి తరఫున నేను కూడా ఫీలయ్యా. ఎందుకంటే ప్రపంచ కప్ మ్యాచ్‌ల కోసం ఎక్కడికి వెళ్లినా వారు ఘనంగా స్వాగతం పలికేవారు. ప్రపంచ కప్ ట్రోఫీని సగర్వంగా పైకి ఎత్తాలని మాతో పాటు వారు కూడా బలంగా కోరుకున్నారు. మ్యాచ్ కోసం ఎక్కడికి వెళ్లినా మాకు మద్దతుగా నిలిచారు. స్టేడియానికి వచ్చినవారితో పాటు, ఇళ్లలో టీవీలు చూస్తూ కూడా మమ్మల్ని ప్రోత్సహించారు. వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని రోహిత్ శర్మ చెప్పాడు. 'ఒకటిన్నర నెలల పాటు మాకు అందించిన ప్రోత్సాహానికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. మేము వారిని నిరాశ పరిచాం. అయితే అభిమానులు నా దగ్గరకు వచ్చి మమ్మల్ని చూసి గర్వపడుతున్నామని చెప్పడం నాకు సంతోషం ఇచ్చింది. ఆ బాధ నుంచి వారితో పాటు నేను కూడా కోలుకున్నాను. ప్రజల నుంచి కోపం కాకుండా ఇటువటి ప్రేమను చూడడం చాలా మంచిగా అనిపించింది. మరొక గొప్ప బహుమతి కోసం అన్నీ మరచిపోయి మళ్లీ కొత్తగా పని మొదలు పెట్టడానికి అది చాలా స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుంది' అని రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు.

## కోహ్లీ రికార్డును సమం చేసిన సూర్య




కెబర్హా : టీ20 ఫార్మాట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ మంగళవారం రాత్రి దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ టీ20 మ్యాచ్‌లో రాణించారు. 155కి పైగా స్ట్రైక్ రేటుతో వేగంగా ఆడిన సూర్య 36 బంతుల్లోనే 56 పరుగులు రాబట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 180 పరుగులు సాధించడంలో సూర్య అత్యంత కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో అతను కెరీర్‌లో కీలకమైన మైలురాయి చేరుకున్నాడు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో వేగంగా 2,000 పరుగులు పూర్తి చేసుకున్న భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. కేవలం 56 ఇన్నింగ్స్‌ల్లోనే సూర్య రెండు వేల రన్స్ సాధించాడు. దీనితో కింగ్ విరాట్ కోహ్లీ రికార్డును సూర్య సమం చేశాడు. విరాట్ కూడా 56 ఇన్నింగ్స్‌లో 2,000 పరుగుల మైలురాయి చేరుకున్నాడు. ఇప్పుడు దానిని సూర్య సమం చేసినట్లు అయింది. కెరీర్‌లో కీలక మైలురాయిని చేరుకున్న కెప్టెన్‌కు బీసీసీఐ అభినందనలు తెలిపింది. ఎక్స్ వేదికగా పోస్ట్ షేర్ చేసింది. ఇక వేగంగా రెండు వేల పరుగులు పూర్తి చేసుకున్న భారత బ్యాట్స్‌మెన్లలో కేఎల్ రాహుల్ మూడవ స్థానంలో ఉన్నాడు. అతను 58 ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయిని సాధించాడు. రోహిత్ శర్మ 77 ఇన్నింగ్స్‌లలో రెండు వేల పరుగులు పూర్తి చేయడం గమనార్హం. ఇక అంతర్జాతీయంగా చూస్తే 2,000 పరుగుల మైలురాయిని వేగంగా చేరుకున్న ఆటగాళ్లలో పాకిస్తాన్ బ్యాటర్లు బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్ అగ్ర స్థానంలో ఉన్నారు. వారిద్దరూ 52 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ రికార్డు అందుకున్నారు.

## అందుకే ఓడిపోయాం : తిలక్ వర్మ



కెబర్హా: వర్షంతో పాటు తడి ఔట్‌ఫీల్డ్ కారణంగానే సౌతాఫ్రికా చేతిలో ఓటమి పాలయ్యామని టీమిండియా యువ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ అన్నాడు. మూడు టీ20 మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన తిలక్ వర్మ వర్షం తమ విజయవకాశాలను దెబ్బ తీసిందని చెప్పాడు. 'పవర్ ప్లేలో మేము కాస్త ఎక్కువగా పరుగులు ఇచ్చుకున్నాం. కానీ ఆ తరువాత అద్భుతంగా పుంజుకొని ఆతిథ్య జట్టును కట్టడి చేశాం. చిత్తడిగా మారిన ఔట్‌ఫీల్డ్‌తో బంతిపై మాకు పట్టు చిక్కలేదు. కానీ మేము అద్భుతంగా బ్యాటింగ్ చేశాం. సౌతాఫ్రికాలో ఆడడం ఎప్పుడూ బాగానే ఉంటుంది. కాస్త సవాల్ కూడా ఎదురవుతోంది. ఈ పరిస్థితులకు తగినట్లు మేం బాగా సన్నద్ధం అయ్యాం. కఠిన పరిస్థితుల్లోనూ మేము అద్భుతంగా బ్యాటింగ్ చేశాం. ఈ రోజు ఓపెనర్లు ఆశించిన రీతిలో రాణించలేకపోయారు. కానీ ఆ తరువాత సూర్య, నేను, రింకూ సింగ్ మంచి రిథమ్‌తో బ్యాటింగ్ చేసి పోరాడే లక్ష్యాన్ని అందుకున్నాం. కానీ వర్షంతో పాటు చిత్తడిగా మారిన ఔట్‌ఫీల్డ్ మా విజయవకాశాలను దెబ్బ తీసింది. మేము బ్యాటింగ్ చేసేటప్పుడు పిచ్ కాస్త నెమ్మదిగా ఉన్నట్లు నాకు అనిపించింది. ముఖ్యంగా కొత్త బంతి బాగా సీమ్ అయింది. ఆ తరువాత స్పిన్నర్లకు అనుకూలించింది. దాంతో ఎయిడెన్ మార్క్‌రమ్, టబ్రైజ్ షంసీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఆ ఇద్దరూ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మేము 20 పరుగులు తక్కువ చేశాం. లేకుంటే సునాయాసంగా 200 పరుగుల మార్క్ దాటేవారం' అని తిలక్ వర్మ చెప్పుకొచ్చాడు.

# కేఎల్ రాహుల్ సర్‌ప్రైజింగ్ డెసిషన్




● ఇక సరికొత్త పాత్రలో ● టీ20ల్లోనూ మిడిలార్డర్‌లో ఆడాలని నిర్ణయం
● వచ్చే ఐపీఎల్ సీజన్లో మిడిలార్డర్‌లో ఆడేందుకు ప్లాన్
● లక్నో సూపర్ జెయింట్స్‌తో చర్చలు

బెంగళూరు : సౌతాఫ్రికాతో వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న కేఎల్ రాహుల్ టెస్ట్ మ్యాచ్‌లలోను ఆడనున్న సంగతి విదితమే. వన్డేల్లో బ్యాటర్‌గా మాత్రమే ఆడే అవకాశం కనిపిస్తుండగా టెస్ట్ మ్యాచ్‌లలో మాత్రం అతను వికెట్‌కీపర్‌గానూ ఆడనున్నాడు. ఇప్పటి వరకు ఓపెనర్‌గా ఎక్కువ మ్యాచ్‌లలో ఆడిన రాహుల్ జట్టు ప్రయోజనాలు. టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడడమే లక్ష్యంగా కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇక నుంచి టెస్ట్ మ్యాచ్‌లు, వన్డే మ్యాచ్‌లతోపాటు టీ20 మ్యాచ్‌లలోను మిడిలార్డర్‌లోనే ఆడాలని రాహుల్ నిర్ణయించుకున్నాడు. వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మిడిలార్డర్‌లో ఆడిన రాహుల్ భారత విజయాల్లో కీలక పాత్ర పోషించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో కూడా మిడిలార్డర్‌లో ఆడాలని రాహుల్ డిసైడ్ అయ్యాడు. ఐపీఎల్‌లో మిడిలార్డర్‌లోను సత్తా చాటడం ద్వారా వచ్చే టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లోనూ వికెట్‌కీపర్ కమ్ మిడిలార్డర్ బ్యాటర్ స్థానాన్ని సొంతం చేసుకోవాలని రాహుల్ భావిస్తున్నాడు. వచ్చే సీజన్‌లో తాను మిడిలార్డర్‌లో ఆడే విషయాన్ని లక్నో సూపర్ జెయింట్స్ మేనేజ్‌మెంట్‌తో రాహుల్ చర్చిస్తున్నాడు. లక్నో జట్టులో క్వింటన్ డికాక్, కైల్ మేయర్స్‌తో పాటు కొత్తగా తీసుకున్న దేవ్‌దత్ పడిక్కల్ కూడా ఓపెనర్లుగా ఉన్నారు. దీనితో రాహుల్ మిడిలార్డర్‌లో ఆడడం వల్ల పెద్ద ఇబ్బంది ఏమీ ఉండదు. ఇప్పటికే టెస్ట్ మ్యాచ్‌లు, వన్డే మ్యాచ్‌లలో వికెట్‌కీపర్ కమ్ మిడిలార్డర్ బ్యాటర్‌గా ఆడుతున్న రాహుల్ టీ20 మ్యాచ్‌లలో మిడిలార్డర్‌లో ఆడాలంటే స్ట్రైక్ రేట్ మెరుగుపరచుకోవాలి. ఈ విషయాన్ని గుర్తించిన రాహుల్ అందుకు తగినట్లుగా తన బ్యాటింగ్ శైలి మార్చుకునేందుకు కృషి చేస్తున్నాడు. వాస్తవానికి రాహుల్ కెరీర్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఓపెనర్‌గానే ఆడాడు. అతను 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 44 టెస్ట్ మ్యాచ్‌లు, 23 వన్డే మ్యాచ్‌లు, 55 టీ20 మ్యాచ్‌లలో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఆసియా కప్ టోర్నమెంట్‌తో పాటు, వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మిడిలార్డర్‌లో రాహుల్ రాణించాడు. వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో 10 మ్యాచ్‌లలో 75కి పైగా యావరేజ్‌తో 452 పరుగులు చేశాడు. 2022 టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసిన తరువాత యువ ఆటగాళ్లనే టీ20 మ్యాచ్‌లలో ఆడించాలని బీసీసీఐ నిర్ణయించింది. అప్పటి నుంచి కోహ్లి, రోహిత్, రాహుల్ వంటి సీనియర్లు ఒక్క టీ20 మ్యాచ్‌లోనూ ఆడలేదు. కానీ తాను ఇదే ఫామ్ కొనసాగించి మిడిలార్డర్‌లో కీలక ప్లేయర్‌గా నిరూపించుకోగలిగితే వచ్చే టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడవచ్చనేది రాహుల్ వ్యూహంగా కనిపిస్తోంది. ఒకవేళ టీ20 మ్యాచ్‌లలో భారత్ తరఫున ఆడే అవకాశం రాకపోయినా లక్నో జట్టులోని ఇతర ఆటగాళ్లను ఓపెనర్లుగా ఆడించే ఛాన్స్ లభిస్తుంది. మొత్తానికి ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఓపెనర్‌గా ఆడిన రాహుల్ ఇక నుంచి ఫినిషర్‌గా బరిలోకి దిగబోతున్నాడు.

## అర్జున అవార్డు రేసులో టీమిండియా పేసర్ షమీ పేరు సిఫార్సు చేసిన బీసీసీఐ



న్యూఢిల్లీ : భారత ప్రభుత్వం అందజేసే ప్రతిష్ఠాత్మక క్రీడా పురస్కారాలలో రెండవ అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డును ఈ ఏడాది టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ దక్కించుకోబోతున్నాడా ? అంటే అవుననే అంటున్నాయి భారత క్రికెట్ వర్గాలు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖకు ప్రత్యేకంగా సిఫారసు చేసినట్లు సమాచారం. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో షమీ ఏడు మ్యాచ్‌లలోనే 24 వికెట్లను తీసిన విషయం విదితమే. ఆ టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించినవారిలో షమీ అగ్ర స్థానంలో ఉన్నాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో తొలి నాలుగు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న షమీ న్యూజిలాండ్‌తో ధర్మశాల వేదికగా ముగిసిన మ్యాచ్‌లో ఎంట్రీ ఇచ్చి అద్భుత ప్రదర్శనలతో రాణించాడు. భారత్ ఫైనల్ చేరడంలో షమీది కీలక పాత్ర. వరల్డ్ కప్ టోర్నమెంట్ తరువాత విరామం తీసుకుంటున్న షమీ త్వరలోనే సౌతాఫ్రికా వేదికగా జరగవలసి ఉన్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సీరీస్ కోసం సిద్ధం అవుతున్నాడు. ఈ నెల 26 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగవలసి ఉంది. ఇక క్రీడా అవార్డుల విషయానికి వస్తే, 12 మంది సభ్యులతో కూడిన కమిటీ ఈ ఏడాది మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న, అర్జున ఇతర అవార్డుల ఎంపికపై దృష్టి సారించింది. ఈ కమిటీకి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఎఎం ఖన్విల్కర్ అధ్యక్షత వహిస్తున్నారు. ప్రస్తుతం భారత జట్టుకు క్రికెట్ ఆడుతున్నవారిలో విరాట్ కోహ్లీ (2013), రవిచంద్రన్ అశ్విన్ (2014), రోహిత్ (2015), అజింక్యా రహానే (2016), రవీంద్ర జడేజా (2019) అర్జున అవార్డు దక్కించుకున్నవారిలో ఉన్నారు.

# ట్రావిస్ హెడ్‌కు జాక్‌పాట్

● ప్రమోషన్ ఇచ్చిన క్రికెట్ ఆస్ట్రేలియా ● వైస్ కెప్టెన్‌గా నియమించిన క్రికెట్ బోర్డు
● భావి కెప్టెన్‌గా తీర్చిదిద్దాలనే యోచనలో క్రికెట్ ఆస్ట్రేలియా




బ్రిస్బేన్ : డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు ఇటీవల ముగిసిన వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రమోషన్ ఇచ్చింది. స్టీవ్ స్మిత్‌తో పాటు అతనికి వైస్ కెప్టెన్సీని కట్టబెట్టింది. తద్వారా హెడ్‌ను లీడర్‌షిప్ గ్రూప్‌లోకి తీసుకుంది. పాకిస్తాన్‌తో జరగనున్న తొలి టెస్ట్ మ్యాచ్‌కు జట్టును ఎంపిక చేసిన సందర్భంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకుంది. దీనితో భావి టెస్ట్ కెప్టెన్‌గా హెడ్‌ను తీర్చిదిద్దనున్నారు. టిమ్ పెయిన్ కెప్టెన్‌గా ఉన్న సమయంలో కమిన్స్‌తో పాటు హెడ్ కూడా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అప్పటి వరకు వెస్ కెప్టెన్లుగా ఉన్న మిచెల్ మార్ష్, జోష్ హేజిల్‌వుడ్‌లను 2019 ఫిబ్రవరిలో కమిన్స్, హెడ్ రీప్లేస్ చేశారు. కానీ, 2019-20లో సొంత గడ్డ మీద భారత్‌తో జరిగిన సీరీస్‌లో హెడ్‌ను ఆడించలేదు. దీనితో అతను వైస్ కెప్టెన్సీని కోల్పోయాడు. కానీ, కొంత కాలంగా అన్ని ఫార్మాట్లలోనూ అద్భుతంగా ఆడుతున్న హెడ్ మరొక సారి వైస్ కెప్టెన్సీని దక్కించుకున్నాడు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హెడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించినట్లు కమిన్స్ తెలిపాడు. 2021 నవంబర్‌లో ఆస్ట్రేలియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన కమిన్స్ జట్టును అద్భుతంగా ముందుకు నడుపుతున్నాడు. అయితే, తాను సుదీర్ఘ కాలం కెప్టెన్‌గా కొనసాగలేనని అతను చెబుతున్నాడు. అదే సమయంలో వైస్ కెప్టెన్ స్మిత్‌కు 34 ఏళ్లు వచ్చాయి. అతను మరొక సారి పర్మనెంట్ కెప్టెన్ కావడం కుదరకపోవచ్చు. ఈ నేపథ్యంలోనే 29 ఏళ్ల హెడ్‌ను భావి కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. భవిష్యత్తులో హెడ్ కచ్చితంగా కెప్టెన్ అవుతాడని గ్యారంటీగా చెప్పలేం కానీ, అతనికి ఒక అవకాశం ఇస్తున్నామని కమిన్స్ తెలిపాడు. హెడ్ 21 ఏళ్ల వయసులోనే షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో సౌత్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2017-18లో అడిలైడ్ స్ట్రైకర్స్‌కు బీబీఎల్ టైటిల్ అందించాడు. అతను ఆస్ట్రేలియా-ఏ జట్టుకు సైతం కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు వైస్ కెప్టెన్‌గా పని చేసే అనుభవం అతనికి భవిష్యత్తులో ఉపయోగపడనున్నది. పాకిస్తాన్‌తో టెస్ట్ సీరీస్‌లో ఒకవేళ కమిన్స్ అందుబాటులో లేకపోతే సీనియర్ వైస్ కెప్టెన్‌గా కొనసాగనున్న స్మిత్ ఫస్ట్ ఛాయిస్ స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గత రెండు సంవత్సరాలలో కమిన్స్ నాలుగు టెస్ట్ మ్యాచ్‌లకు దూరం కాగా ఆ మ్యాచ్‌లలో స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2014-18 కాలంలో స్మిత్ 34 టెస్ట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియాకు సారథ్యం వహించాడు.

## నంబర్ 1 బౌలర్ జట్టులో లేడు

● ఏమిటీ ప్రయోగాలు? ● సూర్య స్పష్టత ఇవ్వాలి ● గౌతమ్ గంభీర్



న్యూఢిల్లీ : కెబర్హా వేదికగా దక్షిణాఫ్రికాతో మంగళవారం జరిగిన రెండవ టీ20 మ్యాచ్‌లో టీమిండియా అయిదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 19.3 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. అనంతరం వర్షం కారణంగా టార్గెట్‌ను సౌతాఫ్రికాకు 15 ఓవర్లలో 152గా నిర్ణయించారు. ఆతిథ్య జట్టు 13.5 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి విజయాన్ని సాధించింది. అయితే, తుది జట్టులో శ్రేయస్ అయ్యర్, రవి బిష్ణోయ్, రుతురాజ్ గైక్వాడ్ లేకపోవడంపై మాజీ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ ముందు టీమిండియా మరి నాలుగు టీ20 మ్యాచ్‌లే ఆడనున్న నేపథ్యంలో మితిమీరిన ప్రయోగాలపై వారు మండిపడ్డారు. సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ, 'మూడవ స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు బదులుగా తిలక్ వర్మ వచ్చాడు. వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో టీమిండియాలో ఆరుగురు కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఉన్నారు. కానీ సౌతాఫ్రికా రెండవ టీ20 మ్యాచ్‌లో చూడండి. ఒకరు లెఫ్ట్ హ్యాండర్, మరొకరు రైట్ హ్యాండర్. భారత్ బ్యాటింగ్ స్టైల్‌లో ఇదే అతిపెద్ద మార్పు. అయితే, అవి వన్డే మ్యాచ్‌లు, ఇవి టీ20 మ్యాచ్‌లు. వన్డే బ్యాటింగ్ లైనప్ నుంచి మార్పు కోసం ఇలా ట్రై చేస్తున్నారో లేదా మెరిట్‌తో ఆటగాళ్లను ఎంపిక చేశారో తెలియదు. కానీ రుతురాజ్, శ్రేయస్ జట్టులో లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది' అని అన్నాడు. పీయుష్ చావ్లా మాట్లాడుతూ, 'ఆస్ట్రేలియా సీరీస్‌లో రవి బిష్ణోయ్ గొప్పగా రాణించాడు. అంతే కాకుండా, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచాడు. అతనిని జట్టులో ఎంపిక చేయవలసింది. బెంచ్‌కు పరిమితం కావడం అతనిపై కచ్చితంగా ప్రభావం చూపుతుంది' అని అన్నాడు. గంభీర్ మాట్లాడుతూ, 'శ్రేయస్‌ను పక్కన పెట్టడం గురించి నాకేం అర్థం కావడం లేదు. చివరి టీ20 మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. లెఫ్ట్ హ్యాండర్ కోసం తీసుకోలేదా? లేదా శ్రేయస్‌కు గాయమైందా? దీని గురించి టీమ్ మేనేజ్‌మెంట్‌కే తెలియాలి. ఇక ప్రపంచ నంబర్ వన్ బౌలర్ రవి బిష్ణోయ్‌ను తుది జట్టు నుంచి తప్పించారు. దీనిపై కెప్టెన్ సూర్యకుమార్, టీమ్ మేనేజ్‌మెంట్ స్పష్టత ఇవ్వాలి' అని అన్నాడు.

# ఓ మై బేబీ అంటూ... గుంటూరు కారం



సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో 'అతడు', 'ఖలేజా' వంటి కల్ట్ క్లాసిక్ సినిమాలు వచ్చాయి. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్ కాంబినేషన్, ఎన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ తో చేతులు కలిపింది. తమ సంస్థలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'గుంటూరు కారం' కోసం అగ్ర నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చిన్నబాబు) ఈ కలయికను తీసుకువచ్చారు.
సూపర్ స్టార్ మహేష్ అభిమానులు ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం యొక్క మొదటి టీజర్ వైరల్గా మారింది మరియు మహేష్ బాబు యొక్క కొత్త మాస్ లుక్ను అభిమానులు ఎంతగానో ఇష్టపడ్డారు. నవంబర్ 11న చిత్ర బృందం మొదటి గీతం ధమ్ మసాలాని విడుదల చేయగా, అది తెలుగు ఆల్బమ్లలో టాప్ చార్ట్బస్టర్లలో ఒకటిగా నిలిచింది.
ఇప్పుడు మేకర్స్ మెలోడియస్ సౌండ్ట్రాక్ ఓ మై బేబీని రెండవ గీతంగా విడుదల చేశారు. ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఆయన ధమ్ మసాలా పాటకు వచ్చిన స్పందనతో చాలా సంతోషంగా ఉన్నారు. అలాగే ఈ మెలోడీ గీతానికి కూడా అద్భుతమైన స్పందన లభిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.
త్రివిక్రమ్-మహేష్ బాబు, త్రివిక్రమ్-థమన్ కలయికల్లో పలు చార్ట్బస్టర్ ఆల్బమ్లు వచ్చాయి. ఇప్పుడు 'గుంటూరు కారం' కూడా మరో భారీ చార్ట్ బస్టర్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలను నిజం చేస్తూ "ధమ్ మసాలా" బాటలోనే ఓ మై బేబీ పాట కూడా భారీ చార్ట్బస్టర్గా మారనుంది. ఈ పాట శీతాకాలపు ఉదయం ఆనందకరమైన మెలోడీని వింటూ పొగలు కక్కే కాఫీ తాగుతున్న అనుభూతిని కలిగిస్తుందని బృందం పేర్కొంది.
ఈ మెలోడీ గీతాన్ని అత్యంత ప్రతిభావంతులైన గాయకులలో ఒకరైన శిల్పా రావు పాడారు. ఈ సోల్ ఫుల్ మెలోడీకి 'సరస్వతి పుత్ర' రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. శిల్పా రావు యొక్క మనోహరమైన స్వరం ఈ పాటకు ఎంతో అందాన్ని తీసుకొచ్చింది. రామజోగయ్య సాహిత్యానికి ఆమె స్వరం తోడై మ్యాజిక్ చేసింది. సంగీతం, సాహిత్యం, గాత్రం అన్నీ అద్భుతంగా కుదిరిన ఈ పాట శ్రోతలను కట్టిపడేస్తోంది.

## రవితేజ, హరీష్‌శంకర్ కాంబో



మ్యాజికల్ కాంబో మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించనున్న ఎంటర్టైనర్ కోసం మూడోసారి చేతులు కలిపారు. వివేక్ కూచిభొట్ల ఈ చిత్రానికి సహ నిర్మాత. హరీష్ శంకర్ని దర్శకుడిగా పరిచయం చేసింది రవితేజ అయితే, రవితేజకు మాస్ మహారాజా ట్యాగ్ ఇచ్చింది హరీష్. మరోవైపు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రవితేజ నటించిన ధమాకా చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. దీంతో ఈ మాస్, క్రేజీ కాంబినేషన్లో చిత్రం ధమకేధార్ ఎంటర్టైనర్ను అందించబోతోంది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమాని ఈరోజు అధికారికంగా అనౌన్స్ చేశారు. హరీష్ శంకర్ తన హీరోలను మ్యాసియస్ట్ అవతార్లో చూపించడంలో దిట్ట. రవితేజతో హరీష్ చేసిన గత చిత్రం మిరపకాయ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ కాంబినేషన్లో సినిమా కోసం అభిమానులు, మాసెస్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా ఎలాంటి మాస్ ఎలిమెంట్స్ను కలిగి ఉంటుందో తెలియజేయడానికి ..ఈసారి మాస్ రీయూనియన్ స్పైసీగా ఉంటుంది అని మేకర్స్ అనౌన్స్ చేశారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్తో రూపొందనున్న ఈ ప్రాజెక్ట్ కోసం హరీష్ శంకర్ ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేయనున్నారు.

## భరతనాట్యం డుగు డుగు సాంగ్



దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్య తేజ ఏలే హీరోగా పరిచయం అవుతున్న యూనిక్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'భరతనాట్యం'. 'సినిమా ఈజ్ ది మోస్ట్ బ్యూటీఫుల్ ఫ్రాడ్ ఇన్ ది వరల్డ్' అనేది క్యాప్షన్. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఈ రోజు బ్లాక్బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ చిత్రం నుంచి 'డుగు డుగు' పాటని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ వివేక్ సాగర్ ఈ పాట కోసం మాస్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్ ని స్కోర్ చేశారు. క్యాచి ట్యూన్, ఎనర్జిటిక్ బీట్స్ తో స్వరపరిచిన ఈ పాట ఇన్స్టంట్ హిట్ గా నిలుస్తోంది. సినిమా, నిజ జీవితాన్ని పోలుస్తూ కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ మాస్ని ఆకట్టుకునేలా వున్నాయి. స్టార్ సింగర్ మంగ్లీ హైపిచ్ వోకల్స్‌తో ఈ పాటకు మరింత ఎనర్జీ తీసుకొచ్చారు. శేఖర్ మాస్టర్ కోరియోగ్రాఫ్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజువల్స్, సెట్స్ చాలా గ్రాండ్‌గా వున్నాయి. పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్పై పాయల్ సరాఫ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్. ఈ చిత్రంలో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. వెంకట్ ఆర్ శాక మూరి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవితేజ గిరిజాల ఈ చిత్రానికి ఎడిటర్.

## ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ అందరినీ కట్టిపడేస్తుంది



బేబి చిత్రంతో యువ ప్రేక్షకులను అలరించిన కథానాయకుడు విరాజ్ అశ్విన్. ఆ చిత్రంతో లవర్బాయ్ ఇమేజ్ను సొంతం చేసుకున్న ఈ యువ కథానాయకుడు హీరోగా నటించిన తాజా చిత్రం జోరుగా హుషారుగా. పూజిత పొన్నాడ కథానాయిక. అనుప్రసాద్ దర్శకుడు. నిరీష్ తిరువిధుల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో విరాజ్ అశ్విన్తో జరిపిన ఇంటర్వ్యూ ఇది. బేబి చిత్రం హిట్ అవుతుందని అనుకున్నాం. కానీ ప్రేక్షకులు ఇంత పెద్ద బ్లాక్బస్టర్ ఇస్తారని అనుకోలేదు. బేబి తరువాత చాలా ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను బాధ్యతగా, చాలా సెలెక్టివ్గా వెళుతున్నాను. ఒక హిట్ సినిమా తరువాత వస్తున్న సినిమాకు ఎంత పెద్ద హెల్ప్ అవుతుందనడానికి జోరుగా హుషారుగా మంచి ఉదాహరణ. బేబి తరువాత వస్తున్న ఈ సినిమాపై అందరిలోనూ మంచి పాజిటివ్ వైబ్స్ వున్నాయి. నాకైతే వ్యక్తిగతంగా కాస్త ప్రెజర్గా వున్న సినిమా తప్పకుండా సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందన్న నమ్మకం వుంది. ఆ చిత్రంలో ధనిక యువకుడిగా కనిపించాను. ఈ చిత్రంలో ఓ మిడిల్ క్లాస్ అబ్బాయిగా కనిపిస్తాను. చేనేత కుటుంబానికి చెందిన యువకుడిగా నాలో చాలా ఎమోషన్స్ వుంటాయి. ఎన్నికష్టాలున్నా మనసులో దాచుకుని బయటికి సంతోషంగా కనిపించే యువకుడిగా నా పాత్ర అందరిని ఎంటర్టైన్ చేసే విధంగా వుంటుంది. పర్సనల్గా నాకు నా పాత్ర ఎంతో కనెక్ట్ అయ్యింది. బేబిలో పాత్రకు పూర్తి భిన్నమైన పాత్రలో కనిపిస్తాను. ముందుతో పోల్చితే హీరోగా చాలా ఆఫర్లు వస్తున్నాయి. బేబీ తరువాత దాదాపు అన్ని జానర్ల కథలు విన్నాను. అయితే బేబి ప్రభావంతో ఎక్కువగా లవర్బాయ్ పాత్రలే వస్తున్నాయి. అయితే నేను మాత్రం కథ, నా పాత్ర నచ్చితే సినిమా ఒప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. ఈ చిత్రంలో ముఖ్యంగా ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ అందర్ని కట్టిపడేస్తుంది. ఒక మిడిల్ క్లాస్ ఫాదర్ తన కొడుకును సక్సెస్ఫుల్ చేయడానికి ఎలాంటి త్యాగాలు చేశాడు? ఫ్యామిలీ కోసం కొడుకు ఏం చేశాడు? అనేది ఎంతో ఎమోషన్గా వుంటుంది.

## మాయా టీజర్ లాంచ్



విన్ క్లౌడ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ. రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ టీజర్ విడులైంది. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టపడేసేలా ఉంటుందని తాజా టీజర్ రుజువు చేసింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియా సమావేశం నిర్వహించారు. హీరోయిన్ సిరి చందన మాట్లాడుతూ.. ముందుగా డైరెక్టర్ రమేష్ నానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన లాంటి కూల్ డైరెక్టర్ని ఎక్కడా చూడలేదని ప్రశంసించారు. హీరో కిరణ్ చాలా సపోరిటీవ్ అని, ఆయనతో పోటీపడి నటించానని తెలిపారు. ఎస్తర్ నోర్హానా ఇండస్ట్రీలో ఇంత పెద్ద పేరున్నా.. సెట్ లో టీం అందరితో కలిపోయారన్నారు. మాయా చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరూ ఎంతో హార్డ్ వర్క్ చేశారని, టీం వర్క్ చాలా నచ్చిందని తెలిపారు. త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకి రాబోతుందని కచ్చితంగా అందరికి నచ్చుతుందని అన్నారు. డైరెక్టర్ రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పిన వెంటనే ఒప్పుకున్నానని హీరో కిరణ్ ఆవల తెలిపారు. చిన్న సినిమాలను తొక్కేసారని చాలామంది చెప్తుంటారు, కానీ సినిమాలో విషయం ఉంటే ఎవరు తొక్కలేరని మా చిత్రం నిరూపిస్తుందని నమ్మకంగా తెలిపారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ నుంచి పోస్ట్ ప్రొడక్షన్ వరకు టీం వర్క్ తో పూర్తి చేసామని, ఇక డైరెక్టర్స్ టీం ల్యాబ్ లో సైంటిస్టుల్లా ప్రతిరోజు చాలా శ్రమించే వారిని పేర్కొన్నారు. చాలా క్లారిటీతో చేశారని ప్రశంసించారు. సినిమాలో ఒక ముఖ్యపాత్రలో నటించిన సురేష్ కొండేటి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిండం ప్రేక్షకులను మెప్పిస్తుంది
### అవసరాల శ్రీనివాస్





ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీ రావు ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. మీడియాతో ముచ్చటించిన అవసరాల శ్రీనివాస్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమా కథ చెప్పేముందు నాకు దర్శకుడు తీసిన స్మోక్ అనే షార్ట్ ఫిల్మ్ చూపించారు. ఆ షార్ట్ ఫిల్మ్ నాకు ఎంతగానో నచ్చింది. ముఖ్యంగా క్లైమాక్స్ ట్విస్ట్ మెప్పించింది. రచయితగా, దర్శకుడిగా ఆయనలో మంచి ప్రతిభ ఉందని అర్థమైంది. ఆ తర్వాత కథ కూడా నచ్చడంతో ఈ చిత్రం ఖచ్చితంగా బాగా చేయగలరనే నమ్మకంతో పిండం చేయడానికి అంగీకరించాను. కథ చాలా బాగుంది. కానీ పిండం టైటిల్ విషయంలో మరోసారి ఆలోచించండని దర్శకుడితో మామూలుగా అన్నాను. అప్పుడు దర్శకుడు చెప్పిన సమాధానం ఏంటంటే.. చావు పుట్టుకల్లో పిండం ఉంటుంది. మనిషి జన్మించడానికి ముందు పిండం రూపంలో ఉంటాడు. అలాగే మరణించిన తర్వాత పిండం పెడతాము అని చెప్పారు. పైగా ఈ సినిమా కథ కూడా పిండం అనే టైటిల్‌కి ముడిపడి ఉంటుంది. ఈ కథకి సరిగ్గా సరిపోతుందని దర్శకుడు ఆ టైటిల్ ను ఎంచుకున్నారు.
లోక్ నాథ్ అనే అతీంద్రియ శక్తుల మీద పరిశోధనలు చేసే వ్యక్తిగా కనిపిస్తాను. అందులో నిష్ణాతులైన ఈశ్వరీ రావు గారి దగ్గరకు నేను నేర్చుకోవడానికి వెళ్తాను. ఆ విధంగా నడుస్తుంది నా పాత్ర.

## ఘనంగా కలశ ప్రీ రిలీజ్

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్పై బిగ్బాస్ ఫేమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం కలశ. కొండ రాంబాబు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడవల్లి నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఈ నెల 15న గ్రాండ్గా రిలీజ్ అవుతున్న సందర్భంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్మీట్ ఫిలించాంబర్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఓ చిట్టీ తల్లి సాంగ్‌ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ నటులు మురళీమోహన్ ఆవిష్కరించారు. కలశ టైటిల్సాంగ్ ను దర్శకులు వీర శంకర్ విడుదల చేశారు. అనంతరం మురళీ మోహన్ గారు మాట్లాడుతూ... ఈ చిత్ర దర్శకుడు రాంబాబు దర్శకత్వంలో నేను కొన్ని సీరియల్స్ చేశాను. మంచి పర్ఫెక్షనిస్ట్. దాసరి నారాయణరావు గారు అసిస్టెంట్ డైరెక్టర్లకు సీన్లకు సంబంధించిన వివరాలు డైలాగ్లు చెవుతుంటే టేపు రికార్డర్లో రికార్డు చేసుకునేవారు. ఆ తరువాత వాటిని నీట్ రాసుకొస్తే.. చిత్రీకరణ సమయంలో వాటిలో కొన్ని డైలాగ్లు కొట్టేసేవారు. ఎందుకంటే అవి ఈ సీన్కు అంత అవసరం లేదు అనేవారు. అలాగే ఈ రాంబాబు కూడా మంచి రచయిత. ఏది కావాలో అదే తీస్తాడు. తద్వారా నిర్మాతకు లాభం. ఈ సినిమా గురించి విన్నాను. మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్. థ్రిల్లర్ అంటే రాతకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో.. తీత అంటే కెమెరా వర్క్కు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. అలాగే సంగీతానికి కూడా. వీటి విషయంలో దర్శక, నిర్మాతలు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు అని పోస్టర్స్ చూస్తుంటే తెలుస్తోంది. నిర్మాత రాజేశ్వరి గారు ఈ చిత్రం పట్ల చూపించిన శ్రద్ధ ట్రైలర్ చూస్తుంటేనే అర్థమౌతోంది. ఈ సినిమా చక్కటి విజయం సాధించి అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నా. అలాగే ఇటీవల నేను ఓ చిన్న సినిమాకు సంబంధించి బెంగుళూరులో ప్రెస్మీట్కు అటెండ్ అయ్యాను. దర్శకులు వీరశంకర్ మాట్లాడుతూ... ఈ చిట్టితల్లి పాట చాలా ఎమోషనల్గా ఉంది. ప్రేక్షకులకు ఖచ్చితంగా కనెక్ట్ అయ్యేసాంగ్. ఈ పాటే కాదు సినిమా కంటెంట్ కూడా చాలా బాగుంది. దర్శకుడు రాంబాబు ఈ లైన్ చెప్పినప్పుడు హిట్ మూవీ తీస్తున్నారు అనిపించింది. ఇలాంటి సైకలాజికల్ థ్రిల్లర్ను తెరకెక్కించాలంటే కత్తిమీద సాము లాంటిది అన్నారు.

## మాయలో క్లీన్ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్

యంగ్ ట్యాలెంటెడ్ హీరో నరేష్ అగస్త్య, భావన, జ్ఞానేశ్వరి కాండ్రేగుల ప్రధాన పాత్రలలో నటించిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ 'మాయలో'. మేఘా మిత్ర పేర్వార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫ్రేమ్ బై ఫ్రేం పిక్చర్స్ బ్యానర్ పై షాలిని నంబు, రాధా కృష్ణ నంబు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పాటలు, ట్రైలర్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం డిసెంబర్ 15 విడుదలౌతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించింది. హీరో నరేష్ అగస్త్య మాట్లా



డుతూ.. మాయలో.. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. ఇందులో ప్రతి సన్నివేశం హాయిగా నవ్వుకునేలా వుంటుంది. మేఘా రాసిన ప్రతి సన్నివేశం వండర్ ఫుల్‌గా వుంటుంది. భావన, జ్ఞానేశ్వరి అద్భుతంగా నటించారు. డెనిస్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. డిసెంబర్ 15న సినిమా విడుదౌతుంది. తప్పకుండా మీరంతా ఆదరిస్తారని నమ్ముతున్నాను" అన్నారు.

## 15న దళారీ



ఆకృతి క్రియేషన్స్ పతాకం పై రాజీవ్ కనకాల, శకలక శంకర్, శ్రీతేజ్, ఆక్సాఖాన్, రూపిక ప్రధాన పాత్రల్లో కాచిడి గోపాల్రెడ్డి తన రచన తో దర్శకత్వం వహించిన చిత్రం దళారి. ఎడవెల్లి వెంకట్ రెడ్డి నిర్మాత. ఈ చిత్రం డిసెంబర్ 15 న కర్ణాటక మరియు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా విడుదల అవుతుంది. అయితే చిత్ర యూనిట్ సభ్యులు హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు కాచిడి గోపాల్రెడ్డి మాట్లాడుతూ మా దళారీ చిత్రం మాస్ ప్రేక్షకులకి అద్భుతంగా నచ్చుతుంది. ఒక ఊరులో వెంకట్ రెడ్డి అనే వ్యక్తి జీవితం ని ప్రేరణ గా తీసుకుని చేసిన కథ. నేటి సమాజంలో సమస్యలను మా చిత్ర కథగా చుపించాము. నిర్మాత దళారీ 2 తీయటానికి సిద్ధంగా ఉన్నారు. వారికీ నా కృఎతజ్ఞతలు. రాజీవ్ కనకాల మరియు శకలక శంకర్ గార్ల నటన అద్భుతంగా ఉంటుంది. మా చిత్రం డిసెంబర్ 15న విడుదల అవుతుంది అని తెలిపారు. నిర్మాత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మా దళారీ సినిమా డిసెంబర్ 15న విడుదల అవుతుంది. మంచి టెక్నిషన్స్ తో నిర్మించాము. సినిమా బాగా వచ్చింది. దళారీ చాలా గొప్ప టైటిల్, మొదటి రోజు నుంచి హౌస్ ఫుల్ తో సూపర్ హిట్ అవుతుంది అనే నమ్మకం నా కుంది. త్వరలోనే దళారీ 2 తీస్తాను, సినిమా చాలా బాగా వచ్చింది. మా రాజీవ్ కనకాల గారు శకలక శంకర్ గారు బాగా సపోర్ట్ చేసారు. సినిమా సూపర్ హిట్ అవుతుంది అని తెలిపారు.

## 15న చేగువేరా బయోపిక్ చే



9వ తరగతిలోనే ప్రపంచ విప్లవానికి ఐకాన్గా నిలిచే చేగువేరా గురించి తెలుసుకున్నాను. అప్పటి నుంచి ఒకటే కల. ఆయన బయోపిక్ సినిమాగా తీయాలని. డబ్బులు లేవు, సపోర్టు లేదు. తోపుడు బండిపై చిన్నచిన్న తినుబండారాలు అమ్ముతూ పైసా పైసా కూడబెట్టాను. నా అణువణువూ చేగువేరా. లక్ష్యం, సంకల్పం ఒక్కటే. పవన్ కళ్యాణ్ గారు చేగువేరాను మధ్యమధ్యలో నాకు పరోక్షంగా గుర్తు చేస్తున్న సమయంలో నా లక్ష్యం మరింతా బలపడింది. 20 ఏళ్ల శ్రమ ఫలించింది. ఆయన గౌరవం ఏమాత్రం తగ్గకుండా చేగువేరా బయోపిక్ చే సినిమాను తీశాను. సినిమా ప్రచార చిత్రాలను చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా స్వయంగా విడుదల చేసి మా చిత్రయూనిట్ను మమ్మల్ని అభినందించడం మాకెంతో గర్వకారణం. సెన్సార్ వాళ్లు కూడా సినిమా చూసి ఇంప్రెస్ అయ్యారు. డిసెంబర్ 15న థియేటర్లలోకి చేగువేరా బయోపిక్ చేను విడుదల చేస్తున్నాం.. అని అన్నారు రచయిత, దర్శకుడు: బి.ఆర్ సభావత్ నాయక్. క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం చే - లాంగ్ లైవ్ ట్యాగ్ లైన్. డిసెంబర్ 15న ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్లో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్కు దర్శకుడు: బి.ఆర్ సభావత్ నాయక్ చేగువేరా లుక్లో రావడం అందరిని ఆకర్షించింది. ప్రీరిలీజ్ ఈవెంట్లో పాల్గొన్న అతిథులు ఈ సినిమా గురించి మాట్లాడారు. జనసేన నాయకురాలు రాయపాటి అరుణ మాట్లాడుతూ... చేగువేరా బయోపిక్ను పవన్ కళ్యాణ్ గారి అభిమానులు సపోర్ట్ చేస్తారు. యువత ఇలాంటి సినిమాలను చూడాలి. చేగువేరా స్ఫూర్తితో, పవన్ కళ్యాణ్ గారి మాదిరిగా సామాన్యుల హక్కుల కోసం మనమంతా పోరాటం చేయాలి. పెద్ద సినిమానా? చిన్న సినిమా అని చూడకుండా వ్యవస్థ కోసం చూడాలి. ఎంటర్టైన్మెంట్ కోసం కాకుండా సమాజం కోసం చూడాలి. ఈ సినిమాకు మా సపోర్టు ఉంటుంది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.